
అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక



బుధవారం 25.01.2023



కార్పొరేటర్ల భూకబ్జాలపై నజర్..

- వరుస కేసులతో హల్చల్
- కార్పొరేటర్లలో ఆందోళన



నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

గ్రేటర్ వరంగల్ నగరంలో కార్పొరేటర్ల భూకబ్జాలపై వరుసగా కేసులు నమోదు కావడంతో ఈ వ్యవహారం నగరంలో హాట్ టాపిక్‌గా మారింది. తొలుత బీఆర్ఎస్‌కు చెందిన 7వ డివిజన్ కార్పొరేటర్ వేముల శ్రీనివాస్‌ను పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపారు. ఛీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్‌కు అత్యంత సన్నిహితుడు కావడంతో నగరంలో ఈ వ్యవహారం చర్చనీయాంశంగా మారింది. తాజాగా కాజీపేట ప్రాంతానికి చెందిన 62వ డివిజన్ కార్పొరేటర్ కాంగ్రెస్‌కు చెందిన జక్కుల రవీందర్‌పై మడికొండ పోలీసులు కేసు నమోదు చేశారు. కార్పొరేటర్ వేముల శ్రీనివాస్ అరెస్ట్ నేపథ్యంలో బిఆర్ఎస్ కార్పొరేటర్లలో అలజడి ప్రారంభమైంది. ఈ క్రమంలో కాంగ్రెస్‌కు చెందిన కార్పొరేటర్ జక్కుల రవీందర్‌పై కేసు నమోదు కావడంతో ఈ వ్యవహారానికి రాజకీయ రంగు పులుముకుంది. జనగామ డీసీసీ అధ్యక్షులు జంగా రాఘవరెడ్డికి కార్పొరేటర్ జక్కుల రవీందర్ ప్రధాన అనుచరుడు. రవీందర్‌పై కేసు నమోదు కావడాన్ని 'జంగా' తీవ్రంగా ఖండించారు. బీఆర్ఎస్ కార్పొరేటర్ అరెస్ట్ విషయాన్ని పక్కదోవ పట్టించడానికే కాంగ్రెస్ పార్టీకి చెందిన తన అనుచరుడిపై కేసు నమోదు చేశారని, ఈ విషయంలో నిజానిజాలను నిర్ధారించాలని, రవీందర్ భూకబ్జాలు చేసేవాడు కాదని స్పష్టం చేశారు. కార్పొరేటర్లపై భూకబ్జా కేసులు నమోదు కావడం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. గ్రేటర్ వరంగల్ నగరం పరిధిలో భూముల వ్యవహారాలు, వివాదాల్లో కార్పొరేటర్ల ప్రత్యక్ష పాత్ర వుందన్నది బహిరంగ రహస్యమే. దీనికి పరోక్షంగా గాడ్ ఫాదర్‌లుగా వున్న సంబంధిత ఎమ్మెల్యేల పాత్రపై సర్వత్రా చర్చ సాగుతుంది. భూకబ్జాలలో పాత్ర వున్న కార్పొరేటర్లపై కేసులు పెడుతున్నా పోలీసులు, తెర వెనుక ఉన్న పెద్దలపై కేసులు పెడుతారా ? అని నగరవాసులు ప్రశ్నిస్తున్నారు.

గ్రేటర్ వరంగల్ నగరంలో కార్పొరేటర్లపై భూకబ్జా కేసులు నమోదు కావడం, అరెస్టులు జరుగుతుండడం ఉమ్మడి వరంగల్ జిల్లాలో చర్చనీయాంశంగా మారింది. నగర పరిధిలో, నగర శివార్లలో భూములకు విపరీతమైన డిమాండ్ పలుకుతుండడంతో భూ వ్యవహారాలు, వివాదాల పరిష్కారం పేరిట కార్పొరేటర్లు జోక్యం చేసుకొని పెద్ద ఎత్తున ముడుపులు తీసుకొని సెటిల్‌మెంట్లు చేస్తున్న పరిస్థితి వుంది. ఈ వ్యవహారాల తెర వెనుక ప్రజాప్రతినిధులున్నారన్న విషయం బహిరంగ రహస్యమే. 7వ డివిజన్ కార్పొరేటర్ వేముల శ్రీనివాస్ కాకతీయ కాలనీలో ఒక భూమి కబ్జా విషయంలో బాధితులు ఫిర్యాదు చేయడంతో ప్రాథమిక విచారణ జరిపి ఆయనపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించిన విషయం విదితమే. కార్పొరేటర్ వేముల శ్రీనివాస్ ఛీఫ్ విప్, బిఆర్ఎస్ హన్మకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్‌భాస్కర్‌కు ముఖ్య అనుచరుడు కావడం గమనార్హం. కార్పొరేటర్ వేముల శ్రీనివాస్ అరెస్ట్ బిఆర్ఎస్ కార్పొరేటర్లలో అలజడి సృష్టించింది. వరంగల్ పోలీసు కమిషనర్‌గా ఎ.వి. రంగనాథ్ వచ్చాక శాఖపరంగా తప్పు చేసిన పలువురు పోలీసు అధికారులను సైతం సస్పెండ్ చేసిన విషయం విదితమే. నగరంలో భూ కబ్జాలపై దృష్టిసారించిన పోలీసు కమిషనర్ భూకబ్జాలకు పాల్పడుతున్న కార్పొరేటర్ వేముల శ్రీనివాస్‌పై కేసు నమోదు చేసి అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించడం ఉమ్మడి వరంగల్ జిల్లాలో చర్చనీయాంశంగా మారింది. తాజాగా కాంగ్రెస్ పార్టీకి చెందిన కార్పొరేటర్, జనగామ డిసిసి అధ్యక్షులు జంగా రాఘవరెడ్డి ముఖ్య అనుచరుడు జక్కుల రవీందర్‌పై భూ కబ్జా కేసు నమోదు కావడం హాట్ టాపిక్‌గా మారింది. ప్రస్తుతం దీనిపై విచారణ జరుగుతున్నట్లు సమాచారం. ప్రాథమిక విచారణలో వాస్తవమని తేలితే అరెస్ట్ చేసే అవకాశం లేకపోలేదు. ఈ క్రమంలో కాంగ్రెస్ కార్పొరేటర్ జక్కుల రవీందర్ భూ కబ్జాలు చేసేవాడు కాదని, సంబంధిత భూమిని కొనుగోలు చేసిన అన్ని పత్రాలున్నాయని, విచారణ చేసి నిజనిజాలు తేల్చాలని జంగా రాఘవరెడ్డి కోరడం గమనార్హం. జక్కుల రవీందర్‌పై కేసు పెట్టడంలో రాజకీయ కుట్ర వుందని జంగా రాఘవరెడ్డి ఆరోపించారు. బిఆర్ఎస్ కార్పొరేటర్ వేముల శ్రీనివాస్‌పై భూకబ్జా కేసు నమోదు చేసి, అరెస్ట్ చేసిన విషయాన్ని మళ్లించడానికే కాంగ్రెస్ కార్పొరేటరైన నా అనుచరుడిపై కేసు పెట్టారన్నారు. దీంతో ఈ వ్యవహారం రాజకీయ రంగు పులుముకుంది.

మరికొందరు కార్పొరేటర్లపై..?

నగరంలో భూకబ్జాలకు పాల్పడుతున్న మరికొందరు కార్పొరేటర్లపై కూడా కేసులు నమోదయ్యే అవకాశమున్నట్లు ప్రచారం జరుగుతుంది. రాజకీయ పార్టీల అండదండలతో బెదిరించి భూ సెటిల్‌మెంట్లు చేసిన వ్యవహారంలో బాధితులు ఒక్కరొక్కరు బయటకు వచ్చి ఫిర్యాదులు చేయడానికి సన్నద్ధమవుతున్నట్లు తెలుస్తుంది. పోలీసు అధికారులు కార్పొరేటర్లపై కేసులు పెట్టడానికి ముందుకు వచ్చిన నేపథ్యంలో బాధితులు బయటకు వస్తున్నారు. దీంతో నగరంలో మరికొందరు కార్పొరేటర్లు, రాజకీయ నేతలపై కూడా కేసులు నమోదయ్యే అవకాశం లేకపోలేదు. ఈ కేసుల నేపథ్యంలో పొలిటికల్ డ్యామేజీ కాకుండా నష్టనివారణలో భాగంగా పరస్పరం కేసులు పెట్టుకునే ప్రయత్నంలోనూ రాజకీయ పార్టీల నేతలున్నట్లు ప్రచారం జరుగుతుంది. ఏదేమైనా భూకబ్జాల వ్యవహారం, కేసులు, అరెస్టులు ఆద్యంతం ఆసక్తికరంగా మారాయి.



మండలంలో ఐటీడీఏ పీఓ పర్యటన

నవతెలంగాణ-కన్నాయిగూడెం

ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలంలో మంగళవారం ఐటీడీఏ పీఓ అంకిత్ పర్యటించారు. మండలంలోని సర్వాయి గ్రామంలో జరిగే సమ్మక్క -సారలమ్మ జాతర పనులను పరిశీలించారు. మహిళలు ఆయనకు ఘన స్వాగతం పలికి డోలు వాయిద్యాలతో సారలమ్మ గద్దెల వద్దకి ఆహ్వానించారు. సారలమ్మ పూజారులు, వడ్డెలు కలిసి ఐటీడీఏ పీఓను ఘనంగా సన్మానించారు. అనంతరం గ్రామస్తులతో కలిసి నలినడకన అమ్మవార్ల దర్శనానికి వెళ్లి సారలమ్మ గద్దెల వద్ద పసుపు, కుంకుమ, చీర సారె సమర్పించారు. అనంతరం ఆలయ పూజార్లు, వడ్డెలు మరియు గ్రామ పెద్దలతో కలిసి ఫిబ్రవరి 1నుంచి నాలుగు వరకు జరిగే సమ్మక్క -సారలమ్మ జాతర ఆహ్వాన పత్రికలను ఆవిష్కరించారు. అనంతరం జాతర అభివృద్ధి పనులని పరిశీలించారు. పనులు నాసిరకంగా ఉండొద్దని, వారం రోజులు మాత్రమే ఉందని పనులు త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఐటీడీఏ పీఓ అంకిత్‌ను ఆదివాసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొడెం సన్మానించారు. సర్వాయి గ్రామానికి రోడ్డు సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నామని, బ్రిడ్జి పనులు పూర్తైనా కూడా ఫారెస్ట్ అధికారులు రోడ్డు నిర్మాణం జరగనివ్వడం లేదని విన్నవించారు. జాతర జరిగే ప్రాంతంలో త్రీ ఫేస్ కరెంటు లేక నీటి ఇబ్బందులు తలెత్తుతున్నాయని పీఓ దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆలం శారద చిరంజీవి, ఆదివాసీ జిల్లా నాయకులు పొడెం శోభన్, యాళం మురళి, ఎస్సీ సెల్ అధ్యక్షులు సునార్కని రాంబాబు పాల్గొన్నారు.

పీహెచ్‌సీని తనిఖీ

మండలంలోని పీహెచ్‌సీని మంగళవారం ఏటూర్‌నాగారం ఐటీడీఏ పీఓ పరిశీలించారు. సెల్ కౌంటర్ పనితీరు, టెస్టింగ్ కిట్‌ల లభ్యత తదితర వాటిపై విచారించారు. తగినంత మందులు అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు. పాము. కుక్క కాటుకు మందుల లభ్యతపై ఆరా తీశారు. అనంతరం ఔట్ పేషెంట్ రిజిస్టర్‌ను పరిశీలించారు. వార్డును తనిఖీ చేసి రోగులకు అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. మెడికల్ ఆఫీసర్ క్వార్టర్ నిర్మాణాన్ని పరిశీలించి పనులు వేగవంతం చేయాలని ఇంజినీర్‌ను ఆదేశించారు.



కాంగ్రెస్‌లో చేరిన డాక్టర్ బొల్లెపల్లి కృష్ణ

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి సమక్షంలో స్టేషన్‌ఘన్‌పూర్‌కు చెందిన డాక్టర్ బొల్లెపల్లి కృష్ణ కాంగ్రెస్ పార్టీలో చేరారు. మంగళవారం రేవంత్‌రెడ్డి నివాసంలో డాక్టర్ కృష్ణకు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఎస్ఎస్‌కె ఆసుపత్రి ఛైర్మన్, ఎస్ఎస్‌కె సొసైటీ ఛైర్మన్ డాక్టర్ కృష్ణ కొంత కాలంగా స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలో వైద్యసేవలందించడంతోపాటు స్వచ్ఛంద సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. డాక్టర్ కృష్ణ రఘునాథపల్లి మండలానికి చెందినవాడు కావడం, స్థానికంగా ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటుండడంతో కాంగ్రెస్ టికెట్ కోసం పలువురు స్థానిక నేతలు ఆయనను పార్టీలో చేరేలా ప్రోత్సహించారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన కాంగ్రెస్ టికెట్‌నాశిస్తున్నట్లు ఆయన అనుచరులు చెబుతున్నారు. డాక్టర్ కృష్ణ వెంట మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి వున్నారు. డాక్టర్ కృష్ణ, బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు బేతి జైపాల్‌రెడ్డిల ఆధ్వర్యంలో 300 మంది కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. డాక్టర్ కృష్ణకు నియోజకవర్గంలో అన్ని మండలాల్లో పరిచయాలతోపాటు మంచి వ్యక్తి అన్న పేరుంది. నియోజకవర్గ కాంగ్రెస్ టికెట్‌నాశిస్తున్న వారిలో డాక్టర్ కృష్ణ స్థానికుడు కావడం కలిసొచ్చే అంశం. ఈ క్రమంలోనే తనకున్న పలుకుబడి, సేవా తత్పరతతో వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ టికెట్‌తో అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయాలని ఆయన భావిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీలో ఆయన చేరికతో పార్టీ బలపడుతుందని సీనియర్ కాంగ్రెస్ నేతలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

ఎసిడిలపై అపోహలను నివృత్తి చేస్తున్నాం..

- యాజమానులే చెల్లించాలి
- నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ సీఎండీ ఎ గోపాల్‌రావు



నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

విద్యుత్ బిల్లులకు సంబంధించి అదనపు సెక్యురిటీ డిపాజిట్ (ఎసిడి)లను చెల్లించాల్సిందేనని, వీటిపై వినియోగదారుల్లో వున్న అపోహలను తొలగిస్తున్నామని నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ సీఎండీ ఎ గోపాల్‌రావు తెలిపారు. మంగళవారం ఉదయం కార్పొరేటర్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి వినియోగదారుడు గత ఏడాది మొత్తం వినియోగించిన రెండు నెలల సగటు కరెంటు యూనిట్లకు సమానంగా సెక్యూరిటీ డిపాజిట్‌ను విద్యుత్ సంస్థ వద్ద నిల్వ వుంచాలని, ఇది టీఎస్ఇఆర్‌సి 6వ రెగ్యులేషన్ (2004) ప్రకారం చేయడం జరుగుతుందన్నారు. ఎసిడికి సంబంధించి కంపెనీ పరిధిలో 31 లక్షల మంది వినియోగదారులపై సుమారు రూ.10 కోట్ల భారం పడుతుందని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. 200 నుండి 300 యూనిట్ల మధ్య విద్యుత్‌ను వినియోగించే సుమారు 4 శాతం మంది మాత్రమే ఎసిడి చెల్లింపులపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారన్నారు. ఎసిడికి సంబంధించి వినియోగదారుల్లో ఉన్న అపోహలను తొలగించడానికి కృషి చేస్తున్నామన్నారు. అద్దెకు వున్న ఇండ్లల్లో ఎసిడిని ఇంటి యజమానులే చెల్లించాల్సి వుంటుందని స్పష్టం చేశారు. ఎసిడి చెల్లించడానికి ఇబ్బంది పడితే ఆయా కేసులను బట్టి రెండు, మూడు వాయిదాలు ఇచ్చే అవకాశముందన్నారు. కరెంటు బిల్లింగ్‌పై వినియోగదారులు ఇబ్బంది పడొద్దని, ఇప్పటికే కంపెనీ పరిధిలో సెల్ఫ్ మొబైల్ బిల్లింగ్ విధానాన్ని అమలులోకి తీసుకువచ్చామన్నారు. కరోనా సమయం నాటి నుండి ఈ పద్ధతిని అమలు చేస్తున్నామని, కంపెనీ పరిధిలో 2 లక్షల మంది వినియోగదారులు ఈ విధానాన్ని అనుసరిస్తున్నారన్నారు. సమావేశంలో డైరెక్టర్లు బి వెంకటేశ్వర్‌రావు, సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.



కారుణ్య నియామక పత్రాలు అందజేత

నవతెలంగాణ- కోల్ బెల్ట్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సింగరేణి ఏరియా మేనేజర్ కార్యాలయంలో మంగళవారం ఏరియా జీఎం శ్రీనివాసరావు కారుణ్య నియామక పత్రాలు అందించారు. 13 మందికి యువకులకు నియామక పత్రాలు అందించిన అనంతరం ఆయన మాట్లాడుతూ క్రమశిక్షణతో, బాధ్యతతో విధులు నిర్వర్తించాలని, లక్ష్యాలను నిర్దేశించుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, రక్షణతో కూడిన ఉత్పత్తికి తోడ్పడుతూ కుటుంబానికి, సంస్థకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీఎం ఓ ఏ ఐ అధ్యక్షులు ఎస్.వి.రావు, ఏజీఎం ఎస్. జోతి, ఏరియా అధికార ప్రతినిధి అజ్మీర తుకారం, పర్సనల్ మేనేజర్ శివ కేశవరావు, అసిస్టెంట్ సూపరింటెండెంట్ సంజీవరావు, ఏఐటియుసి యూనియన్ నాయకులు మోట పలుకుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ ఏసీడీ చార్జీలు రద్దు చేయాలి

- భూపాలపల్లి - పరకాల ప్రధాన రహదారిపై రాస్తారోకో..



నవతెలంగాణ-రేగొండ

రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల పెంచిన ఎసిడి, అడిషనల్ కన్షమషన్ డిపాజిట్, విద్యుత్ చార్జీలను రద్దు చేయాలని టీపీసీసీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జి గండ్ర సత్యనారాయణ రావు డిమాండ్ చేశారు. మంగళవారం రేగొండ మండల కేంద్రంలోని సబ్ స్టేషన్ ముందు భూపాలపల్లి - పరకాల ప్రధాన రోడ్డుపై కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఇప్పకాయల నరసయ్య ఆధ్వర్యంలో రాస్తారోకో కార్యక్రమాన్ని చేపట్టారు. గండ్ర సత్యనారాయణ రావు పాల్గొని మాట్లాడుతూ.. గత ప్రభుత్వ పాలనలో విద్యుత్తును వినియోగదారులు ఎంత వాడుకుంటే అంత బిల్లు చెల్లించేదని, కానీ స్వరాష్ట్రంలో రెండు నెలల అడ్వాన్స్ బిల్లులు చెల్లించే దుర్భర పరిస్థితులు ఏర్పడుతున్నాయని అన్నారు.. కరోనా లాంటి విపత్కర పరిస్థితుల అనంతరం నిత్యవసర సరుకుల ధరలు ఆకాశాన్నంటాయని, మధ్యతరగతి ప్రజలపై పెనుబారంగా మారాయని అన్నారు. పెంచిన గ్యాస్, పెట్రోల్ డీజిల్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. విద్యుత్ చార్జీలతోపాటు అదనపు ఏసీడీ చార్జీలు జతచేసి వసూలు చేయడం దారుణమన్నారు. ఏసిడి డ్యూ పేరుతో కొత్తరకం చార్జీలు వేయడంతో సామాన్య వినియోగదారులు ఆ బిల్లులను చూసి నిర్ఘాంతపోయే పరిస్థితి ఏర్పడిందన్నారు. ఏసీడీ చార్జీలను ఉపసంహరించుకోవాలన్నారు. లేదంటే రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గూటోజు కిష్టయ్య, మేకల రవికుమార్, బానోత్ రవీందర్, కాశెట్టి రాజయ్య, సూదనబోయిన ఓంప్రకాష్, పన్నాటి శ్రీను, కౌడగాని తిరుపతి, రాజబాబు, కోసరి నరేందర్, తోట రఘు, శ్రీపతి సంతోష్, సిద్ధ కరుణాకర్, తోట నగేష్ తదితరులు పాల్గొన్నారు.

చిట్యాల : విద్యుత్ ఎసిడి అదనపు చార్జీలు తగ్గించాలని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుట్ల తిరుపతి ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలోని విద్యుత్ ఆఫీసు ముందు ధర్నా చేపట్టారు. కాంగ్రెస్ మహిళా జిల్లా అధ్యక్షురాలు గుమ్మడి శ్రీదేవి అధ్యక్షులు గుట్ల తిరుపతి పాల్గొని ఏఈ అధికారులకు వినతి పత్రాన్ని అందజేశారు. ఏసిడీ చార్జీలు తగ్గించకపోతే ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మూల శంకర్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి గడ్డం కొమురయ్య మండల అధ్యక్షులు మెరుగు లక్ష్మి, వికలాంగుల చైర్మన్ కొడారి సారయ్య, ఎంపీటీసీ దబ్బేట అనిల్ ఎస్సీ సెల్ బొట్ల రవి, బుర్ర లక్ష్మణ్ గౌడ్ సీనియర్ నాయకులు రాయకుమురు పీఏసీఎస్ చైర్మన్ శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు శ్రీనివాస్ నాయక్ , తదితరులు పాల్గొన్నారు.



రిపబ్లిక్ డే ఏర్పాట్లు పరిశీలించిన జీఎం

భూపాలపల్లి పట్టణ కేంద్రంలోని సుభాష్ కాలనీ గ్రౌండ్లో నిర్వహించే గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లను మంగళవారం జీఎం బళ్లారి శ్రీనివాసరావు పరిశీలించి, అధికారులకు తగు సూచనలు చేశారు.

కలెక్టర్ ను కలిసిన జీఎం

ములుగు జిల్లా కలెక్టర్ ఎస్.కృష్ణ ఆదిత్య ఐఏఎస్ ను భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ బళ్లారి శ్రీనివాసరావు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. పూల బొకే ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు.



ఇద్దరు మాజీ డిప్యూటీ సీఎంల రాజకీయ రగడతో...

తోటికోడళ్ల ఘర్షణ

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

ఇద్దరు మాజీ డిప్యూటీ సీఎంల మధ్య జరుగుతున్న రాజకీయ రగడ తోటికోడళ్ల మధ్య ఘర్షణకు దారితీసింది. స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలోని లింగాలఘన్‌పూర్ మండలం నెల్లుట్ల గ్రామంలో మంగళవారం ఈ సంఘటన చోటు చేసుకుంది. వీరిద్దరూ తోటికోడళ్లు కావడం గమనార్హం. తోటికోడళ్లైనా రాజకీయంగా ఇద్దరు మాజీ డిప్యూటీ సీఎంల వర్గాలకు చెందిన వారు కావడంతో ఈ సంఘటన చోటు చేసుకున్నట్లు రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. సర్పంచ్ చీట్ల స్వరూపరాణి భూపాల్‌రెడ్డిపై ఎంపీపీ చిట్ల జయశ్రీ ఉపేందర్‌రెడ్డి తన అనుచరులతో దాడి చేసింది. వివరాల్లోకెళ్తే... గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమానికి ఎమ్మెల్యే డాక్టర్ ట రాజయ్య రాకముందే సర్పంచ్ స్వరూపరాణి ప్రారంభించడాన్ని ఎమ్మెల్యే వర్గమైన ఎంపీపీ జయశ్రీ వర్గం జీర్ణించుకోలేకపోయింది. కడియం శ్రీహరి వర్గానికి చెందిన సర్పంచ్ స్వరూపరాణి మంగళవారం కంటి వెలుగు శిబిరంలో ఉండగానే ఎంపీపీ వర్గం వెళ్లి సర్పంచ్‌ను నిలదీశారు. ఈ క్రమంలో ఇరు వర్గాల మధ్య వాగ్వివాదం జరిగింది. ఇది కాస్తా మాటమాట పెరిగి పరస్పరం దాడులు చేసుకునే పరిస్థితికి దారితీసింది. తొలుత ఎంపీపీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు సర్పంచ్ స్వరూపరాణిపై కేసు నమోదు చేశారు. నియోజకవర్గంలో ఇద్దరు మాజీ డిప్యూటీ సీఎంలు కడియం శ్రీహరి, డాక్టర్ టి రాజయ్య మధ్య పరస్పరం రాజకీయ వాగ్వివాదం జరుగుతున్న క్రమంలో వారి అనుచరుల మధ్య సైతం ఘర్షణలకు దారితీయడం చర్చనీయాంశంగా మారింది. కేవలం సర్పంచ్‌పైనే కేసు నమోదు చేయడాన్ని 'కడియం' వర్గం అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ పరిణామాలు ఎటు దారితీ స్తాయోనని బీఆర్ఎస్ వర్గాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.

గ్రామీణ ప్రాంతాలకు విస్తరిస్తున్న కబ్జా పర్వం....

- పల్లారుగూడలో సీలింగ్ భూమిని పట్టా చేసిన వైనం.
- అధికారులు,పోలీసుల పట్టించుకోవడంలేదు : యజమానులు



నవతెలంగాణ-సంగెం.

నగర ప్రాంతాలకి విస్తరించి ఉన్న కబ్జాపర్వం ఇప్పుడు పల్లెల్లో కూడా విస్తరిస్తోంది. ఇందుకు సంగెం మండలం పల్లార్గూడ గ్రామంలో చోటుచేసుకున్న ఘటనే నిదర్శనం. వివరాల్లోకెళ్తే... పల్లార్గూడ గ్రామంలో 20 సంవత్సరాలుగా సీలింగ్ భూమిగా గుర్తించి, అందులో ఉన్న గ్రానైట్ క్రషర్ తవ్వకాలను గతంలో ప్రభుత్వం మూసి వేసింది. ఈ తరుణంలో కాస్తూలో ఉన్న కొంతమంది దళితులు సాగు చేసుకుంటున్నారు. ఇప్పుడు పాత యజమాని కాకుండా కొత్త కబ్జా కోరులు తమ భూమి అంటూ చదును చేస్తూ ఆ భూమిలో ఉన్న నల్ల గ్రానైట్ నిలువలను గుర్తించి వాటి మీద కన్నేశారు. అధికారులు, పోలీసుల కనుసన్నల్లో మెదులుతూ అమాయకపు రైతులను మోసగిస్తున్నారని 20 మంది రైతులు ఆవేదన చెందుతున్నారు. పల్లారుగూడ రెవెన్యూ పరిధి సర్వే నెంబర్ 455, 456, 489, 495, 497, 503 సీలింగ్ భూమిని గ్రామ పేదలకు, దళితులకు కాస్తు నిమిత్తం ఇచ్చారు. ఇప్పటివరకు రెవెన్యూ శాఖకు పలుమార్లు అర్జీ పెట్టుకున్న పట్టాలు ఇవ్వలేదు. కానీ, 2020లో రత్నశిల గ్రానైట్స్‌కి పట్టా ఇచ్చారని బాధితులు మండిపడుతున్నారు. రత్నశీల గ్రానైట్స్ నుండి పట్టా చేసుకున్నట్టు కొంతమంది వ్యక్తులు భూమిని చదును చేస్తుండగా కాస్తులో ఉన్న రైతులు, దళితులు వారిని ఎదిరించి అడ్డుకున్నారు. రెవెన్యూ అధికారులు, పోలీసులు వారికి అండగా నిలవకపోవడం గమనార్హం. అధికారులు చర్యలు తీసుకుని సీలింగ్ భూమిని గుర్తించి పేదలకు,రైతులకు అందించి పట్టాలి ఇప్పించాలని కోరుతున్నారు.

మమ్మల్ని ఎల్లగొట్టే ప్రయత్నం చేస్తున్నారు : ఇప్ప స్రవంతి రాజేందర్

మాకు సర్వేనెంబర్ 455లో రెండు ఎకరాల 19 గుంటల భూమి మా ఆధీనంలో ఉన్నప్పటికీ ఇతరుల పేరు మీద ఎలా పట్టా అయిందో అధికారులు చెప్పాలి. దాన్ని కబ్జాదారులు ఆక్రమించుకొని మమ్మల్ని ఎల్లగొట్టే ప్రయత్నం చేస్తున్నారు. మేము ఎంతకైనా తెగించి మా భూమిని మేము కాపాడుకుంటాం.

ఇప్పుడు ఎలా పట్టా అయింది ?: గుగులోతు చందూలాల్

సీలింగ్ భూమిని ఇప్పటివరకు పట్టా చేయకుండా అధికారుల చుట్టూ, కార్యాలయాల చుట్టూ నన్ను తిప్పుకొని, దొంగతనంగా మా ప్రమేయం లేకుండా, గత యజమానుల ప్రమేయం లేకుండా 2020 ఇతరుల పేరున పట్టా ఎలా అయిందో అధికారులు తెలియజేయాలి. మా భూమి మాకు వచ్చే వరకు ఈ భూమిలోనే వంటావార్పుచేసి, నిద్రాహారాలు కూడా ఇక్కడనే చేస్తాం.

బాలికలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలి


- జిల్లా విద్యాశాఖ అధికారి జి పాణిని




నవతెలంగాణ - ములుగు

బాలికలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని జిల్లా విద్యాశాఖ అధికారి జి పాణిని తెలిపారు. జాతీయ బాలికా దినోత్సవం పురస్కరించుకొని మంగళ వారం స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో సమావేశం నిర్వ హించారు. ముఖ్యఅతిథిగా పాణిని హాజరై మాట్లాడుతూ విద్యతో పాటు సర్వతోముఖాభివృద్ధికి కృషి చేయాలన్నారు. బాలికలు ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని ఎన్ని అవాంతరాలు ఎదురైనా వాటిని సాధించే దిశగా అడుగులు వేయాలని అన్నారు. అనంతరం జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ.. విద్యార్థినులు ఆత్మరక్షణపై, మంచి చెడు స్పర్శలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. జిల్లా విద్యాశాఖ జండర్, ఈక్విటీ కోఆర్డినేటర్ గాదరి రమాదేవి, ప్రధానోపాధ్యాయురాలు కమలాదేవి, ఎంఈఓ సామల శ్రీనివాసులు, కరాటే మాస్టర జగదీశ్వర్, పాల్గొన్నారు.

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక





'మన ఊరు-మన బడి'పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ కృష్ణ ఆదిత్య

నవతెలంగాణ-ములుగు

జిల్లాలో ఎంపిక చేయబడిన 'మన ఊరు-మనబడి' కార్యక్రమంలో భాగంగా చేపట్టిన పాఠశాలల అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ ఎస్ కృష్ణ ఆదిత్య ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ ఛాంబర్‌లో సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో ఎంపిక చేయబడిన మోడల్ పాఠశాలల రూపకల్పన కోసం విద్యా శాఖ, ఇంజినీరింగ్‌శాఖ అధికారులతో పనుల పురోగతిని తెలుసుకున్నారు. మోడల్ పాఠశాలల పెయింటింగ్ పట్ల పలు సూచనలు చేశారు. కాంట్రాక్టర్లు అధికారుల ఫోన్ కాల్స్‌కు స్పందించాలని కోరారు. పనుల పురోగతిని వాట్సాప్ గ్రూప్ ద్వారా అప్‌లోడ్ చేయాలని తెలిపారు. కాంట్రాక్టర్ 10-15 బృందాలను ఏర్పాటు చేసి, పుట్టి, పెయింటింగ్ పనులను వారంలోగా పూర్తి చేయాలని ఆదేశించారు. పెయింట్ పని పురోగతి ఆన్లైన్ ద్వారా ఏరోజుకారోజు అప్‌లోడ్ చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి జయదేవ్, ఈడియం సామాజి దేవేందర్, కాంట్రాక్టర్స్ విజయ్ సీంహ రెడ్డి, పెయింటింగ్ కాంట్రాక్టర్ మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ముమ్మరంగా కంటి వెలుగు కార్యక్రమం

నవతెలంగాణ మహదేవపూర్

మహదేవపూర్ మండలవ్యాప్తంగా కంటి వెలుగు కార్యక్రమం ముమ్మరంగా కొనాసాగుతోంది. మంగళవారం పలు గ్రామాల్లో ప్రజలకు కంటి వెలుగు పరీక్షలు నిర్వహించారు. మహదేవపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో సర్పంచ్ శ్రీపతిబాపు ఆధ్వర్యంలో కొనసాగుతున్న కంటి వెలుగు శిబిరాన్ని డిప్యూటీ డీఎంహెచ్‌ఓ కొమురయ్య పరిశీలించారు. కంటి వెలుగు కేంద్రం నిర్వహణ సర్పంచ్ పనితీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. దీర్ఘకాలిక కంటి వ్యాధులకు పరిష్కారంగా కంటి వెలుగు శిబిరాలు ప్రజలకు మేలు చేస్తున్నాయని ఆయన అన్నారు. కంటి వెలుగును సద్వినియోగం చేసుకొని కంటి పరీక్షలు చేసికొని కంటి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. కేసీఆర్ ముందు చూపుతో చేసిన గొప్ప సేవా కార్యక్రమమే కంటి వెలుగు అని సర్పంచ్ శ్రీపతిబాపు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజలు భాగస్వామ్యం కావాలన్నారు.



అంబట్‌పల్లి పీహెచ్‌సీ పరిధిలో...

అంబట్ పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 150 మందికి కంటి పరీక్షలు నిర్వహిస్తున్నామని, ఈ నెల 31 వరకు ఈ కార్యక్రమం నిర్విరామంగా కొనసాగుతుందని కంటి వెలుగు మెడికల్ ఆఫీసర్ జగదీష్ తెలిపారు. వందశాతం కంటి పరీక్షలు చేయించుకునేలా అధికారులు, ప్రజాప్రతినిధులు అవగాహన కల్పించాలన్నారు. స్టాఫ్ నర్స్ మరియా, ఆప్తమలజిస్ట్ మేడిపల్లి రవళి ఆశ వర్కర్లు, మెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.



కాళేశ్వరం ప్రైమరీ హెల్త్ సెంటర్ ఆవరణలో

కాళేశ్వరం ప్రైమరీ హెల్త్ సెంటర్ ఆవరణలో నిర్వహిస్తున్న కంటి వెలుగు క్యాంపును మంగళవారం ఎంపీడీవో శంకర్ సందర్శించారు. సర్పంచ్ వేన్నపురెడ్డి వసంత, ఎంపీటీసీ రేవెల్లి మమత, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుస్మిత, క్యాంప్ ఇన్‌చార్జి డాక్టర్ రవి, ఈజీఎస్ ఏపీఓ రమేష్, పంచాయతీ కార్యదర్శి, ఏఎన్ఎం, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

ఆయిల్ పామ్ సాగుపై దృష్టి సారించాలి : ఉద్యానశాఖ అధికారి

నవతెలంగాణ-గణపురం

రైతులు ఆయిల్‌పామ్ సాగుపై దృష్టి సారించాలని ఉద్యానశాఖ అధికారి సునిల్‌కుమార్ అన్నారు. మంగళవారం మండలంలోని రైతు వేదికల్లో ఉద్యాన, వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో రైతులకు అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడారు. ఆయిల్ పామ్ సాగు ప్రాముఖ్యత, యజమాన్య పద్ధతులు, ఉద్యాన శాఖ అందించే రాయితీ తదితర వివరాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఆసక్తి ఉన్న రైతులు వ్యవసాయ విస్తరణ అధికారులకు గానీ మండల వ్యవసాయ అధికారికి గాని, ఆయిల్ పమ్ కంపెనీ ప్రతినిధులకు గాని, ఉద్యాన శాఖ అధికారులకు గాని దరఖాస్తులు అందజేయాలన్నారు. అనంతరం సువేనో ఆగ్రో ఇండస్ట్రీ ఎండీ, జీఎంఆర్ జనరల్ సెక్రటరీ గండ్ర గౌతమ్‌రెడ్డి మాట్లాడారు. ఆయిల్‌పామ్ పంట సాగు రైతులకు ఎంతో మేలు అని అన్నారు. రాబోయే 5 సంవత్సరాలలో రాష్ట్రవ్యాప్తంగా 20లక్షల ఎకరాలు ఆయిల్ పామ్ సాగు చేయాలన్నారు. ఆయిల్ పామ్ సాగుకు కావాల్సిన ఫ్యాక్టరీ ని ఈ సంవత్సరం భూపాలపల్లి జిల్లాలో ఏర్పాటు చేస్తామని తెలిపారు. జిల్లాల్లో పెరిగిన భూగర్భ జలాలకు అనుగుణంగా రైతులు పామాయిల్ పంట సాగు చేస్తే పెట్టుబడి ఖర్చులు తగ్గి నికర ఆదాయం పెరుగుతుం దన్నారు. మొదటి మూడు సంవత్సరాల వరకు అంతర పంటల ద్వారా రైతులకు ఆదా యం సమకూరుతుందన్నారు. నీటి సౌకర్యం ఉన్న రైతులు ఆయిల్ పామ్‌సాగుపై ఆసక్తి కనబర్చాలన్నారు. ఉద్యాన శాఖ ద్వారా మొక్కలకు డ్రిప్పు పరికరాలకు, నాలుగు సంవత్సరాల యాజమాన్యానికి రాయితీ లభిస్తుందన్నారు. హెచ్‌ఓ సునీల్ ఏవో ఐలయ్య, సొసైటీ చైర్మన్ పోరెడ్డి పూర్ణచందర్‌రెడ్డి ఏఈవోలు మౌనిక, ప్రణయ్, సోనీ, సర్పంచులు నారగాని దేవేందర్‌గౌడ్, చెరుకు కుమారస్వామి, శశిరేఖ రామచంద్రారెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పోలుసాని లక్ష్మీనరసింహరావు, ఎంపీటీసీలు మోటపోతుల శివశంకర్ గౌడ్, మంద అశోక్ రెడ్డి, ఉపసర్పంచ్ పోతర్ల అశోక్‌యాదవ్, మండల అధికార ప్రతినిధి మోతే కరుణాకర్‌రెడ్డి, అశ్వరావుపేట రైతు ఆళ్ళపాటి ప్రసాద్‌రావు, ఆళ్ళ జంగం, మండల రైతులు తదితరులు పాల్గొన్నారు.



సమయ పాలన పాటించట్లేదని ఆందోళన

నవతెలంగాణ-మల్హర్‌రావు

ఇసుక క్వారీ నిర్వాహకులు సమయ పాలన పాటించడం లేదంటూ మండలంలోని మల్లారం గ్రామంలో నిర్వహిస్తున్న ఇసుక క్వారీ వద్ద లారీలకు పరదాలు వేస్తూ, తాడు కడుతున్న మల్లారం, రావులపల్లి తాత్కాలిక కార్మికులు మంగళవారం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడారు. ఉదయం 8 గంటలకు లోడింగ్ ప్రారంభించి, రాత్రి 8 గంటల వరకు నిర్వహించాల్సిన నిర్వాహకులు ఉదయం 11 గంటలకు ప్రారంభించి రాత్రి 11 గంటల వరకు నిర్వహించడంతో తాము ఇబ్బందులకు గురివుతున్నట్లు వాపోయారు. ఆలస్యంగా ప్రారంభించి ఆలస్యంగా లోడింగ్ చేయడంతో రాత్రి వేళల్లో ప్రమాదాలు సభంవించే ప్రమాదం ఉందని చెప్పారు. నిర్వాహకులు ఇప్పటికైనా వే బిల్లులతో సంబంధం లేకుండా నిబంధనల ప్రకారం ఉదయం 8గంటలకు ప్రారబించి, రాత్రి 8గంటలకు క్లోజ్ చేయాలని డిమాండ్ చేశారు.



అప్‌గ్రేడేషన్ కోసం భాషా పండితుల నిరసన

నవతెలంగాణ-మహదేవపూర్

వెంటనే భాషా పండితులను అప్‌గ్రేడేషన్ చేయాలని కోరుతూ భాషా పండిత్ సంఘాల ఆధ్వర్యంలో మంగళశాఇరం మండల లోని జెడ్‌హెచ్ఎస్ బాలికలమ పాఠశాలలో మధ్యాహ్నం భోజన విరామ సమయంలో బాషాపండితులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. సహ ఉపాధ్యాయుల మద్దతుతో ఇదే పదోన్నతుల షెడ్యూల్‌లో భాషా పండితులకు కోర్టు తీర్పు అనుకూలంగా పదోన్నతులు ఇచ్చేలా ప్రభుత్వం ఉత్తర్వులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పండితులు దారమ్ రాజబాపు, సీతరామ లక్ష్మీ, శరత్, పూర్ణిమ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



రైతులకు పగలు నిరంతరాయంగా 9 గంటల విద్యుత్ ఇవ్వాలి

- ఎన్‌పీడీసీఎల్ డీఈకి సీపీఐ(ఎం) వినతి

నవతెలంగాణ - ములుగు

రైతులకు పగలు నిరంతరాయంగా 9 గంటల విద్యుత్ ఇవ్వాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు ఎండీ అంజద్ పాషా కోరారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని విద్యుత్ డీఈ నాగేశ్వర్‌రావును పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో కలిసి వినతి పత్రం అందజేసి ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు హామీ ఇచ్చినట్లుగా పగలు కోతలు లేకుండా 9 గంటల కరెంటు ఇవ్వాలపి. విద్యుత్ బిల్లులలో ఏసీడీ చార్జీలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే బషీర్బాగ్ తరహా ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎండి గఫూర్ పాషా, మండల కమిటీ సభ్యులు బోడ రమేష్, నాయకులు ప్రవీణ్, రవికుమార్, చంటి, రవి తదితరులు పాల్గొన్నారు.



తాడిచర్ల బొగ్గు బ్లాక్‌ల కాంట్రాక్టర్ ఎవరు ? : బీఎంఎస్

నవతెలంగాణ- కోల్‌బెల్ట్

సింగరేణి ప్రైవేటీకరణకు వ్యతిరేకం అని చెప్పే బీఆర్ఎస్- టీబీజీకేస్ నాయకురాలు కవిత తాడిచర్ల బొగ్గు బ్లాక్‌ల కాంట్రాక్టర్ ఎవరో చెప్పాలని సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ (ఏబికేఎంఎస్-బీఎంఎస్) నాయకులు జేబీసీసీఐ వేజ్ బోర్డ్ మెంబర్ ఎ మాధవ నాయక్ ప్రశ్నించారు. మంగళవారం భూపాలపల్లి ఏరియా కె టీకె-5,1 గనులో వేజ్ బోర్డులో మినిమం గ్యారెంటీ బెనిఫిట్ 19శాతం సాధించిన సంద ర్భంగా భూపాలపల్లి బ్రాంచ్ ఉపాధ్యక్షులు అప్పాని శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఫిట్ సెక్రటరీ పని రమేష్ అధ్యక్షతన జరిగిన గేట్ మీటింగ్‌లో ఆయన బీఎంఎస్ ప్రధాన కార్యదర్శి టీఎస్ పవ న్‌కుమార్‌తో కలిసి మాధవ నాయక్ మాట్లా డారు. బొగ్గు గని కార్మికులకు 11వ వేతన సవ రణ ఉండదని, కార్మిక సంఘాలు రాజకీయ ఏజెండాతో దుష్ప్రచారం చేశారని, కానీ బీఎం ఎస్ మాత్రమే 11వేతన ఒప్పందం సాధిస్తామని కార్మికులకు భోరోసానిచ్చి నిబెట్టుకుందన్నారు. మినిమం గ్యారెంటీ బెనిఫిట్ 19 శాతం సాధించడంలో బీఎంఎస్ కేంద్ర నాయకులు కోల్ సెక్టార్ ఇన్‌చార్జ్ కొత్త కాపు లక్ష్మారెడ్డి నాయ ంకత్వంలో బిఎంఎస్ ముఖ్య పాత్ర పోషించిం దని అన్నారు. రాబోయే రోజుల్లో కార్మికుల హక్కుల కోసంమ మెరుగైన వేతనాల సాధణకు సింగరేణి పరిరక్షణకు పోరాడతామని అన్నారు. సింగరేణి సంస్థకు రాష్ట్ర ప్రభుత్వం బకాయి పడిన రూ.25 వేల కోట్లు చెల్లించకుండా రూ.10వేల కోట్ల అప్పుతో సంస్థలను ఆర్థిక సం క్షోభంలో కి నెట్టిందన్నారు. కోల్ ఇండియాలో కాంట్రాక్టు కార్మికులకు రూ.930 చెల్లిస్తుంటే సింగరేణి లో మాత్రం రూ.430 ఇస్తూ శ్రమ దోపిడీ చేస్తుంటే టిబిజీకేఎస్ గౌరవ అధ్యక్షు రాలు సింగరేణిలో అందరికంటే జీతాలు ఏక్కువ అని చెప్పడం దారుణమన్నారు. బొగ్గు బ్లాకుల వేలంకు సంబందించి పార్లమెంట్ చట్ట సభ లో మద్దతు ఇచ్చి ఇప్పుడు కేంద్రమే ప్రయివేట్ చేస్తుందని అబద్ధపు ప్రచారం చేసున్నారని మండిపడ్డారు. తాడి చెర్ల బొగ్గు గనులు ఎందుకు ప్రయివేట్ పరం చేశారని, అందులో కాంట్రాక్టులు ఎవరో కల్వకుంట్ల కవిత చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ కార్యదర్శి వి. సుజేందర్ , నాయకులు రేణుకుంట్ల మల్లేష్, పంద్రాళ్ల మల్లేష్, బత్తుల స్వామి,ఎండి.యూసుఫ్, ఓరం లక్ష్మణ్, డి నారాయణ, కటకం శ్రీనివాస్, రమేష్, రఘుపతి రెడ్డి, గట్ల మల్లా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా జాతీయ బాలికా దినోత్సవం

నవతెలంగాణ-మహదేవపూర్

మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం జాతీయ బాలికా దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. అధ్యాపకులు, విద్యార్థులు బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. సమాజంలో బాలబాలికలు ఇరువురు సమాన నిష్పత్తిలో ఉండాలని అన్నారు. 30 సంవత్సరాల జనాభా లెక్కల ప్రకారం స్త్రీ పురుషుల మధ్య నిష్పత్తి గణనీయంగా తగ్గిందన్నారు. ఇందుకు లింగ నిర్ధారణ, భ్రూణ హత్యలు, మహిళల్లో నిరక్షరాస్యత, పేదరికం తదితరవి కారణాలన్నారు. సమాజంలో రుగ్మతలను రూపుమాపాలని అధ్యాపకులు సూచించారు.

సీల్డ్ టెండర్ల నిర్వహణ

నవతెలంగాణ-మహదేవపూర్

కాళేశ్వరం మహాశివరాత్రి జాతర సందర్భంగా మహదేవపూర్ మండలంలోని శ్రీ కాళేశ్వర ముక్తీశ్వరస్వామి దేవస్థానం కార్యనిర్వహణాధికారి కార్యాలయంలో మంగళవారం సీల్డ్ టెండర్లు నిర్వహించారు. టెంట్ హౌస్ సామాగ్రి సరఫరాకు, లైటింగ్, సౌండ్ సిస్టమ్ ఆరెంజ్మెంట్‌కు, వాల్ లపోస్టర్స్, ఆహ్వాన పత్రికలు సరఫరా చేయుటకు సీల్డ్‌టెండర్లు నిర్వహించారు. సర్పంచ్ వి వసంత మోహన్ రెడ్డి, ఆలయ పర్యవేక్షణ అధికారి, ఆలయ కార్యనిర్వహణధికారి, మహేష్, టెండర్ దారులు పాల్గొన్నారు.

నేడు అవగాహనా సదస్సు

నవతెలంగాణ-మహదేవపూం

నేడు(బుధవారం) ఉదయం10 గంటలకు మహదేవపూర్ రైతువేదికలో జిల్లా అధికారులు శాస్త్రవేత్తల ఆధ్వర్యంలో ఆయిలపామ్ సాగుపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్టు వ్యవసాయశాఖ అధికారి ఎం ప్రభావతి మంగళవారం ప్రకటనలో తెలిపారు రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు

'విద్యుత్ మరమ్మత్తు' పనులు జరగనివ్వాలి'

నవతెలంగాణ-కన్నాయిగూడెం

ఐలాపూర్‌లో సారలమ్మ దేవస్థానం విద్యుత్ లైన్ మరమ్మత్తు పనులను ఏటూర్ నాగారం అటవీశాఖ అధికారులు అడ్డుకోవటం మానుకోవాలని, పనులు జరగనివ్వాలని పెసా కార్యదర్శి ఆలం నగేష్ కోరారు. మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. వచ్చే ఫిబ్రవరి -1 నుండి 04 వరకు జరిగే సమ్మక్క సారలమ్మ జాతంలో పాత విద్యుత్ లైన్ మరమ్మతులు చేస్తున్న సమయంలో అటవీశాఖ అధికారులు అడ్డుకున్నారని తెలిపారు. విద్యుత్ సౌకర్యం లేకుంటే భక్తులకు సౌకర్యాలు కల్పించలేక పోతున్నామని అన్నారు. ఐటీడీఏ పీఓ అంకిత్ దృషకి తీసుకెళ్లామని, ఆయనే నేరుగా వచ్చి పర్యవేక్షించి పాత లైన్ తొలగించి కొత్త లైన్ ఏర్పాటు చేయాలని చెప్పారని గుర్తు చేశారు. కానీ, విద్యుత్ పనులు నిలిపివేయాలనడం సరికాదని అధికారులకు హితవు పలికారు. అలాగే సమ్మక్క సారలమ్మ గుడి పూర్తిగా రెవెన్యూలో ఉందని విద్యుత్ పనులను అడ్డుకోవాలని చూస్తే సహించబోమని అన్నారు. పూజారి మల్లెల రవి, మల్లెల మధు, భాస్కర్, సురేష్, తిరుపతి, శివ, తదితరులు పాల్గొన్నారు.



ఎరువులు, విత్తనాలు అధిక ధరలకు విక్రయించొద్దు : ఏఓ

నవతెలంగాణ-చిట్యాల

రైతులకు విత్తనాలు, ఎరువులు సరైన ధరలకే విక్రయించాలని, అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయ అధికారి(ఏవో) శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో చిట్యాల టేకుమట్ల ఫర్టిలైజర్ ఎరువుల డీలర్లకు శిక్షణతోపాటు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ... ఎరువుల షాపుల లైసెన్సు ఆన్లైన్ చేసుకోవాలని సూచించారు. ఆన్లైన్ ద్వారా అమ్మకాలు చేపట్టాలని, ఎరువులను విక్రయించే డీలర్లు శిక్షణ తరగతులకు హాజరై నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో టెక్నికల్ ఏవో దేవేందర్ రెడ్డి, ఫర్టిలైజర్ షాప్ మండల అసోసియేషన్ అధ్యక్షులు గుమ్మడి సత్యనారాయణ, ఏఈఓలు రమణకుమార్, సన్నీ, సుమంత్, సందీప్ గోపిక, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

పామ్ ఆయిల్ పనులను ఆపాలి

నవతెలంగాణ - ములుగు

వెంకటాపూర్ మండలం జవహర్ నగర్ గ్రామంలో తన పట్టా భూమిలో అక్రమంగా చేపడుతున్న పామ్ ఆయిల్ పనులను వెంటనే ఆపాలని జిల్లా అదనపు కలెక్టర్ వైవి గణేష్‌కు వినతి పత్రం సమర్పించినట్లు జంగాలపల్లి గ్రామానికి చెందిన మామిడి నటరాజ్ మంగళవారం తెలిపారు. జవహర్ నగర్ గ్రామంలోని సర్వేనెంబర్ 354/2/1 లో తనకు 4-20 ఎకరాల భూమి ఉన్నట్లు తెలిపారు. ఈ భూమి కోర్టు కేసులో ఉందని, తను లేని సమయం చూసి అదే గ్రామానికి చెందిన బానోతు భద్రయ్య పట్టా భూమిని వేరే వ్యక్తులకు పామాయిల్ పనులకు లీజుకు ఇచ్చాడని చర్యలు తీసుకోవాలన్నారు. భద్రయ్య పై రౌడీ షీటర్ కేసు నమోదైందని, భూమి మీదకు పోతే తనను బెదిరిస్తున్నాడని అన్నారు.



ఎస్సై రామకృష్ణకు జన్మదిన శుభాకాంక్షలు

నవతెలంగాణ- కోల్‌బెల్ట్

భూపాలపల్లి ఎస్సై రామకృష్ణ జన్మదినం సందర్భంగా మంగళవారం భూపాలపల్లి జయశంకర్ జిల్లా టు వీలర్ మెకానిక్ నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అసోసియేషన్ గౌరవాధ్యక్షులు కట్ల పూర్ణచందర్, జిల్లా అధ్యక్షులు గెద్దాడ రాము, పట్టణ అధ్యక్షులు నల్లబెల్లి రమేష్ లు శాలువా కప్పి, పూల బొకే ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. నాయకులు సురేష్, రమేష్, శంకర్, బుజ్జి తదితరులు పాల్గొన్నారు.



న్యూట్రిషన్ కిట్లను డీఎంహెచ్‌ఓ అందజేత

నవతెలంగాణ - ములుగు

జిల్లాలోని టీబీ బాధితులకు భరోసాగా నిక్షయ్ మిత్ర కార్యక్రమం ద్వారా డీఎంహెచ్‌ఓ అల్లెం అప్పయ్య సొంత ఖర్చులతో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో మంగళవారం న్యూట్రిషన్ కిట్లు అందజేశారు. క్షయ నిర్మూలనకు కిట్లు దోహదపడుతుందని, ఆరు నెలల పాటు న్యూట్రిషన్ కిట్లు అందజేస్తామని డీఎంహెచ్‌ఓ అన్నారు. క్షయ వ్యాధి నియంత్రణ అధికారి డాక్టర్ రవీందర్, డీపీపీఎం సమ్మయ్య, ఎస్టీఎస్ రాజు, ఆశా కార్యకర్తలు సిబ్బంది పాల్గొన్నారు.



మనోధైర్యం కలిగి ఉండాలి : ఎస్ఓ లక్ష్మి

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ

విద్యార్థినులు ఆత్మస్త్యైర్యంతో, మనో ధైర్యంతో అవంతరాలను అధిగమించి ఉన్నత శిఖరాలకు ఎదగాలని కస్తూర్బాగాంధీ ఎస్ఓ లక్ష్మి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ విద్యా నిలయంలో బాలికల దినోత్సం సందర్భంగా సాంస్కృతిక, ఆత్మరక్షణ పై పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థి దశ ఎంతో కీలకమన్నారు. ఆధునిక ప్రపంచంలో ఆడవారికి ఎక్కువ అవకశాలు ఉన్నాయని, అన్ని రంగాల్లో రాణించాలన్నారు. కార్యక్రమంలో టీచర్లు రమాదేవి, శ్రీదేవి, స్వరూప, రమాదేవి, విజయ, హరిత, వరలక్ష్మి, అక్తరున్నీసా, ప్రశాంతి, లత, స్వరూపరాణి, అన్నపూర్ణ, పీజీ సీఆర్‌టీలు సంధ్య, మాలతి, నిరోష, ప్రశాంతి, అనిత, రజిత, సుమలత పాల్గొన్నారు.



సెగ్రిగేషన్ షెడ్‌ను డీఎల్పీఓ సుధీర్ పరిశీలన

నవతెలంగాణ-మహదేవపూర్

మండల కేంద్రంలో సర్పంచ్ శ్రీపతిబాపు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సెగ్రిగేషన్ షెడ్‌ను మంగళవార డీఎల్పీఓ సుధీర్ పరిశీలించారు.వర్మీ కంపోస్ట్ ఎరువు తయారీ గురించి గ్రామ కార్యదర్శి రజనీకాంత్ రెడ్డిని వివరాలు అడిగి తెలుసుకున్నారు.సెగ్రిగేషన్ షెడ్ చుట్టూ రక్షణ వలయం ఏర్పాటు చేయాలని తెలిపారు. అనంతరం స్మశాన వాటికను పరిశీలించారు. గ్రామ పంచాయతీ నర్సరీల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీపతిబాపు, ఎంపీఓ ప్రసాద్,గ్రామ పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి : ఎంపీపీ సూడి శ్రీనివాసరెడ్డి

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలం వ్యాప్తంగా తాసిల్దార్ అల్లం రాజ్‌కమార్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకున భూ సమస్యలను పరిష్కరించుకోవాలని ఎంపీపీ సూడి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో మండల సర్వసభ్య సమావేశం జరిగింది. మండల ప్రధాన వైద్యాధికారి సుకుమార్ మాట్లాడుతూ.. ప్రస్తుతం మండలంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎంపీటసీ ఆలూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. అన్ని ప్రాథమిక ఉప ఆరోగ్య కేంద్రాల్లో విద్యుత్ సౌకర్యాన్ని కల్పించాలని సూచించారు. మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ 2019 వరకు నమోదైన రైతులకు మాత్రమే పీఎం కిసాన్ ద్వారా లబ్ధి పొందుతున్నారని అన్నారు. అనంతరం రైతుబంధు రైతు బీమా వివరాలను వ్యవసాయ శాఖ అధికారి జితేందర్ రెడ్డి వెల్లడించారు. ధరణి పోర్టల్ లేని రైతుల ధాన్యాన్ని కూడా కొనుగోలు చేసే విధంగా చర్యలు చేపట్టాలని ఎంపీటీసీ శ్రీనివాసరావు కోరారు. అనంతరం మంచినీటి సరఫరాపై జరిగిన సమీక్షలో సర్పంచ్ మోహన్ రాథోడ్ మాట్లాడుతూ ఎల్బీనగర్ గ్రామానికి మంచినీటి సరఫరా జరగడం లేదని అన్నారు. ఫిబ్రవరి 15 తారీకు వరకు పూర్తిస్థాయిలో నీటి సరఫరా చేస్తామని అధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సూది రెడ్డి స్వప్న, ఎంపీటీసీలు గుండెబోయిన నాగలక్ష్మి చాపల ఉమాదేవి ధారావతు పూర్ణచ వెలిశాల స్వరూప, లావుడియా రామచందర్, సర్పంచులు, అధికారులు దివాకర్ తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా పద్మశాలి మార్కండేయ జయంతి

నవతెలంగాణ-చిట్యాల

పద్మశాలి వీవర్స్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలోని ప్రధాన కూడలి వద్ద పద్మశాలిల కుల దైవం మార్కండేయ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షుడు ఈగ కోటేశ్వర్, పద్మశాలి సంఘం చిట్యాల మండల అధ్యక్షుడు కట్కూరి నరేందర్ కలిసి మార్కండేయ చిత్రపటానికి పూలమాలలు వేశారు. అనంతరం చిట్యాల సామాజిక ఆరోగ్య కేంద్రంలోని రోగులు, బాలింతలకు బ్రెడ్ ప్యాకెట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పద్మశాలీలు ఆర్థికంగా, సామాజికంగా రాజకీయంగా అన్ని రంగాల్లో పురోబివృద్ధి సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ప్రధాన కార్యదర్శి చింతకింది శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు సామల రమేష్, సహాయ కార్యదర్శి సామల ధనుంజయ, కోశాధికారి సామల రాజేందర్, ఆడిట్ సభ్యుడు చిప్ప విశ్వనాథ్, సంఘం సభ్యులు నాగుల రమేష్, క్యాతం మార్కండేయ, దశరథం, కృష్ణస్వామి, యాదగిరి, చంద్రమౌళి, తదితరులు పాల్గొన్నారు.

రాపెల్లికోట, ఎన్కపల్లి గ్రామాలకు బస్సు ప్రారంభం

నవతెలంగాణ-మహదేవపూర్



మండలంలోని రాపెల్లికోట, ఎన్కపల్లి, కిష్టారావుపేట గ్రామాలకు ఆర్టీసీ బస్సు సేవలను మంగళవారం ప్రారంభించారు. మండలంలోని ఆయా గ్రామాల ప్రజలకు రవాణా సౌకర్యం లేక ఇబ్బందులు ఎదురవుతుండడంతో మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు సిఫారసు మేరకు జెడ్పీటీసీ గుడాల అరుణ, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు వామన్ రావు, సీనియర్ పాత్రికేయుడు లచయ్య యాదవ్, రాపెల్లికోట సర్పంచ్ రాజక్క సమ్మయ్య, ఎన్కపల్లి సర్పంచ్ కిష్టయ్య ,గ్రామ ప్రజలు చేసిన వినతులు పరిశీలించిన జయశంకర్ భూపాలపల్లి ఆర్టీసీ డిపో మేనేజర్ ప్రతిమారెడ్డి ఆయా గ్రామ ప్రజలకు బస్సు సౌకర్యం కల్పించారు. కాగా ఎంపీపీ రాణీ బాయి, జెడ్పీటీసీ గుడాల అరుణ బస్సు సేవలు ప్రారంభించారు. బస్సు సౌకర్యాన్ని వినియోగించు కోవాలని కోరారు. సూరారం, అంబట్‌పల్లి ఎంపీటీపీలు మడక తిరుమల ప్రతాప్ రెడ్డి, బీసుల జయశ్రీ , ఉపసర్పంచ్, బట్టి శ్రీశైలం,ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి జమీల్, ఆర్టీసీ సీఆర్సీ చంద్రమౌళి, తదితరులు పాల్గొన్నారు.

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక





సీసీ రోడ్లకు రూ.1.30 కోట్లు మంజూరు

నవతెలంగాణ-నర్సంపేట



మండలంలోని గురిజాల గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం రూ. 1.30కోట్లు మంజూరు చేయడం పట్ల గ్రామస్తులు హర్షం వెలుబుచ్చారు. మంగళవారం గ్రామంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట టీఆర్ఎస్ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. గ్రామానికి సీఎం ప్రత్యేక నిధుల నుంచి అంతర్గత రోడ్ల నిర్మాణానికి రూ.కోటి.30లక్షల నిధులను మంజూరు చేయడం హర్షణీయమని టీఆర్ఎస్ మండలాధ్యక్షులు నామాల సత్యనారాయణ అన్నారు. నిధుల కేటాయింపుపై సీఎంకు, ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు చెప్పారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కోమండ్ల జయమ్మ గోపాల్ రెడ్డి, ఎంపీపీ మోతె కలమ్మ పద్మనాభరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ ఆకుల రమేష్, సర్పంచ్ గొడిశాల మమత సదానందం, ఎంపీటీసీ బండారి శ్రీలత రమేష్, క్లస్టర ఇన్‌చార్జిలు మోటూరి రవి, ఉప సర్పంచ్ మంచిక హరీష్, పార్టీ ఉపాధ్యక్షులు అల్లి రవి, రైతు సమన్వయ సమతి చైర్మన్ అన్న రాజమల్లు తదితరులు పాల్గొన్నారు.

సన్నాహక ఏర్పాట్ల పరిశీలన

నవతెలంగాణ-పర్వతగిరి



మండల కేంద్రంలోని పర్వతాల శివాలయం ప్రారంభోత్సవ సన్నాహక ఏర్పాట్లను స్థానిక జడ్పీటిసి బానోత్ సింగులాల్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 26 నుండి 28 వరకు అత్యంత వైభవంగా జరిగే శ్రీ పర్వతాల శివాలయ పునఃప్రతిష్ఠాపన పనులు పూర్తి అయినట్లు తెలిపారు.అలాగే భక్తుల సౌకర్యార్థం అన్ని రకాల మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ మేడిశెట్టి రాములు, సొసైటీ చైర్మన్ మనోజ్ కుమార్, వైస్ ఎంపీపీ ఎర్రబెల్లి రాజేశ్వరరావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రంగు కుమార్, నాయకులు బోట్ల మధు, భూర శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

30న అనాథల అరిగోస దీక్ష విజయవంతం చేయండి

నవతెలంగాణ-నర్సంపేట



హైదరాబాద్‌లోని ఇందిర పార్క్‌లో ఈ నెల 30న నిర్వహించనున్న అనాధల అరిగోస దీక్షను విజయవంతం చేయాలని మహాజన సోషలిస్టు పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి కళ్లెపెల్లి ప్రణయ్‌దీప్ మాదిగ కోరారు. పట్టణంలోని అంబేద్కర్ నగర్‌లో నిర్వహించిన అనాధ పిల్లల సమావేశంలో ప్రణయదీప్ మాట్లాడుతూ అనాధలను ప్రభుత్వం ఆదుకోవాల్సిన అవసరం ఉందన్నారు. సరూర్ నగర్ విక్టోరియా ప్రభుత్వ పాఠశాల స్థలంలో అనాథ పిల్లలకు గురుకుల నిర్మించి కేజీటూపీజీ విద్యను అందించాలన్నారు. అనాథ పిల్లల సంక్షేమానికి సబ్ ప్లాన్ ఏర్పాటు చేయాలని, ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలన్నారు. కులధృవీకరణ, ఆదాయం ధృవీకరణ పత్రాలతో సంబంధం లేకుండా ప్రత్యకంగా స్మార్టుకార్డులు అందజేయాలన్నారు. విద్య, ఉద్యోగ రంగాలలో 5శాతం రిజర్వేషన్ కల్పించాలన్నారు.వివిధ స్వచ్ఛంధ సంస్థలకు చెందిన అనాథ ఆశ్రమాలను ప్రభుత్వమే నిర్వహించాలన్నారు. ఈ డిమాండ్‌ల సాధనకై అనాథ హక్కుల పోరాట వేదిక ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దీక్షను విజయవంతం చేయాలన్నారు. ఈ సందర్భంగా అనాధల ప్రతినిధులు బృందం ఎస్‌కే.అక్బర్ రహీం, నిజముద్దీన్, సంధాని, జాన్, యాకూబ్‌మియా, రియాజ్, రెహమతుల్లా, రజాక్, జమాల్, సులేమాన్ తదితరులు పాల్గొన్నారు.

గోపా నడికూడ మండల కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-నడికూడ





మండల కేంద్రంలో గోపా హనుమకొండ జిల్లా కమిటీ అధ్యక్షులు డాక్టర్ చిర్రా రాజుగౌడ్ ఆధ్వర్యంలో గౌడ కులస్తులు మండల కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో నడికూడ గోపా మండల అధ్యక్షుడిగా రంజిత్ కుమార్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా జి. శ్రీకాంత్ గౌడ్ ఉపాధ్యక్షులుగా రావుల శ్రీనివాస్ గౌడ్, సహాయ కార్యదర్శిగా బాల్నేని శ్రవణ్‌కుమార్‌గౌడ్, కోశాధికారిగా జితేందర్ గౌడ్, కార్యవర్గ సభ్యులుగా మార్కా అరవింద్, శ్రీధర్, రామకష్ణ లను ఏకగ్రీవంగా ఎన్నుకొని నియామక పత్రాలను గోపా హనుమకొండ జిల్లా కమిటీ అధ్యక్షులు డాక్టర్ చిర్ర రాజు గౌడ్ అందజేశారు. అనంతరం చిర్ర రాజు గౌడ్ మాట్లాడుతూ నడికుడ మండలంలోనీ గౌడకులస్తులు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా అన్ని రంగాలలో అభివద్ధి చెందేలా మండల గోపా కమిటీ సభ్యులు సైనికుల పనిచేయాలని గౌడ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కార దిశగా ముందుకు తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం కులస్తులు పాల్గొన్నారు.

ఇంటర్ గురుకుల కళాశాలలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-శాయంపేట

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల సిఓఈ కళాశాలల్లో 2023-24 విద్యాసంవత్సరానికి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ప్రవేశం కొరకు ప్రభుత్వ ,ప్రైవేటుపాఠశాలల్లో పదవ తరగతిచదువుతున్న ఆసక్తి గల అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరడం జరుగుతుందని భూపాలపల్లి (శాయంపేట) తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల కళాశాల ప్రిన్సిపల్ ఎ. సుభాషిణిదేవి మంగళవారం తెలిపారు. 2022-23 రెగ్యులర్ ప్రాతిపదికన పదవ తరగతి పాసైన అభ్యర్థులు అర్హులని తెలిపారు. జనవరి 31 వరకు దరఖాస్తు చేసుకోవడానికి చివరి అవకాశమన్నారు. ప్రవేశ పరీక్ష మార్చి 5న ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం 1:00వరకు నిర్వహించబడుతుందని, కావున ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోగలరని ప్రిన్సిపల్ తెలిపారు.

డిగ్రీ సెమిస్టర్ పరీక్షల్లో ఇద్దరు డిబార్

నవతెలంగాణ-హసన్‌పర్తి

కాకతీయ విశ్వవిద్యాలయ డిగ్రీ ఐదవ సెమిస్టర్ పరీక్షల్లో ఇద్దరు మాల్ ప్రాక్టీసు కింద బుక్ చేసి డిబార్ చేసినట్లు కేయూ పరిక్షల నియం త్రణ అధికారి ఆచార్య పి.మల్లా_రెడ్డి, అదనపు పరిక్షల నియంత్రణ అధికారులు ఆచార్య జే.మధుకరు, డాక్టర్ ఎ.నరేందర్ తెలిపారు. మహబూబాబాద్ నలంద డిగ్రీ కాలేజీలోఒక్కరు, ఆదిలాబాద్ విద్యార్థి డిగ్రీ కాలేజీలో ఒక్కరు మాల్ ప్రాక్టీస్ కిందబుక్ చేసిన వారిలో ఉన్నారు.

నీటి సరఫరా బంద్

నవతెలంగాణ-వరంగల్

ధర్మసాగర్ వాటర్ ఫిల్టర్ బెడ్ యందు 60 ఎంఎల్‌డి ఫిల్టరేషన్ ప్లాంట్‌లో మరమత్తు పనులు కొనసాగుతున్నందున నేడు వరంగల్ అండర్ రైల్వే గేట్ జోన్ పరిధిలోని ప్రాంతాలతో పాటు విలీన గ్రామాలలో నీటి సరఫరా నిలిపి వేయడం జరుగుతుందని, కావున ప్రజలు ఇట్టి విజయాన్ని గమనించి సహకరించాలని బల్దియా నీటి సరఫరా ఈఈ.బి.ఎల్.శ్రీనివాస రావు నేడోక ప్రకటన లో కోరారు.

నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలి : ఎమ్మెల్యే

సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే నరేందర్ ఆదేశం



నవతెలంగాణ-వరంగల్

నేడు దూపకుంటలోని రెండు పడకల ఇండ్ల నిర్మాణ స్థలిలో ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ రెండు పడకల ఇండ్ల నిర్మాణ పనుల గురించి హౌసింగ్, ఆర్, బీ, విద్యుత్, కాంట్రాక్టర్లు సంబంధిత శాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ మాట్లాడుతూ పేదలకు సౌకర్యవంతమైన నివాసము ఉండాలని తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన రెండు పడకల గదుల ఇండ్ల నిర్మాణం పథకం క్రింద వరంగల్ తూర్పు నియోజకవర్గానికి ముఖ్యమంత్రి కేసీఆర్ 2200 వందల ఇండ్ల మంజూరు చేయడం జరిగిందని అందులో భాగంగా నిర్మిస్తున్న ఇండ్ల నిర్మాణాలు త్వరగా పూర్తి చేసి ఇండ్లు లేని పేదప్రజల కలసాకారం చేయాలని,అదేవిధంగా ఇండ్ల నిర్మాణంలోని నీటి, విద్యుత్ సమస్యలు,పార్కుల ఏర్పాటు తదితర సమస్యలపై కూలంకషంగా చర్చించి సంబంధిత మున్సిపల్, రెవెన్యూ, విద్యుత్ శాఖ అధికారులకు నిర్దేశం చేశారు. వీలైనంత త్వరగా ఇండ్ల నిర్మాణం పూర్తి చేయాలన్నారు.

పూర్తయిన ఇండ్లలో విద్యుత్, నీటి సదుపాయాలను మెరుగుపరచాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఇండ్ల నిర్మాణంలో ఎక్కడ రాజీ పడకుండా అత్యంత నాణ్యత ప్రమాణాలతో నిర్మించాలన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ భోగి సువర్ణ సురేష్,13వ డివిజన్ కార్పొరేటర్ సురేష్ జోషి, కిలా వరంగల్ తహశీల్దార్ ఫణి తదితరులు పాల్గొన్నారు.

రైతు వ్యతిరేక విధానాలపై సంఘటితంగా పోరాడుదాం

ఏఐపీకేఎస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రాయల చంద్రశేఖర్



నవతెలంగాణ-నెక్కొండ

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ రంగంలో తీసుకువస్తున్న రైతు వ్యతిరేక సంస్కరణలకు వ్యతిరేకంగా రైతాంగం ఐక్యమై, సంఘటితంగా ఉద్యమించాలని అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ రైతు సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రాయల చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. మంగళవారం నెక్కొండ మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ లో అఖిలభారత రైతుకూలీ సంఘం (ఎఐకెఎంఎస్) వరంగల్ జిల్లా జనరల్ కౌన్సిల్ మాడా అశోక్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాయల చంద్రశేఖర్ మాట్లాడుతూ దేశానికి వెన్నుముక అయినటువంటి వ్యవసాయ రంగాన్ని, రైతాంగాన్ని అభివద్ధి పరచడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.75 సంవత్సరాల స్వాతంత్ర్య భారత దేశంలో రైతులు పండించిన అన్ని రకాల పంటలకు సరైన గిట్టుబాటు ధర కల్పించడంలో, రైతాంగం ఆత్మహత్యలు అరికట్టడంలో పాలకవర్గాలు పూర్తిగా వైఫల్యం చెందాయని అన్నారు. నకిలీ విత్తనాలు, ఎరువులు, పురుగుమందులతో రైతులు నష్టపోతుంటే ప్రభుత్వాలు, సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులు అరికట్టకుండ మొద్దు నిద్ర పోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అప్పులు తెచ్చి పెట్టుబడులు పెట్టి పంట పండిస్తే పండించిన పంటలకు గిట్టుబాటు ధర రాక ఆత్మహత్యలు చేసుకుంటుంటే ప్రభుత్వా లు అరికట్టకుండా చోద్యం చేస్తున్నాయని తీవ్రంగా ఆక్షేపించారు.

పాలకులు వ్యవసాయ రంగాన్ని స్వదేశీ, విదేశీ కార్పొరేట్ పెట్టుబడిదారీ కంపెనీలకు కట్టబెట్టే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కుట్రలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యవసాయ రంగం పట్ల, రైతాంగ సంక్షేమంపట్ల ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న తక్షణమే వ్యవసాయ రంగంలో ప్రొఫెసర్ స్వామినాథన్ కమిషన్ సూచనలను అమలు చేయాలని, కౌలు రైతులందరికీ రైతుబంధు వర్తింప చేయాలని, రైతుల పంటలకు గిట్టుబాటు ధర చట్టాన్ని తీసుకురావాలని డిమాండ్ చేశారు. లేకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. జిల్లా జనరల్ కౌన్సిల్ ప్రారంభానికి ముందు ఏఐకేఎంఎస్ జెండాను జిల్లా కార్యదర్శి చిర్ర సూరి ఆవిష్కరించగా అనంతరం రైతాంగ ఉద్యమంలో అమరులైన వీరులను స్మరిస్తూ రెండు నిమిషాల పాటు వారికి ఘనంగా నివాళులు అర్పించారు. సిపిఐ (ఎంఎల్) ప్రజా పంథా ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ చంద్రన్న ప్రారంభోపన్యాసం చేయగా, ఐఎఫ్‌టియు. రాష్ట్ర నాయకులు కొత్తపల్లి రవి,పిడిఎస్‌యు రాష్ట్రనాయకులు బి.నరసింహా రావులు సందేశం ఇచ్చారు.

అనంతరం అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ రైతు సంఘం వరంగల్ జిల్లా నూతన కార్యవర్గాన్ని 15 మందితో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా కోడెం సారంగం, ఉపాధ్యక్షులు బొట్లరాకేష్, ప్రధాన కార్యదర్శిగా చిర్రసూరి,సహాయ కార్యదర్శి చొప్పరి నరసింహస్వామి, కోశాధికారి గా మైదం పాణిలతోపాటు సభ్యులుగా మాడఅశోక్, మండ వెంకన్న, కత్తుల కొమరన్న,కందిక రమేష్, ధార లింగన్న, బి.వీరన్న, బానోతు బిచ్చనాయక్, ఉల్లంగుల సారయ్యలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జనరల్ కౌన్సిల్ తీర్మానాలను ప్రవేశపెట్టి ఆమోదించడం జరిగింది.

స్నేహితుడికి పూర్వ విద్యార్థుల చేయూత

నవతెలంగాణ-శాయంపేట

తమతో పాటు చదువుకున్న చిన్ననాటి స్నేహితురాలి తండ్రి అనారోగ్యంతో బాధపడుతూ మరణించగా పూర్వ విద్యార్థులందరూ ఆ కుటుంబానికి క్వింటాల్ బియ్యం అందించి తమ దాతత్వాన్ని చాటుకున్నారు. మండలంలోని పెద్దకోడపాక గ్రామానికి చెందిన చాపర్తి మంజుల తండ్రి ముత్తయ్య అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మరణించాడు. మంజుల తో పాటు 1997 లో 10వ తరగతి చదువుకున్న చిన్ననాటి మిత్రులు విషయం తెలుసుకొని మంగళవారం సందర్శించి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. క్వింటాల్ బియ్యం అందజేసి చేయూతనిచ్చారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు మహేశ్వరపు శంకర్, ఫైండ్ల శ్రీనివాస్, చెక్క బిక్షపతి, శ్రీనివాస్, రాజేందర్, రాజు, నాగరాజు, బిక్షపతి పాల్గొన్నారు.

బీఆర్ఎస్, బీజేపీలతో ఒరిగిందేమీ లేదు

నవతెలంగాణ-ఆత్మకూర్

రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వంతో, దేశంలో బిజెపి ప్రభుత్వంతో ప్రజలకు ఒరిగిందేమీ లేదని కాంగ్రెస్ తోనే అభివద్ధి జరిగిందని ఆత్మకూరు పీఏసీఏస్ ఛైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్ అన్నారు.మండల కేంద్రములో మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో సంక్షేమం వెల్లి విరిసిందని బిఆర్ఎస్,బీజేపీ పార్టీలు పేద ప్రజలకు చేసిందేమీ లేదని అన్నారు.నిత్యవసర ధరలు పెంచి,ప్రభుత్వ భూములను కొల్లగొడుతున్నారని మండిపడ్డారు. రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్ని వర్గాలను అభివద్ధి చేసే ప్రజల జీవితాల్లో వెలుగులు తెస్తామని అన్నారు. కార్యక్రమంలో సర్పంచుల ఫోరం జిల్లా నాయకులు పర్వతగిరి రాజు, పీఏసీఎస్ డైరెక్టర్ రేవూరి జయపాల్ రెడ్డి, ఓబీసీ జిల్లా కో-ఆర్డినేటర్ చిమ్మని దేవరాజు,నియోజకవర్గ ఓబిసి కన్వీనర్ బయ్యతిరుపతి, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పరికీరాల వాసు, నాయకులు ఉప్పుల సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

నీటి సరఫరా బంద్

నవతెలంగాణ-వరంగల్

ధర్మసాగర్ వాటర్ ఫిల్టర్ బెడ్ యందు 60 ఎంఎల్‌డి ఫిల్టరేషన్ ప్లాంట్ లో మరమత్తు పనులు కొనసాగుతున్నందున నేడు వరంగల్ అండర్ రైల్వే గేట్ జోన్ పరిధిలోని ప్రాంతాలతో పాటు విలీన గ్రామాలలో నీటి సరఫరా నిలిపి వేయడం జరుగుతుందని, ప్రజలు విషయాన్ని గమనించి సహకరించాలని బల్దియా నీటి సరఫరా ఈఈ.బి.ఎల్.శ్రీనివాసరావు నేడోక ప్రకటన లో కోరారు.

విద్యార్థులను చితకబాదిన టీచర్ సస్పెండ్

నవతెలంగాణ-రాయపర్తి

విద్యార్థులను చితకబాదిన ఉపాధ్యాయురాలు సస్పెండ్ అయిన ఘటన మండలంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే ఎంఈఓ నోముల రంగయ్య కథనం మేరకు కొత్తూరు ప్రభుత్వ పాఠశాలలో బయోలాజికల్ సైన్స్ టీచరుగా విధులు నిర్వహిస్తున్న అంబటి దేవకి 7వ తరగతి విద్యార్థులైన మునావత్ బాలకష్ణ, అపవత్ వైష్ణవిని అకారణంగా చితకబాదడంతో గత శనివారం విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాఠశాల ఎదుట ఆందోళన చేపట్టారు. దాంతో జరిగిన ఘటనపై ఎంఈఓ విద్యశాఖ జిల్లా అధికారులకు పూర్తిస్థాయిలో వివరణ ఇవ్వగా మంగళవారం జిల్లా డిఈఓ వాసంతి ఆదేశాల మేరకు సస్పెండ్ చేసినట్లు వివరించారు. ఉపాధ్యాయులు నియమ నిబంధనలతో పనిచేయాలని హెచ్చరించారు.

చైల్డ్ లైన్ వాల్ పోస్టర్లు ఆవిష్కరణ

నవతెలంగాణ-రాయపర్తి



చైల్డ్‌లైన్ -1098 వాల్ పోస్టర్‌ను మంగళవారం చైల్డ్ లైన్ వింగ్ అధికారులు, ప్రజా ప్రతినిధులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చైల్డ్ లైన్ వింగ్ ఎస్సై యాకుబ్ హుసేన్ మాట్లాడుతూ బాల కార్మిక వ్యవస్థకు వ్యతిరేకంగా ప్రజలలో అవగాహన కల్పించే నిమిత్తం ఈ గోడ పత్రిక ఆవిష్కరించామని తెలిపారు. భవన నిర్మాణ పనుల్లో, దుకాణాల్లో, ఇతర పనుల్లోకి వెళ్ళి తల్లిదండ్రులకు ఆర్థిక సాయాన్ని అందిచేందుకు బాల కార్మికులుగా మారి పని చేస్తున్నారన్నా రు. చదువుకోవాలని పిల్లలను వాళ్ల తల్లిదండ్రులు ప్రోత్సహించిన నాడే బాలకా ర్మిక వ్యవస్థ నిర్మూలనవుతుందని తెలిపారు. బాలకార్మికులను గుర్తిస్తే చైల్డ్ లైన్ 1098కి సమాచారం అందించా లన్నారు. అయాశాఖల వారు సమన్వయంతోఆబాలకార్మికులను రక్షిస్తారన్నారు. బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనలో చైల్డ్ లైన్ 10 98 కీలక పాత్ర వహిస్తుందన్నారు.

ఈ కార్యక్రమంలో రైతుబంధు మండల కో-ఆర్డినేటర్ ఆకుల సురేందర్ రావు, గ్రామ సర్పంచ్ గారె నర్సయ్య, చైల్డ్ లైన్ మండల ఇంచార్జ్ మమత, ఏఎస్సై రాజమౌళి, హెడ్ కానిస్టేబుళ్లు సదయ్య, బు చ్చయ్య, చంద్ర శేఖర్, స్థానికులు చందు రాము, ఉబ్బని సింహాద్రి, ఐత సాంబ య్య తదితరులు పాల్గొన్నారు.

30న జంతర్ మంతర్ వద్ద టీజేఎస్ దీక్ష

నవతెలంగాణ-నర్సంపేట



కృష్ణజలాలలో వాటా, విభజన హామీల సాధనకై ఈ నెల 30న ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద టీజేఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దీక్షను జయప్రదం చేయాలని టీజేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంబటి శ్రీనివాస్ కోరారు. మంగళవారం పట్టణంలో దీక్ష పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ సీఎంకేసీఆర్ ఆంధ్ర సీఎం జగన్‌తో కుమ్మక్కై సీమాంధ్ర కార్పొరేట్ సంస్థలకు తలొగ్గి పులిచింతల ద్వారా ఆంధ్రకు నీళ్లను అప్పగించేందుకు కుట్ర పూరితఒప్పందాలు కుదుర్చుకున్నారన్నారు. టీఆర్ఎస్‌ను బీఆర్ఎస్‌గా చేసి తెలంగాణ ప్రజలకు తీరని ద్రోహం ఒడిగట్టారని విమర్శించారు. బీఆర్ఎస్‌ను తెలంగాణ ప్రజలు ఆదరించవద్దని కోరారు. కేసీఆర్ తన తొమ్మిదేండ్ల పాలనపై 31న కాన్సిట్యూషన్ క్లబ్‌లో కేసీఆర్ తొమ్మిదేండ్ల పాలన, అభివృద్ధి వాస్తవాలపై సెమినార్‌ను నిర్వహించనున్నట్లు తెలిపారు. 30 దీక్ష, 31న సెమినార్‌ను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో తెలంగాణ జన సమితి వరంగల్ జిల్లా అధ్యక్షులు గుంటి రామచందర్, రాష్ట్ర కమిటీ సభ్యులు షేక్ జావిద్, బొనగాని రవీందర్, గుంటిసంజీవ, సంధాని, అశోక్, మల్లయ్య, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

ఖబరిస్తాన్ ప్రహరీ గోడ నిర్మాణం బీజేపీ అభ్యంతరం

నవతెలంగాణ-పరకాల



భారతీయ జనతా పార్టీ పరకాల పట్టణ శాఖ అధ్యక్షులు మార్త బిక్షపతి ఆధ్వర్యంలో పంకాల కబరస్థాన్ నుండి అంబేద్కర్ దారికి వెళ్లే ప్రదేశం లో సుమారు ఎనిమిది నెలలు క్రితం మల్లారెడ్డిపల్లి వీధి నుండి ఖబరస్తాను గొడను ఆనుకుని ఆంధ్రబ్యాంకు పక్క నుండి మెయిన్ రోడ్డుకు సుమారు 30 ఫీట్ల దారిలో శివలింగం బయటపడినది. ఆరోజు హిందూ భక్తులు శివసత్తులు పూజలు చేయ దానికి ప్రయత్నించగా పరకాల పోలీస్ శాఖ వారు ఈ విషయం తెలుసుకొని మజీద్ కమిటీ వారిని హిందూ నాయకులను పిలిపించి అట్టి విగ్రహాన్నిపుర వస్తు శాఖ వారిచే పరిశీలించి పూర్వపరాలు తెరిచే దాకా ఎవరు కూడా అక్కడికి పోవ డానికి వీలు లేదని ఆంక్షలు విధించడం జరిగింది. అట్టి దారిని ఖబరస్తాన్ కమిటీ దారి అడ్డంగా కాంపౌండ్‌వాల్ పెట్టి దారి మూసి వేస్తుండగా పరకాల పట్టణ శాఖ కమిటీ అభ్యంతరం వ్యక్తం చేసింది. దీంతోపురావస్తు శాఖ నుండి వివరణ వచ్చేవరకు కాంపౌండ్ గోడ కట్టడాన్ని నిలిపివేస్తామని ఖబరిస్తాన్ కమిటీ అధ్యక్షులు ఎండి.యాకూబ్ వచ్చి హామీ ఇచ్చారు. స్థల పరిశీలనలో దేవనూరి మేఘనాథ్, కౌన్సిలర్ కొలనుపాక భద్రయ్య ఉపాధ్య క్షులు నాగెల్లి రంజిత్, సీనియర్ నాయకులు మారేడుపల్లి భాస్కర చారి, ముత్యాల దేవేందర్, గిరిజన మోర్చా అధ్యక్షులు పాలకుర్తి ప్రతాప్, ఓబీసీ అధ్యక్షులు గోనెల నరసింహ తదితరులు పాల్గొన్నారు.

భాషా పండితులకు పదోన్నతులు కల్పించాలి

నవతెలంగాణ-నడికూడ

తెలంగాణ ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు ప్రపంచ తెలుగు మహాసభలలో ఇచ్చిన హామీ మేరకు భాషా పండితులు పీఈటీలకు అగ్రేడేషన్ చేస్తూ షెడ్యూల్ ప్రకారం పదోన్నతులు కల్పించాలని పండిత సంఘాల జేఏసీ ఇచ్చిన పిలుపమేరకు మంగళవారం పాఠశాలలో భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలుపుతూ పండిట్ పీటీలకు తగువిధంగా న్యాయం చేయాలని పాఠశాల ఉపాధ్యాయులు సంఘీభావాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో పండిత జేఏసీ కార్యదర్శి కానుగుల భద్రయ్య, సేనాపతి నాయక్, శివకుమార్, ప్రసాద్, రాజన్న, హరి సింగ్, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎంపీ వద్దిరాజు రవిచంద్ర జన్మదిన వేడుకలు




నవతెలంగాణ-వరంగల్

తెలంగాణ రాష్ట్ర టిఆర్ఎస్ పార్టీ రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర పుట్టినరోజు సందర్భంగా వరంగల్ పోచం మైదాన్ జంక్షన్‌లో వద్దిరాజు రవిచంద్ర యువసేన ఆధ్వర్యం ఘనంగా నిర్వహించారు.ముందుగా బాణాసంచా పేల్చి భారీ కేక్ కట్ చేసి పండ్ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. అనంతరం ఓరుగల్లు నాయి బ్రాహ్మణ పరపతి సంఘం తరపున సుమారు 300 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బల్దియా డిప్యూటీ మేయర్ రిజ్వాన షమీమ్ మసూద్ ఓరుగల్లు నాయి బ్రాహ్మణ ఉపాధ్యక్షులు కస్తూరి సతీష్, రాజేందర్, యాదగిరి, సతీష్, కష్ట తెలంగాణ ఉద్యమ కారుడు భూక్య మోతిలాల్‌నాయక్, నాయకులు బోల్లికొండ విజయలక్ష్మి. రొయ్యల పావని, జై గౌడ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు మార్క రవి గౌడ్, రవిచంద్ర యూత్ సభ్యులు కుసుమరాజు, నానవరపు సందీప్, బొల్లోజు శ్రీనివాస్, ఏరుకొండ వినయ్, బబ్లు, తారస్, సురేష్, వంశీ, రాకేష్, సుమన్, పాషాలు పాల్గొన్నారు.

కాశిబుగ్గ : బిఆర్ఎస్ రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర జన్మదిన వేడుకలను మంగళవారం కాశిబుగ్గలు ఘనంగా నిర్వహించారు. తెలంగాణ ఉద్యమకారుడు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు భూక్య మోతిలాల్ నాయక్ వద్దిరాజు జన్మదిన సందర్భంగా సర్వమత ప్రార్థనలు చేయించి, పారిశుధ్య కార్మికులకు నూతన వస్త్రాలతో పాటు 300 మందికి అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర వరంగల్ తూర్పు నియోజకవర్గంలో ఎంతోమందికి సహాయం చేశారని గుర్తు చేశారు.

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక



బాలికల విద్యను మరింత పటిష్టం చేయాలి

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

జిల్లాలో బాలికల విద్యను మరింతగా ప్రతిష్టపరిచాల్సిన అవసరం ఉందని, సంబంధిత శాఖల అధికారులు కృషి చేయాలని కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య అన్నారు. జాతీయ బాలికల దినోత్సవాన్ని మంగళవారం మహిళలు, పిల్లలు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ, జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి జయంతి అధ్యక్షతన కలెక్టర్ ఛాంబర్లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ బాలికల విద్యను ప్రోత్సహిస్తూ పటిష్టం చేయాల్సిన అవసరం ఉందన్నారు. సమాజంలో బాలబాలికలు సమానమని, బాలికలు అన్ని రంగాల్లో ఉన్నత స్థానాన్ని అధిరోహించాలని ఆకాంక్షించారు. బాలికలు అన్నివేళలా అప్రమత్తంగా ఉండాలని, వారు లక్ష్యాన్ని నిర్దేశించుకుని సాధన కొరకు కృషి చేయాలని, అధికారులు అంతా బాలికల అభ్యున్నతికి తోడ్పాటు అందించాలని సూచించారు. కౌమార దశలో ఉన్న ఆడపిల్లలకు సరైన దిశా నిర్దేశం చేస్తూ భావితరాలు భావి భారత పౌరులుగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని ఆదేశించారు. ఆడపిల్లలపై ఇంకా కొన్ని చోట్లజరిగే అఘాయిత్యాలు, భ్రూణ హత్యలు, పిండనిర్ధారణ పరీక్షలను పూర్తిస్థాయిలో నిర్మూలించుటకు సమాజంలో అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లాలో బాల్యవివాహాలు, బాలల అక్రమ రవాణా, భిక్షాటన, అత్యాచా రాలు, బాల కార్మిక నిర్మూలన, వేధింపులు, అక్రమ దత్తత నిర్మూలించి బాలికల అభివృద్ధికి సమిష్టిగా కృషి చేయాలన్నారు.

కేజీబీవీ విద్యార్థులతో..:

అనంతరం చౌడారంలోని కేజీబీవీ విద్యార్థులతో జాతీయ బాలిక దినోత్సవ వేడుకల కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి జయంతి మాట్లాడుతూ సమాజంలో బాలికలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి, బాలల హక్కులు, వారి రక్షణకు ఉన్న చట్టాల గురించి, బాల్యవివాహాలు, బాలల అక్రమ రవాణా బాలలపై లైంగిక వేధింపులు, బాలల అభివృద్ధికి ఆపద సమయంలో వేధింపులు ఉంటే 1098కు ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ అధికారి రవికాంత్, గర్ల్ చైల్డ్ డెవలప్మెంట్ ఆఫీసర్ గౌసియా బేగం, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్ పర్సన్ ఉప్పలయ్య, చౌడారం సర్పంచ్ రాజయ్య, ఎంపీపీ కళింగరాజు, చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ స్వప్న, సోషల్ వర్కర్ ప్రణయ్, ఎసిడిపిఓ విజయలక్ష్మి, చైల్డ్ కౌన్సిలర్ పద్మావతి, ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ భేటీ బచావో-బేటి పడావో పోస్టర్ను ఆవిష్కరించారు.



విద్యతోనే సమాజిక చైతన్యం : కలెక్టర్ శశాంక

మహబూబాబాద్ : సమాజంలో సమస్యలను దిగమించేందుకు విద్య ఒక్కటే మార్గమని ఎన్ని ఆటంకాలు ఎదురైనా విద్యలో రాణించాలని జిల్లా కలెక్టర్ శశాంక కోరారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ధర్మన్న కాలనీలో ఉన్న కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జాతీయ బాలికల దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కేక్ను కట్ చేసి బాలికలకు జాతీయ బాలికల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ చిన్నారులకు కేకును తినిపించారు.



ఈ సందర్భంగా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఆనాటి నుండి మహిళలు అసమానతలను ఎదుర్కొంటూనే ఉన్నారని, సమస్యలు ఎన్ని ఉన్నా సమాజంలో రాణించాలంటే విద్య ఒక్కటే మార్గం అన్నారు. గతంలో కన్నా ప్రస్తుత కాలంలో కొంత మార్పు కనిపిస్తున్నదని ఏది ఏమైనా అసమానత అలాగే ఉందన్నారు దీనిపై ఉద్యమిస్తేనే తప్ప దీన్ని అణచి వేయటం సాధ్యపడదు అన్నారు.విద్యతో పాటు బాలికలకు అత్యంత ప్రధానమైనది ఆరోగ్యంగా పేర్కొన్నారు. మహిళలు ఆత్మ రక్షణకు కరాటే విద్య కూడా తోడ్పాటు అందిస్తుందని మహిళలమన్న ఆత్మ నూన్యత భావాన్ని విడనాడి పురోగమించాలన్నారు పోరాటంతోనే విజయం సాధ్యమని ప్రతి మహిళ ప్రశ్నించే స్థాయికి ఎదిగేందుకు టెక్నాలజీని వినియోగించుకోవాలన్నారు మారుమూల ప్రాంతాల్లో జన్మించిన మాలోతు పూర్ణ ఎవరెస్టు శిఖరాన్ని అధిరోహించి ఘన కీర్తిని సాధించింది అన్నారు.బాలల పరిరక్షణ కమిటీ చైర్మన్ నాగవాణి మాట్లాడుతూ తాను కూడా బాల్య వివాహం సమస్యను ఎదుర్కొన్నట్లు తెలియజేశారు. భర్త సహకారంతో డాక్టరేట్ సాధించాను అన్నారు. మనం తలుచుకుంటే సాధించలేనిది ఏదీ ఉండదని, విద్యతోపాటు పట్టుదల క్రమశిక్షణ వంటి లక్ష్యాలతో అనుకున్నది సాధించగలుగుతామన్నారు.

జిల్లా పరిషత్ సీఈవో రమాదేవి మాట్లాడుతూ సమాజంలో సగభాగంగా అన్ని రంగాలలో కొనసాగుతూ మహిళలు తమ హక్కుల కోసం నిరంతరం కృషి చేయాలన్నారు ఉన్నత విద్యానభ్యసిస్తూ మార్గ నిర్దేశం చేసుకోవాలన్నారు. వేడుకలలో చిన్నారులు మహిళల అణిచివేతలపై ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు బాలికలను ఆకట్టుకున్నాయి. కేజీబీవీ విద్యాలయం నుండి ఉన్నత స్థానానికి ఎదిగి ఆదర్శంగా నిలుస్తున్న విద్యుత్ శాఖ సిబ్బందిని, శిక్షణ పొందుతున్న ఎయిర్ హెూస్టెస్లను కలెక్టర్ శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.

అనంతరం జాతీయ బాలికల దినోత్సవం పురస్కరించుకొని నిర్వహించిన వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతి ప్రధానోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని నర్మద, మునిసిపల్ కమిషనర్ ప్రసన్న రాణి, జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ భవాని తదితరులు పాల్గొన్నారు.



కేసీఆర్ పథకాలు దేశానికే ఆదర్శం : ఎమ్మెల్యే ముత్తిరెడ్డి

నవతెలంగాణ-నర్మెట్ట

కెసిఆర్ పథకాలు దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి అన్నారు. నర్మెట్ట మండల కేంద్రంలోని గ్రామపంచాయతీలో సర్పంచ్ ఆమెడపు కమలాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు పరీక్షా కేంద్రాన్ని జనగామ నియోజకవర్గ శాసనసభ్యులు ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి సందర్శించి, కంటి పరీక్షకు విచ్చేసిన వారిని ఆప్యాయంగా పలుకరించారు. ఎమ్మెల్యే ముత్తిరెడ్డి మాట్లాడుతూ మేము చెప్పడం కాదు ప్రజలే కెసిఆర్ ఈ తెలంగాణ రాష్ట్రంలోని వారి కొరకు ఏం చేస్తున్నారో చెప్తున్నారని అన్నారు. తెలంగాణలో ప్రజల శ్రేయస్సుకై, ప్రజల ఆరోగ్య అభివృద్ధికై తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ ఇలాంటి అద్భుతమైన కార్యక్రమాలను చేపట్టడం ఎంతో గర్వకారణం అని, ఇలాంటి కార్యక్రమాలు ఏ ప్రభుత్వాలు చేపట్టలేదని, రాష్ట్రంలోనే కాదు దేశస్థాయిలో దేశ ప్రజలందరికీ ప్రాతినిధ్యం వహించాలని ప్రజలు కొరుకుంటున్నారని తెలిపారు. ఒక్క స్థానిక నర్మెట్ట కేంద్రంలోనే 4రోజుల్లో దాదాపు 456 మంది పరీక్షలు చేసుకున్నారని అన్నారు. రాష్ట్రం మొత్తంలో ఇప్పటికే 10 లక్షల అద్దాలను పరీక్ష కేంద్రాలకు పంపారాని, ఈ యొక్క కంటి వెలుగు కార్యక్రమం యొక్క ప్రధాన లక్ష్యం తెలంగాణలోని అంధత్వానికి గురైన అన్ని ప్రాంతాల ప్రజలకు అత్యున్నత నాణ్యత కలిగిన వైద్యం ఎలాంటి ఖర్చు లేకుండా అందుబాటులోనికి తేవడమే అని తెలిపారు .ఇలాంటి కార్యక్రమాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తేజావత్ గోవర్ధన్ నాయక్, జడ్పీ కో-ఆప్షన్ సభ్యులు ఎం.డి గౌస్, ఎంపిడిఓ ఖాజా మొయినుద్దీన్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు చింతకింది సురేష్ , పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు నక్కల రవి, ఎంపీటీసీ ముక్కెర యాదమ్మ-రామస్వామి,పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కంతి రాజలింగం, మాజీ మండల అధ్యక్షులు నీరటి సుధాకర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు ఎల్లబోయిన నరేష్, వార్డు సభ్యులు ముక్కెర మహేందర్, పొన్నం బాలకృష్ణ, పార్టీ సీనియర్ బెడదం సుధాకర్, శనిగరం నరేష్, సిరిగిరి నర్సయ్య, వైద్యాధికారులు, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, అంగన్వాడీలు, మహిళ సంఘాలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

భూ పంపిణీతోనే పేదరిక నిర్మూలన సాధ్యం

కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్కైలాబ్ బాబు



నవతెలంగాణ-లింగాలఘనపురం

దేశంలో 75 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో పరిష్కారం కానటువంటి పేదల సమస్యలు భూ సమస్యకు పరిష్కరించడం భూ పంపిణీ ద్వారా మాత్రమే పరిష్కారం అవుతుందని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ.స్కైలాబ్ బాబు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని దీప్తి ఫంక్షన్ హాల్లో వ్యవసాయ కార్మిక సంఘం, కెవిపిఎస్ సంఘాల జిల్లా కమిటీల ఆధ్వర్యంలో జరిగిన జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగతుల్లో ముఖ్యఅతిథిగా పాల్గొని శాస్త్రీయ ఆలోచన-కమ్యూనిస్టుల ప్రాధాన్యత అంశాన్ని బోధించారు. ఈ సందర్భంగా స్కై లాబ్ బాబు మాట్లాడుతూ ప్రజలు పోరాటాల్లోకి వస్తేనే పాలకవర్గాలు తల ఒగ్గుతాయని, చరిత్ర అదే చెబుతున్నదని అన్నారు. స్వతంత్రం తర్వాత ప్రజలు చేసిన పోరాటాల వల్లనే భూసంస్కరణ చట్టం వచ్చిందని, ఉపాధి హామీ చట్టం, సమాచార హక్కు చట్టం అటవీ హక్కుల చట్టం, అంటరాని తనం నిరోధపు చట్టం, వంటివి వచ్చాయని అన్నారు. ఇవన్నీ పాలకులు వారి దయాదాక్షిన్యాలతో తెచ్చినవి కావని అన్నారు. అయితే ఎన్ని సంక్షేమ పథకాలు తెచ్చిన ఇంకా ప్రజల మౌలిక సమస్యలు పరిష్కారం కాకపోవడానికి కారణం వారు తెచ్చిన సంక్షేమ పథకాలన్నీ పైపై పూతలు కావడమే అన్నారు.శాశ్వత పరిష్కారం భూ పంపిణీ చేయడం మాత్రమేనని అన్నారు. అందుకోసం పేదలంతా ఐక్యంగా, పట్టుదలతో పోరాటం చేయాలి తప్ప మరొక మార్గం లేదని అన్నారు. భూ పంపిణీ చేసేదాకా పాలకులను వదిలిపెట్టేది లేదని హెచ్చరించారు. ఈ శిక్షణా తరగతులకు సింగారం రమేష్ ప్రిన్సిపల్గా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎదునూరి వెంకటరాజం, సాంబరాజు యాదగిరి, బొట్ల శేఖర్, తోటి దేవదానం, పల్లెర్ల లలిత, రోడ్డు కర్ణాకర్, గోసంగి శంకరయ్య, ఎల్ రమేష్, గద్దం రేణుక, మునుగొండ రేణుక, పుల్ల రాజేశ్వరి, చిరంజీవి, సందీపు, ప్రణయ్, శ్రీను, యాకయ్య, సురేష్, సరిత తదితరులతో పాటు జిల్లాలోని వివిధ మండలాలు గ్రామాల నుండి వచ్చిన ప్రజా సంఘాల కార్యకర్తలు సుమారు 500 మంది పాల్గొన్నారు.

ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడుగా అశోక్

నవతెలంగాణ-లింగాలఘనపురం



మండలంలోని చీటూరు గ్రామానికి చెందిన అశోక్ నుభారతీయ జనతా పార్టీ జనగామ జిల్లా ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులుగా పసుల అశోక్ మంగళవారం నియమించారు. రాష్ట్ర అధ్యక్షులు కొప్పు భాషా, జిల్లా అధ్యక్షులు ఆరుట్ల దశమంత రెడ్డి, కార్యవర్గ సభ్యులు ఉడుగుల రమేష్, కౌన్సిలర్ ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు బొట్ల శీను నాపై నమ్మకంఉంచి నాకు ఈబాధ్యత ఇప్పించినందుకు వారికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ ఈ అవకాశాన్ని పార్టీ బలోపేతం కోసం అన్ని వేళల పని చేస్తానని అన్నారు.



బాలికల ఆత్మరక్షణ కోసమే కరాటే

నవతెలంగాణ-లింగాలఘనపురం

సమాజంలో మహిళల, బాలికలు, యువతులపై జరుగుతున్న అఘాయిత్యాలు, అరాచకాలపై ఆత్మరక్షణ కోసమే కరాటే శిక్షణ అవసరమని స్పెషల్ ఆఫీసర్ అన్నపూర్ణ అన్నారు. మంగళవారం మండలంలోని బండ్ల గూడెం ప్రభుత్వ పాఠశాలల్లో చదివే బాలికలకు ఆత్మరక్షణ కోసం రాణీ లక్ష్మీబాయి ఆత్మరక్ష ప్రశిక్షణ్ పేరిట కరాటే శిక్షణ ఇవ్వాలని ప్రభుత్వం సంకల్పించడంతో లింగాల ఘనపురం మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో జిల్లా కలెక్టర్ శివలింగయ్య, జిసిడిఓ గౌసియా బేగం ఆదేశాల మేరకు స్పెషల్ ఆఫీసర్ అన్నపూర్ణ పర్యవేక్షణలో మాస్టర్ సంతోష్ కుమార్ కారాటే శిక్షణ తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ అన్నపూర్ణ మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళలపై జరుగుతున్న దాడులను ఎదుర్కునేందుకు, బాలికలు చదువుతో పాటు ఆత్మరక్షణ విద్యాలో కూడా రాణించాలని, నెల రోజుల పాటు జరిగే ఈ కరాటే శిక్షణ తరగతులను సద్వినియోగం చేయాలని అన్నారు. వీటితోపాటు మండలంలోని నెల్లుట్ల, లింగాల ఘనపురం జిల్లా ప్రజా పరిషత్ సెకండరీ పాటశాలలలో కూడా ఈ కార్యక్రమాన్ని విక్టరీ షోటోకాన్ మాస్టర్ ఓరుగంటి సంతోష్ కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నెల్లుట్ల, లింగాల ఘనపురం పాటశాలల ఉపాధ్యాయులు శ్రీనివాస్,అరుందతి,పద్మ తదితరులు పాల్గొన్నారు.

మహిళా సాధికారతే ప్రభుత్వ సంకల్పం : మంత్రి ఎర్రబెల్లి



నవతెలంగాణ-కొడకండ్ల

మహిళా సాధికారతే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సంకల్పమని పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని డిఆర్డిఏ ప్రాజెక్టు ద్వారా అందిస్తున్న ఉచిత కుట్టు మిషన్లను శ్రీ వెంకటేశ్వర సమాఖ్య కార్యాలయం ఆవరణలో మహిళలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఉద్దేశించి మాట్లాడుతూ కుట్టు మిషన్లను మహిళా సోదరీమణులు సద్వినియోగం చేసుకొని వాళ్ళ ఆర్థిక పరిస్థితిని మెరుగుపరుచుకోవాలన్నారు. మహిళలు అభివృద్ధి చెందినప్పుడే ఆ కుటుంబం అన్ని రంగాల్లో పురోగతి సాధిస్తుందని మహిళలు మరింత ముందుకు వెళ్లాలని సంకల్పంతోనే ప్రభుత్వం ఉచిత కుట్టు మిషన్లు పంపిన కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. అనంతరం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ప్రజలకు మంచిగా పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కండ్లద్దాలతో పాటు కంటి పరీక్షలు సకాలంలో చేసేలా కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ డిసిసిబి వైస్ చైర్మన్ వెంకటేశ్వర్ రెడ్డి, ఎంపీపీ జ్యోతి ఎంపీటీసీ విజయలక్ష్మి, స్థానిక సర్పంచ్ మధుసూదన్, మండల పార్టీ అధ్యక్షుడు రామోజీ, మార్కెట్ కమిటీ చైర్మన్ రాము రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ వెంకటేశ్వరరావు, డిఆర్డిఏ అధికారులు, టిఆర్ఎస్ పార్టీ సర్పంచులు, ఎంపీటీసీలు, ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

శ్రీనన్న ఆశయాలను కొనసాగిస్తాం

సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు కట్టెబోయిన శ్రీనివాస్



నవతెలంగాణ-బయ్యారం

సీపీఐ సీనియర్ నాయకులు మండా శ్రీనివాస్ 8వ వర్ధంతి సందర్భంగా మంగళవారం మండలంలోని జగ్గుతండా గ్రామంలో ఆయన స్థూపానికి సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కట్టెబోయిన శ్రీనివాస్ పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ మాట్లాడుతూ సిపిఐ పార్టీ బలోపేతం కోసం మండా శ్రీనన్న త్యాగం మరువలేనిదని అన్నారు. నాటి ఉద్యమంలో కీలక పాత్ర పోషించారని అన్నారు. అయన కలలు కన్న సమసమాజ స్థాపన కోసం ముందుండి పోరాటం చేసినప్పుడే ఆయనకు మనమిచ్చే ఘన నివాళి అని అన్నారు. ఆయన ఆశయం సాధన కోసం భారత కమ్యూనిస్ట్ పార్టీ చేసే ప్రతీ పోరాటంలో పాల్గొనాలని కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. ఈకార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి సారిక శ్రీనివాస్, మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు నాదెండ్ల పద్మ, గంగరబోయిన రాజు, కలింగ రెడ్డి, మందనపు రాజు, బానోత్ బిచ్చా, వీరమల్లు, స్వామి, తోకుల వీరన్న, మండా రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలి

సగర భవన నిర్మాణ కార్మిక సంఘం నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-తొర్రూరు



భవన నిర్మాణ రంగాన్ని నమ్ముకున్న భగీరధుని వారసులైన సగర కులస్తులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని ఆ సంఘం అధ్యక్షులు రమేష్ అన్నారు.మంగళవారం డివిజన్ కేంద్రంలోని భవన నిర్మాణ సంఘం కార్యాలయంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. సంఘ నూతన అధ్యక్షుడిగా బైస రమేష్, ప్రధాన కార్యదర్శిగా మార్క రుద్రయ్య ఉపాధ్యక్షులుగా సోమ హరిప్రసాద్, సహాయ కార్యదర్శిగా వేముల మురళి, కోశాధికారిగా మార్క సాంబయ్య ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు బైస రమేష్ మాట్లాడారు.భవన నిర్మాణ కార్మికులుగా, సెంట్రింగ్ కార్మికులుగా పని చేస్తున్న సగర కులస్తులు పేదరికంలో మగ్గుతున్నారని తెలిపారు.వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించేందుకు సీఎం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. భావన నిర్మాణ కార్మికులకు ప్రమాద బీమా పొందేందుకు కార్మిక శాఖ కార్యాలయంలో పేరు నమోదు చేసుకోవాలని కోరారు. కార్మికుడిగా పేరు నమోదై ఉండి పని ప్రదేశంలో ప్రమాదవశాత్తు చనిపోతే రూ. 6.30 లక్షలు, శాశ్వత అంగవైకల్యం సంభవిస్తే రూ.4 లక్షల బీమా అందుతుందని తెలిపారు. సాధారణ మరణానికి రూ. 1.30 లక్షలు, ఇక 50 శాతం అంగవైకల్యం కలిగితే రూ.4 లక్షల చొప్పున పరిహారం అందుతుందన్నారు. గాయాలపాలై దవాఖానలో చేరితే చికిత్సకు ఆర్థిక సాయం అందుతుందన్నారు. ప్రతి కార్మికుడు కార్మిక శాఖలో పేరు నమోదు చేసుకోవాలని కోరారు.భవన కార్మికులకు తొర్రూరు డివిజన్ కేంద్రంలో ఎకరా స్థలం కేటాయించి భవనం నిర్మించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో హరి ప్రసాద్, మురళి, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ముత్తిరెడ్డి ఇంటి ముట్టడి

బహిరంగ క్షమాపణకు డిమాండ్



నవతెలంగాణ-జనగామకలెక్టరేట్

కాంగ్రెస్ పార్టీ నాయకులను, కార్యకర్తలను సంస్కారహీనమైన భాషలో స్థానిక ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి దూషించారని ఆరోపిస్తూ బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ మంగళవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పలువురు ఆయన ఇంటిని ముట్టడించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఓబిసి సెల్ జిల్లా అధ్యక్షులు లోక్కుంట్ల ప్రవీణ్, జనగామ మండల పార్టీ అధ్యక్షులు కొన్నె మహేందర్ రెడ్డి తదితరులు మాట్లాడుతూ ఒక ప్రజా ప్రతినిధిగా ఉంటూ నోటిని అదుపులో పెట్టుకోకుండా ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి ప్రతిపక్ష నాయకులను బండ బూతులు తిట్టినందుకు క్షమాపణ చెప్పాలన్నారు. నియోజకవర్గ అభివృద్ధి ఏమాత్రం పట్టించుకోకుండా శాసనసభ్యులు భూకబ్జాలు, సెటిల్మెంట్లు చేస్తున్నారని ఆరోపించారు.స్థానికుడు కాకపోయినప్పటికిని ప్రజలు ఆయనను ఎమ్మెల్యే చేశారని, అటువంటి ప్రజల కోసం కష్టపడాల్సింది పోయి వారినే పీడించుగా తింటున్నారని ఎద్దేవా చేశారు. జనగామలో జరిగిన అభివృద్ధి అంతా కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడే జరిగిందని, ఎమ్మెల్యే ముత్తిరెడ్డి తన తప్పును సరిదిద్దుకొని వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని, లేని పక్షంలో పోరాటాన్ని తీవ్రతరం తీస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ సెల్ స్టేట్ జాయింట్ సెక్రటరీ కర్రే రాజశేఖర్, పెంబర్తి గ్రామ పార్టీ అధ్యక్షులు ఒంద్రు సిద్దులు, మండల పార్టీ ఉపాధ్యక్షులు సర్వార్, శీలం కొండల్రెడ్డి, మండల బీసీ సెల్ అధ్యక్షులు నాగరాజు, మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి యాసిన్, మండల యూత్ కాంగ్రెస్ నాయకులు బాల్న నరేష్ గౌడ్, యూత్ నాయకులు నాగేందర్, బత్తిరని నిఖిల్, బసవరాజు, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆకేరువాగు బ్రిడ్జి, బీటీ రోడ్డు నిర్మాణం కొరకు బృందం పర్యటన

ఎర్రబెల్లి గూడెం గ్రామ సర్పంచ్ బొమ్మెర అశోక్ గౌడ్

నవతెలంగాణ-నెల్లికుదురు

ఎర్రబెల్లిగూడెం నుండి గుర్తూరుకు బీటీ రోడ్డు, ఆకేరు వాగు బ్రిడ్జి కొలతలు కొలవడం కోసం సంబంధిత అధికారులు సందర్శించి పరిశీలిస్తున్నట్లు ఆ గ్రామ సర్పంచ్ బొమ్మెర అశోక్ గౌడ్ మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రిడ్జి, బీటీ రోడ్డు నిర్మాణంకు సహకరించిన పంచాయతీ రాజ్ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు, మహబూబాబాద్ ఎమ్మెల్యే శంకర్నాయక్కు కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాతే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని, అది కేసిఆర్ నాయకత్వంలోనే సాధ్యపడుతుందన్నారు. మహబూబాబాద్ నియోజకవర్గం అభివృద్ధి లక్ష్యంగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్రావు సహకారంతో పూర్తి స్థాయిలో ఈ గ్రామ అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు. గత పాలకులు అభివృద్ధిని పట్టించుకున్న పాపాన పోలేదన్నారు.ఈ కార్యక్రమంలో బీఆరెస్ నాయకులు డాక్టర్ పొనుగోటి సోమేశ్వర్ రావు, అధికారులు ప్రసన్న కుమార్, ఏఇ, మాజీ ఎంపిటిస్ బొమ్మెరా సుజాత ఎల్లగౌడ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గుండెబోయిన బాలకృష్ణ, మంద శ్రీను, గుమడావెల్లి మనోహర్, సముద్రాల వెంకన్న, శ్రీరాముల ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.





నష్టపరిహారం ఇవ్వాలి : సీపీఎం

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ పట్టణంలో పత్తిపాక రహదారిలో ఐఎంఏ హాల్ నుంచి రజాల్పేట వరకు నిర్మిస్తున్న రోడ్డు వెడల్పు కార్యక్రమంలో కూల్చేసిన గృహాలకు పరిహారం ఇవ్వాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సమ్మెట రాజమౌళి డిమాండ్ చేశారు. మంగళవారం సిపిఎం పత్తిపాక శాఖల ఆధ్వర్యంలో సిపిఎం బృందం రోడ్డు వెడల్పులో ఇండ్లు కోల్పోయిన ప్రజలను కలిసి మనోధైర్యం చెబుతూ సానుభూతిని తెలియజేస్తూ కూల్చిన ఇండ్లను సందర్శించారు. ఈ సందర్భంగా సమ్మెట రాజమౌళి మాట్లాడుతూ సిపిఎం పార్టీ ఎప్పుడు అభివృద్ధికి ఆటంకం కాదన్నారు. అదేవిధంగా 40, 50 సంవత్సరాల నుండి పేదలు ఇండ్లునిర్మించుకొని చిన్న చిన్న పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారన్నారు. అకస్మాత్తుగా ఇండ్లు రోడ్డు వెడల్పులో పోవడంతో పేదలు రోడ్డున పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే నష్ట పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ఇల్లు కట్టుకోవడానికి మూడులక్షల రూపాయలు ఇస్తానన్న హామీని నష్టపోయిన వీరికిఈ స్కీం ద్వారా వర్తింపజేయాలని కోరారు. ఇండ్లను కోల్పోయిన వారందరికీ ఇల్లు కట్టుకోవడానికి పర్మిషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా రోడ్డు పనులను వెంటనే ప్రారంభించి పనులను వేగవంతం చేయాలని కోరారు. లేని ఎడల ఇండ్లు కోల్పోయిన అందరిని సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో శాఖ కార్యదర్శిలు ఎర్ర శ్రీనివాస్, పులుగుజు వెంకన్న, అల్వాల ఆనంద్, మందుల మహేందర్, బాణాల రేణుక, ఇల్లటూరి లాలయ్య, అజ్మీర బాబు, కర్ణకంటి రాజు, వేల్పుగొండ నరసింహారావు పాల్గొన్నారు.

పాఠశాలకు రోడ్డు సౌకర్యం కల్పించాలి : కేవీపీఎస్

నవతెలంగాణ-నరసింహులపేట



మండలంలోని బాసు తండ గ్రామపంచాయతీ పరిధి మంగలి తండా ప్రభుత్వ పాఠశాలకు రోడ్డు సౌకర్యం కల్పించాలని కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి మందుల యాకూబ్ అన్నారు. మంగళవారం మండలంలోని బాసు గ్రామపంచాయతీ మంగలి తండాలో విద్యార్థులతో కలిసి రోడ్డుపై బైఠాయించి ధర్నా చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. పాఠశాల రోడ్డు నిర్మించాలని విద్యార్థులతో సహా వారి తల్లిదండ్రులు అధికారులకు, విన్నవించుకున్న వారిని పట్టించుకోవడంలేదని ఆయన అధికారులపై మండిపడ్డారు. తక్షణమే ఈపాఠశాలకు రోడ్డు సౌకర్యం కల్పించాలన్నారు. అధికారులు, పాలకులు మంగలి తండా ప్రజలపై ఎందుకింత చిన్నచూపు చూపుతున్నారని, దీనికి కారకులు ఎవరో తెలపాలన్నారు. తక్షణమే సంబంధిత అధికారులు విద్యార్థులు పాఠశాలకు వెళ్లడానికి రోడ్డు నిర్మించకపోతే భవిష్యత్తు కార్యచరణ ప్రకటించి పాఠశాల విద్యార్థులతోటి ధర్నాలు, రాస్తారోకోలు చేయడానికి వెనుకాడబోమని ఆయన హెచ్చరించారు.

పండిట్, పీఈటీలను అప్ గ్రేడేషన్ చేయాలి

టీఎస్ ఆర్యూపీపీ జిల్లా అధ్యక్షులు శంకర్

నవతెలంగాణ-జఫర్గడ్



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు పండిట్, పీఈటీలకు ఇచ్చిన హామీని అమలు చేయాలని, అప్ గ్రేడేషన్ చేయాలని టీఎస్ ఆర్యుపిపి జిల్లా అధ్యక్షులుములుకనూరి శంకర్ పేర్కొన్నారు. పండిత్, పీఈటీల జాక్ తెలుపు మేరకు మండలంలోని కూనూర్ గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో మంగళవారం మధ్యాహ్న భోజన సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలపడం జరిగింది. వారు మాట్లాడుతూ ఈసారి జరగబోయే బదిలీలలో ప్రమోషన్లలో పండిత పిఈటీలకు అప్ గ్రేడేషన్ లేకపోవడంతో నిరసన తెలిపినట్లు తెలియజేశారు. మాట్లాడుతూ 2017 ప్రపంచ తెలుగు మహాసభలో గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ పండిత, పీఈటీలకు అప్ గ్రేడేషన్ చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఐదు సంవత్సరాలు గడిచినా కూడా ఆ హామీ నెరవేరకపోవడమే కాకుండా ఇప్పుడు జరగబోయే టీచర్ల బదిలీలు ప్రమోషన్లలో కోర్టులో కేసు ఉందని నేపంతో పండిత, పీఈటీలను ఈ షెడ్యూల్లో అవకాశం లేకుండా చేశారు. కోర్టులో ఉన్న కేసును వేకేట్ చేయించి ప్రస్తుతం జరుగుతున్న బదిలీల ప్రమోషన్లోనే పండితులకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పిఈటి మారపాక యాదగిరి, కరుణ శ్రీ, ఉమా మహేశ్వరి పాల్గొన్నారు.

మెడికల్ షాపుల అక్రమ దందాను నిలిపి వేయాలి



నవతెలంగాణ-కొత్తగూడ

మెడికల్ షాపుల అక్రమ దందాను నిలిపివే యాలని ఆదివాసీ సంఘాల సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ కుంజ నర్సింగరావు డిమాండ్ చేశారు. మంగళవారం కొత్తగూడ గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో ఆ సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలో ఎలాంటి అర్హతలు లేని కొందరు వ్యక్తులు అక్రమ సంపాదనే లక్ష్యంగా మెడికల్ షాపులు ఏర్పాటు చేసుకుని నాసిరకమైన మందులు అధిక ధరలకు అమ్ముకుంటూ సొమ్ము చేసుకుంటున్నారని ఆరో పించారు. ఏజెన్సీ ప్రాంతంలో అమాయక ప్రజల అవసరాలను ఆసరాగా చేసుకుని ఇంత తతంగం నడిపిస్తుంటే డ్రగ్స్ కంట్రోల్ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో వివరించాలన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి అర్హతలు లేని మెడికల్ షాప్లను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సిద్దబోయిన జీవన్, లక్ష్మీనారాయణ, సందీప్, వజ్జ రవి తదితరులు పాల్గొన్నారు.

గొల్ల కురుమలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలి

నవతెలంగాణ-కేసముద్రంరూరల్



గొల్ల కురుమలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని కేసముద్రం సబ్ ఇన్స్పెక్టర్ చిర్రా రమేష్ బాబు మంగళవారం కేసముద్రం మండల కేంద్రంలో గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో 2023 నూతన సంవత్సర జిల్లా క్యాలెండర్ను కేసముద్రం పోలీస్ స్టేషన్లో ఎస్సై రమేష్ బాబు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్సై రమేష్ బాబు మాట్లాడుతూ గొల్ల కురుమలు విద్య,రాజకీయ,ఆర్థిక రంగాలలో ముందంజలో ఉండాలని తమ పిల్లలను ఉన్నత చదువులు తల్లిదండ్రులు చదివించాలని, విద్యా ద్వారానే అభివృద్ధి సాధ్యమవుతుందని అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిఎంపిఎస్ మండల అధ్యక్షుడు కన్నెబోయిన రామకృష్ణ, మండల కార్యదర్శి తండా మహేష్, గౌరవ సలహాదారులు వెలగలబోయిన అనిల్, సహాయ కార్యదర్శి మధుకర్, శతకోటి నరేష్, ఆవుల సారయ్య, మేకల కొమరయ్య చిట్టే వెంకటేష్, గుండు చంద్రయ్య, బోల్ల కొమురయ్య, మేకల ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

మార్కండేయ జయంతి

నవతెలంగాణ-కేసముద్రంరూరల్

కేసముద్రం స్టేషన్ మార్కండేయ మందిరం నందు మంగళవారం మార్కండే జయంతి ఘనంగా జరుపుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం మండల అధ్యక్షుడు ఊరుగొండ శ్రీరాములు, మండల కోశాధికారి రుద్ర సురేందర్, గుల్లపల్లి రాజేష్, రాపాక వెంకటేశ్వర్లు, రాపోలు శ్రీనివాస్, అనుమాండ్ల సమ్మయ్య, సురేందర్, గుంటుక రాజేందర్, కుల పెద్దలు సామల నరసయ్య, ముల్క మురళి, బొద్దుల జనార్ధన్, కాముని రమేష్, బొద్దుల శ్రీరంగం, మిడతనపల్లి అంజయ్య మిడతనపల్లి ప్రకాష్, చిట్యాల వీరన్న, రాపోలు శంకరయ్య, సామల సజన్ పాల్గొన్నారు.

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక





ఉపేందర్ మృతి తీరనిలోటు : ఎర్రబెల్లి



నవతెలంగాణ-రాయపర్తి

పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ ముఖ్యకార్యకర్తగా వ్యవహరించే వ్యక్తి అకాల మరణం చెందడం బాధాకరం అని పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. రాయపర్తి పీఏసీఎస్ డైరెక్టర్ ఎదుల ఉపేందర్ అనారోగ్య సమస్యతో మృతి చెందగా విషయం తెలుసుకున్న మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మంగళవారం మృతుని స్వగ్రామమైన కిష్టాపురం వెళ్లి ఉపేందర్ భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తదుపరిమృతిని కుటుంబ సభ్యులను పరామర్శించి కష్టసుఖాల్లో అండగా ఉంటానని హామి ఇచ్చారు. వారితోపాటు ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, జడ్పీటీసీ రంగు కుమార్‌గౌడ్, జిల్లా నాయకులు బిల్లా సుధీర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నర్సింహనాయక్, సర్పంచ్ సంకినేని ఉప్పలమ్మ, ఎఎంసీ వైస్ ఛైర్మన్ గట్టు నరసింహ చార్యులు, మండల ప్రధాన కార్యదర్శి పూసమధు, కోఆప్షన్ మెంబర్ అష్రాఫ్ పాషాలు ఉన్నారు.

డీసీసీబీ ఛైర్మన్‌కు మాజీ జెడ్పీటీసీ పరామర్శ



నవతెలంగాణ-పర్వతగిరి

వరంగల్ డీసీసీబీ ఛైర్మన్ మార్నేని రవీందర్‌రావు కాలి గాయంతో విశ్రాంతి తీసుకుంటుండగా మంగళవారం పర్వతగిరి మాజీ జడ్పీటీసీ మేడిశెట్టి రాములు పరామర్శించించారు. ఈ కార్యక్రమంలో పర్వతగిరి సొసైటీ ఛైర్మన్ మనోజ్ కుమార్, నాయకులు జితేందర్‌రెడ్డి, గోనె సంపత్, మండలపార్టీ అధ్యక్షులు రంగు కుమార్, గోరుగుట్ట తండా సర్పంచ్ బానోత్ వెంకన్ననాయక్, జంగిలి యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం ఏర్పాటుకు స్థల పరిశీలన



నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని ఏనుగల్లులో ప్రతిమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి నెల 3,4 తేదీలలో నిర్వహించనున్న ఉచిత వైద్య శిబిరం స్థల ఏర్పాటుకు కరీంనగర్ మాజీ ఎంపీ,రాష్ట్రప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపెల్లి వినోద్ కుమార్, బోయినపెల్లి శ్రీనివాస్‌రావు సొంత గ్రామంలో ఏనుగల్లులో డాక్టర్ ప్రతీక్‌బాబు స్థానిక నాయకులతో కలిసి మంగళవారం స్థలపరిశీలన చేశారు. అనంతరం ప్రతీక్‌బాబు మాట్లాడుతూ ప్రధానంగా మహిళల్లో బ్రెస్ట్ క్యాన్సర్ (రొమ్ము క్యాన్సర్), మూత్రాశయ క్యాన్సర్ (ఎక్కువగా మహిళలు)కోసం నిర్వహించే ఉచిత వైద్య పరీక్షలు, ఉచిత మందులు ఇచ్చే కార్యక్రమంలో భాగంగా ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని బోయినపల్లి వినోద్ కుమార్ కుమారుడు డాక్టర్ ప్రతిక్ బాబు కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ బానోత్ సింగులాల్, బీఆర్ఎస్ నాయకులు టి.భాస్కర్‌రావు,యుగెందర్‌రావు, మండల యూత్ అధ్యక్షుడు గూడ నరేందర్ వర్మ,గ్రామ పార్టీ అధ్యక్షుడు మాసాని వెంకట్, నాయకులు పాల్గొన్నారు.

భాషా పండితులకు పదోన్నతులు కల్పించాలి

నవతెలంగాణ-ఆత్మకూర్

భాషా పండితులకు పదోన్నతులు కల్పించాలని రాష్ట్రీయ పండిత పరిషత్ హన్మకొండ జిల్లా అధ్యక్షులు జంజీరాల పూర్ణచంద్ర ప్రసాద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం పండిత జేఏసీ పిలుపుమేరకు జిల్లా అధ్యక్షులు పూర్ణచంద్ర ప్రసాద్,హిందీ పండితులు శ్రీనివాస్ మండలంలోని పెద్దాపూర్ జెడ్పీహెచ్ఎస్‌లో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలుపగా హెచ్ఎం కృష్ణకుమారి,ఉపాధ్యాయ బృందం మద్దతు తెలిపారు.అనంతరం పూర్ణచంద్ర ప్రసాద్ మాట్లాడుతూ భాష పండితుల పదోన్నతుల కల్పనకు గతంలోనే సీఎం కేసీఆర్ హామీఇచ్చి జీవో కూడా ఇచ్చారని న్యాయపరమైన సమస్యలను సాకుగా చూపి పదోన్నతులు కల్పించడం లేదన్నారు. ఇప్పుడు చేపట్టబోతున్న ఉపాధ్యాయుల పదోన్నతులలో భాషా పండితులకు కూడా పదోన్నతులు కల్పించేలా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ ప్రభుత్వాన్ని చేశారు.

చిరుధాన్యాల పంటలను పండించాలి

ననవతెలంగాణ-నల్లబెల్లి

అంతర్జాతీయ చిరుధాన్యాల దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని రాంపూర్ రైతు వేదికలో రైతులకు చిరుధాన్యాల పంటల ఉపయోగం గురించి మంగళవారం అవగాహన కార్యక్రమం గ్రామసర్పంచ్ చింతపట్ల సురేష్ అధ్యక్షతన నిర్వహించగా ఈ కార్యక్రమంలో నల్లబెల్లి మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ రైతు సోదరులు పరారున్న రోజులలో వరి మొక్కజొన్న మిరప పత్తి పంటలు కాకుండా చిరుధాన్యాల జొన్న, సజ్జలు, రాగులు, పప్పు దినుసులు ఇలాంటి పంటలు పండించాలని రైతులకు తెలిపారు. అనంతరం గ్రామంలో చిరుధాన్యాల పంటల ఉపయోగం గురించి ర్యాలీ నిర్వహించి ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో గోనెల నరహరి, పెరుమండ్ల బాబు, పోలేపల్లి నరసింహారెడ్డి, బచ్చు వెంకన్న, సంపత్, మహిళ రైతులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

సమాజ నిర్మాణంలో జర్నలిస్టుల పాత్ర కీలకం



నవతెలంగాణ-హసన్‌పర్తి

సమసమాజ నిర్మాణంలో జర్నలిస్టుల పాత్ర కీలకమని పద్మశాలి సేవా సంఘం అధ్యక్షుడు దీకొండ భిక్షపతి అన్నారు. మండల కేంద్రంలోని భక్త మార్కండేయ దేవాలయంలో గ్రేటర్ వరంగల్ ప్రెస్‌క్లబ్ ఈసీ మెంబర్ కందుకూరి సంజీవ్ సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో ప్రజలకు మెరుగైన వార్తలను అందించడంలో మండల విలేకరుల పాత్ర అభినందనీయమన్నారు. నిత్యం ఎన్నో ఒత్తిళ్ల మధ్య కత్తిమీద సాము వలె వార్తా సేకరణ చేస్తూ ప్రజా పక్షం నిలిచే జర్నలిస్టులు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా ఉంటారని అన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో పద్మశాలి సేవా సంఘం గౌరవ అధ్యక్షులు అనుమాండ్ల విద్యాసాగర్, మాజీఅధ్యక్షుడు సట్యారి సంతోష్‌కుమార్, పద్మశాలి సేవా సంఘం ప్రతినిధులు ఎలుగేటి వెంకటేశ్వర్లు, నల్ల గోపి, నల్ల కిరణ్, యుగందర్ పాల్గొన్నారు.

కేయూ మహిళా ఖో-ఖో జట్టు క్రీడాకారుల ఎంపిక

నవతెలంగాణ-హసన్‌పర్తి

జనవరి 24వ తేదీ నుంచి బెంగుళూర్‌లోని అలయన్స్ యూనివర్సిటీలో జరుగు ఖో-ఖో (మహిళా) పోటీల్లో పాల్గొను విశ్వవిద్యాలయ క్రీడాకారుల జట్టు వివరాలను కేయూ స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి డాక్టర్ టి.సవితాజ్యోత్స్న మంగళవారం ప్రకటించారు. ఈజట్టులో ములుగు మహర్షి డిగ్రీ కాలేజీ నుంచి జి.అఖిల, విశ్వవిద్యాలయ వ్యాయామ కళాశాల నుంచి కే.గౌరీ, ఎస్.శివలీల, ఆర్.భవాని, బి.ప్రవళ్లి, ములుగు టీటీడబ్ల్యుఆర్‌డీసీ (మహిళ) నుంచి ఇ.రక్షిత, టి.ప్రియాంక, కొత్తగూడెం టీటీడబ్ల్యుఆర్‌డీసీ (మహిళా) నుంచి కె.శిరీష, కె.శైలజ, టి.ప్రసున్న, మహబూబాబాద్ టీటీడబ్ల్యుఆర్‌డీసీ (మహిళ) నుంచి పి.శిరీష, ఖమ్మం విశ్వవిద్యాలయ వ్యాయామ కళాశాల నుంచి కె.మేఘన, హనుమకొండ కేడీసీ నుంచి టి.ఐశ్వర్య పింగిళి మహిళా డిగ్రీ కళాశాల నుంచి ఎస్.రమ్య, సత్తుపల్లి జేవీఆర్ డిగ్రీ కళాశాల నుంచిఎస్.చిలుకమ్మ ఎంపికైనట్లు తెలిపారు. వీరికి కొత్తగూడెం టీటీడబ్ల్యుఆర్‌డీసీ (మహిళ) వ్యాయామ అధ్యాపకురాలు డి.శ్వేతా జట్టు మేనేజర్‌గా, మణుగూరు టీటీడబ్ల్యుఆర్‌డీసీ (మహిళ) వ్యాయామ అధ్యాపకుండు ఎం.రాకేష్ కోచ్‌గా వ్యవహరిస్తారని కేయూ స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి డాక్టర్ టి.సవితాజ్యోత్స్న తెలిపారు.



మనఊరు-మనబడి పనులను త్వరగా పూర్తి చేయాలి



హనుమకొండ కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

నవతెలంగాణ-సుబేదారి

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మన ఊరు మన బడి పనులను త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు అధికారులకు ఆదేశించారు. మన ఊరు మన బడి పనుల అభివద్ధిపై కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు, అదనపు కలెక్టర్ సంధ్యా రాణితో కలసి కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో మంగళవారం ఇంజినీరింగ్, జిల్లా విద్యాశాఖ అధికారులతో మండలాల వారిగా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పనుల అభివృద్ధి, సాంకేతిక విషయాలపై తగిన సూచనలు ఇచ్చారు. ఆలస్యంపై అధికారులపై అసంతప్తి వ్యక్తం చేసారు. మండలాల వారిగ సంబంధిత అధికారులు సమన్వయంతో మోడల్ స్కూల్స్, ఉపాధి హామీ పనులను మండల స్పెషల్‌ఆఫీసర్లు సర్పంచులతో సమన్వయం చేసుకొని పనులు త్వరగా పూర్తి అయ్యేలా ప్రత్యేక శ్రద్ధవహించాలన్నారు. పెండింగ్ లో ఉన్న పనులన్నింటిని ఈనెల 30 వరకు పూర్తి చేసి, పూర్తి అయిన పనులకు వెంటనే బిల్స్‌పేమెంట్ చేయాలన్నారు. పనులు పూర్తి అయిన వెంటనే సంబంధిత పాఠశాల గదులలో పూర్తి స్థాయిలో శుభ్రం చేసి పెయింటింగ్ ను ప్రారంభించాలన్నారు. బుక్స్‌లో రికార్డ్ చేయని పనులకు వెంటనే రికార్డ్ చేసి ఎఫ్‌వోస్ జెనరేట్ చేయాల తెలిపారు. 28 మోడల్ స్కూల్స్ జనవరి 30 వరకు సిద్ధం చేయాలని ఆదేశించారు.

ఈ సమావేశంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ సంధ్యా రాణి, వివిధ మండలాల స్పెషల్ ఆఫీసర్లు, జిల్లా విద్యాశాఖ అధికారి మహమ్మద్ అబ్దుల్ హై ,కో-ఆర్డినేటర్ పి.శ్రీనివాస్, ఈఈలు,డీఈలు, ఏఈలు, మండల విద్యాశాఖ అధికారులు, ఎంఎన్వోలు తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగ యువతను పట్టించుకోని సీఎం కేసీఆర్ : జీఎస్సాఆర్



నవతెలంగాణ-శాయంపేట

తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే నిధులు, ఉద్యోగాలు వస్తాయని నిరుద్యోగులకు మాయ మాటలు చెప్పి, అధికారం చేపట్టాక ఉద్యోగ భర్తీలు చేపట్టక, నిరుద్యోగ యువతను పట్టించుకోవడంలేదని కాంగ్రెస్‌పార్టీ భూపాలపల్లి నియోజకవర్గ ఇంచార్జీ, టీపీసీసీ సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. మండల కేంద్రంలోని ఎస్వికేకే ఫంక్షన్ హాల్ లో మంగళవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన నిరుద్యోగ అభ్యర్థుల సదస్సు ఆ పార్టీ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి అధ్యక్షతన జరగగా ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని మాట్లాడారు. తెలంగాణ వస్తే ఇంటికో ఉద్యోగం ఇస్తామని చెప్పిన కేసీఆర్, అధికారంలోకి వచ్చిన తర్వాత కుటుంబ సభ్యులందరికీ రాజకీయఉద్యోగాలు ఇచ్చుకున్నారన్నారని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక తమకు ఉద్యోగాలు వస్తాయని యువకులు కన్న స్వప్నాలను కేసీఆర్ ప్రభుత్వం నీరుగార్చిందని మండిపడ్డారు. తెలంగాణలో నిరుద్యోగం పెరిగిందని, యువకుల ఆత్మహత్యలు ఆగాలన్న, ఉద్యోగాలు రావాలన్న కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. ఉద్యోగ నోటిఫికేషన్లు జారీ చేయడంతో నిరుపేద తల్లిదండ్రులు తమ పిల్లలను వేల రూపాయలు అప్పులుచేసి కోచింగ్ సెంటర్లకు ధారపోస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అల్లుళ్ళు వస్తే ఎక్క దుండాలో సీఎం కేసీఆర్ చెప్పాలని డిమాండ్ చేశారు. కెసిఆర్ నియంతత్వ పాలన చేస్తున్నాడని, రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చారని ఆరోపించారు. ఇప్పటివరకు అర్హులైన పేదలకు డబుల్ బెడ్‌రూము ఇండ్లు ఇవ్వలేదనితెలిపారు. ప్రజా సమస్యలు పరిష్కరించని ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి చేతకాని దద్దమ్మ అని విమర్శించారు. డబుల్ బెడ్‌రూము ఇండ్లు ఇవ్వకపోతే మార్చి 1న ఎమ్మెల్యే ఇల్లును ముట్టడిస్తామని హెచ్చరించారు. భూపాలపల్లి నియోజకవర్గ పరిధిలో సహజ వనరులను ఎమ్మె ల్యే రమణారెడ్డి యథేచ్ఛగా దోచుకుంటున్నారని ఆరోపించారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఎండగట్టాలని పిలుపునిచ్చారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో, భూపాలపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగురవేయడం ఖాయమని ధీమావ్యక్తం చేశారు. ఈ సదస్సులో మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి, నాయకులు చిందం రవి, దుబాసి కష్ణమూర్తి, మారేపల్లి రవీందర్, పత్తిపాక ఎంపిటిసి గజ్జి ఐలయ్య, చింతల భాస్కర్, హైదర్, రఫీ, మార్కండేయ, రవిపాల్, నిరుద్యోగులు పాల్గొన్నారు.

యూనివర్సిటీ కాంట్రాక్ట్ అధ్యాపకుల సమ్మెనోటీసు



నవతెలంగాణ-హసన్‌పర్తి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో ఉన్న 11 విశ్వ విద్యాలయాల్లో పనిచేస్తున్న యూనివర్సిటీ కాంట్రాక్ట్ అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ కేయూ కాంట్రాక్టు టీచర్స్ అసోసియేషన్ నాయకులు యూనివర్సిటీ వైస్ చాన్సలర్, రిజిస్ట్రార్‌లకు సమ్మె నోటీసులను అందజేశారు. ఈ సందర్భంగా వారుపలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. తెలంగాణ రాష్ట్రంలోని 11 విశ్వ విద్యాలయలలో పనిచేస్తున్న యూనివర్సిటీ కాంట్రాక్టు అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం అందరికీ 30 శాతం వేతనాలు పెంచినప్పటికీ ఈ రోజు వరకు కూడా యూనివర్సిటీలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకుల వేతనాలు పెంచలేదని, తక్షణమే వేతనాలు పెంచాలని, సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఫిబ్రవరి మొదటి వారం లోగా ఈ డిమాండ్లు పరిష్కరించాలని లేనియెడల కాకతీయ విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులందరూ సమ్మెకు దిగుతారని హెచ్చరించారు. ఈ సందర్భంగా సమ్మె నోటీసుల అందజేసిన వారిలో కాకతీయ యూనివర్సిటీస్ కాంట్రాక్ట్ టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ శ్రీధర్‌కుమార్ లోధ్, యూనివర్సిటీ కాంట్రాక్ట్ అధ్యాపకుల సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ సిహెచ్.రాజ్ కుమార్, సలహాదారులు డాక్టర్ గడ్డంకృష్ణ, డాక్టర్ ఓ.రవీందర్ డాక్టర్ మల్లేష్, డాక్టర్ మధుకర్‌రావు, డాక్టర్ సంగీత్ కుమార్, శశిధర్ తదితరులు పాల్గొన్నారు.

విధులపట్ల అలసత్వం వహిస్తే చర్యలు : డీపీఎం దయాకర్



నవతెలంగాణ-వర్ధన్నపేట

గ్రామ సంఘాల సహాయకులు విధుల పట్ల అలసత్వం ప్రదర్శిస్తే శాఖ పరమైన చర్యలు తప్పవని డిఆర్డిఏ డిపిఎం జిల్లా ప్రాజెక్టు మేనేజర్ మునిగాల దయాకర్ వివోఏలను హెచ్చరించారు. మంగళవారం వర్దన్నపేట మండల కేంద్రంలోని బందావన మండల మహిళా సమైక్య కార్యాలయంలో ఏపీఎం వేణు ఆధ్వర్యంలో గ్రామసంఘాల సహాయకులకు నెలసరి సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం మహిళా ఆర్థిక సామాజిక అభివద్ధి కోసం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న పథకాలను పై ప్రజలకు అవగాహన కల్పించుటలో నిర్లక్ష్యం తగదని అన్నారు. క్రమం తప్పని సమావేశాలు ఏర్పాటు చేసుకొని సమావేశంలోనే అకౌంటింగ్ యాప్ ద్వారా ఎప్పటికప్పుడు లావాదేవీలను నమోదు చేయాలని సూచించారు.

గ్రామైక్య సంఘాల ద్వారా అందించే సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకునేలా కృషి చేయాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో ఈ సమీక్షా సమావేశంలో ఏపిఎం వేణు సీసీలు గోలి కొమురయ్య రమేష్ అనిల్ స్వామి మండల సమైక్య ప్రతినిధులు వివిధ గ్రామాల ఆకుల స్రవంతి, రోజా, మమత, కత్తి స్రవంతి, సుభద్ర, పద్మ, జ్యోతి, అరుణ, లలిత, కొండేటి సుమన్, బిర్రు దయాకర్, రేవతి, రమాదేవి, కవిత తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మార్కండేయ జయంతి వేడుకలు



నవతెలంగాణ-వరంగల్

నగరంలోని 12 వ డివిజన్ మార్కండేయకాలనీలో అధ్యక్షులు బూర రమేష్ ఆధ్వర్యంలో మంగళవారం శ్రీ భక్త మార్కండేయ మహర్షి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు కావటి కవిత రాజు యాదవ్, బస్వరాజ్ కుమార్, బులియన్ మార్కెట్ అసోసియేషన్ అధ్యక్షులు గుండు శ్రీనివాస్, జిల్లా చేనేత నాయకులు కటకం విజయ్‌కుమార్, కాలనీవాసులు రుద్ర వీరభద్రయ్య, చిలుక శ్రీధర్, జగన్నాథం, కావటి రమేష్, బూర అరవింద్, అరుణ్, మామిడి సారయ్య తదితరులు పాల్గొన్నారు.

రెండో విడత దళితబంధు వెంటనే ఇవ్వాలి



నవతెలంగాణ-సుబేదారి

రెండో విడత దళిత బంధు వెంటనే ఇవ్వాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం కేవీపీఎస్ హనుమకొండ జిల్లా కార్యదర్శి మంద సంపత్ అన్నారు.కే వి పీఎస్ ఆధ్వర్యంలో మంగళవారం హనుమకొండ కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మంద సంపత్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన దళిత బంధు పథకం 2వ విడత పకడ్బందీగా అమలు చేయాలని కోరారు .హనుమకొండ జిల్లాలోని ప్రతి గ్రామం ,వరంగల్ మహానగరంలోని కార్పొరేషన్ డివిజన్లలో క్షేత్రస్థాయిలో భూమి,ఉపాదిలేని దళితులకు దళితబంధు పథకం అమలు చేసి ఆదుకోవాలన్నారు. 2022 సంవత్సరానికి దళిత బంధుకు కేటాయించిన రూ.17700 కోట్ల రూపాయలను తక్షణమే విడుదల చేయాలన్నారు. ప్రభుత్వం మొదట ప్రకటించిన 1500 కుటుంబాలకు దళిత బంధు ఇవ్వాలని, రాజకీయ జోక్యం లేకుండా అధికారుల ద్వారా అర్హులను పారదర్శకమైన ఎంపిక చేయాలని అన్నారు .జిల్లాలోని ప్రతి కుటుంబానికి దళిత బంధు ఇవ్వాలన్నారు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలో సూపర్ ఇండెన్ట్ కి కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం కమిటీ వినతి పత్రాన్ని అందించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఓరుగంటి సాంబయ్య, జిల్లా ఉపాధ్యక్షులు దూడపాక రాజేందర్, గడ్డం అశోక్, కనకం కావ్య శ్రీ, ముడుసు నారాయణ, జిల్లా సహాయ కార్యదర్శి దడబోయిన రాంబాబు, జిల్లా కమిటీ సభ్యులు హర్షం రామ్‌కి, మామిడి రమేష్, ఎనకందుల బాబురావు, బొట్ల సారంగం వందల మంది ప్రజలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైఎస్ఆర్‌టీపీని గ్రామ స్థాయిలో బలోపేతం చేయాలి

రాజకీయ కార్యాచరణ కమిటీ సభ్యులు గట్టు రామచందర్ రావు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

వైఎస్సార్‌టీపీని గ్రామస్థాయి నుంచి బలోపేతం చేయాలని ఆ పార్టీ రాజకీయ కార్యాచరణ కమిటీ సభ్యులు గట్టు రామచందర్ రావు పిలుపునిచ్చారు. మంగళవారం హన్మకొండ నయీమ్ నగర్‌లోని పార్టీ కార్యాలయంలో వరంగల్, హనుమకొండ జిల్లా అధ్యక్షుడు నాడేం శాంతి కూమార్ ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకుల విస్తృత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీకి ప్రత్యామ్నాయం వై.యస్.ఆర్ తెలంగాణ పార్టీ మాత్రమేనని అన్నారు రాష్ట్ర అధికార ప్రతినిధి పిట్ట రాం రెడ్డి మాట్లాడుతూ త్వరలో ఉమ్మడి వరంగల్ జిలాలో జరగనున్న వై.యస్ షర్మిల ప్రజా ప్రస్థానం పాదయాత్ర ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు రాష్ట్ర కార్యాచరణ సభ్యులు ఏపూరి సోమన్న, నీలం రమేష్, గడిపెల్లి కవిత మాట్లాడుతూ వై.యస్.ఆర్ తెలంగాణ పార్టీ కి దివంగత మహానేత డా. వై.యస్.ఆర్ పథకాలే పార్టీకి ప్రచార అస్త్రలని ప్రజా సమస్యలు పై నిత్యం పోరాడితేనే ప్రజల్లో పార్టీకి, నాయకుల కు గుర్తింపు ఉంటుంది అని తెలిపారు కార్యక్రమంలో బీరవెల్లి శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి చల్లా అమరేందర్ రెడ్డి, మారంరెడ్డి కౌటిల్ రెడ్డి, అప్పం కిషన్, రామసహాయం శ్రీనివాస్ రెడ్డి, అముదాలపల్లి మల్లేశం గౌడ్, సుమిత్ గుప్త, విల్సన్ రాబర్ట్,గౌరబోయిన సమ్మయ్య, గుగులోతు రాములు నాయక్, వెంకట్ రెడ్డి, స్వామి, వినోద్ కుమార్, నేమలిపూరి రఘు, మాడుగుల పద్మ, శోభ, తదితరులు పాల్గొన్నారు.



కరెంటు కోతలను నివారించాలి : సీపీఐ ఎంఎల్



నవతెలంగాణ-నల్లబెల్లి

మండలంలోని కొండాపూర్ గ్రామ పరిధిలోని మురళీనగర్‌లో మంగళ వారం ఏఐకేఎంఎస్, సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ ముఖ్య నాయకుల సమావేశం డివిజన్ నాయకుడు కామ్రేడ్ మాచర్ల శ్రీధర్ అధ్యక్షతన నిర్వహించగా ఈ కార్యక్రమంలో కామ్రేడ్ గట్టి కృష్ణ మాట్లాడుతూ నిరంతర కరెంటు కోతలతో రైతులు విసుకు చెందుతున్నారని కరెంటు కోతలు లేకుండా నివారించాలని అన్నారు. మండలంలోని ఏజెన్సీ గ్రామాలలో నిరంతర కరెంటు కోతల వలన పైర్లు ఎండిపోతున్నాయని కనీసం రోజులో 5 గంటలు కూడా కరెంటు కోతలు లేకుండా కరెంటు సరఫరా కావడం లేదని అన్నారు. 24 గంటలు నిరంతరం కరెంటు సరఫరా చేస్తామని గొప్పలు చెప్పుకుంటున్న తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో పంటలు ఎండపోతున్నాయని కరెంటు కోతలు, ఓల్టేజీతో మండలంలోని ఏజెన్సీ ప్రాంతాలలో వ్యవసాయ మోటర్లుకాలిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా స్పందించడం లేదని విమర్శించారు. కరెంటు కోతలను నివారించి పగటిపూట 12 గంటలైనా నిరంతర నాణ్యమైన కరెంటు సరఫరా చేయాలని, ఏజెన్సీ రైతులపై విద్యుత్ అధికారులు నిర్లక్ష్య వైఖరిని వీడనాడాలని తక్షణమే కరెంటు కోతలను నివారించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బాలు, సింగం స్వామి, విజయ్, రమేష్, ప్రదీప్, యాకన్న, నాగరాజు, మల్లయ్య, తదితర రైతులు పాల్గొన్నారు.

వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

నవతెలంగాణ-మట్టెవాడ

ప్రతియేడు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్న వరంగల్ బట్టల బజారులోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం బ్రహ్మోత్సవల వేడుకలకు సర్వం సిద్ధం చేసినట్లు కార్యనిర్వహణ అధికారి ఏలపాటి రత్నాకర్‌రెడ్డి తెలియజేశారు. రామన్నపేట శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థానం బ్రహ్మోత్సవ కార్యక్రమాలకు సంబంధించిన కరపత్రాలను ఆలయ ప్రాంగణంలో ఆలయ కమిటీ సభ్యులు, ఆలయ అర్చకులతో కలిసి మంగళవారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 25వ తేదీ బుధవారం నుండి ఈ నెల 30 వ తేదీ వరకు స్వామి వారి బ్రహ్మోత్సవాలు నిర్వహించడానికి అన్నిఏర్పాట్లు చేశామని ఎదురు కోలు, గజవాహనసేవ, స్వామి వారి తిరుకళ్యాణం, గరుడ వాహన సేవ, ఒడిబియ్యం, రథోత్సవం, ఊరేగింపు, ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసిన ట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వంశపారంపర్య ధర్మకర్త పరిసరం శ్రీనివాసచార్యులు, ఆలయ అర్చకులు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి వక్తృత్వ పోటీలు

నవతెలంగాణ-వరంగల్

నెహ్రూ యువ కేంద్ర ఖమ్మం ఆధ్వర్యంలో జిల్లా స్థాయి యూత్ పార్లమెంట్ ఫెస్టివల్ లో భాగంగా వక్తత్వ పోటీలు ఈ నెల 28వ తేదీన వర్చువల్ పద్ధతిలో నిర్వహించబడును. ఆసక్తిగల యువతీ యువకులు తమరి యొక్క దరఖాస్తు ఫారంను ఆన్లైన్లో ఈ ఫారంలో (https://forms.gle/ VtkZDPDSRxS2X B5u) సమర్పించగలరు. ఈనెల 24 నాటికి 18 నుంచి 25 సంవత్సరాలు కలిగి ఉండాలి. దరఖాస్తు చేసుకున్న యువతీ యువకులకు జిల్లాస్థాయి వక్తత్వ పోటీలు నిర్వహించడం జరుగుతుంది. (దరఖాస్తులు ఎక్కువగా వచ్చిన యెడల అభ్యర్థులను స్క్రీనింగ్ పద్ధతిలో జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేయబ డును). జిల్లాస్థాయిలో గెలుపొందినవారికి రాష్ట్రస్థాయిలో పోటీలు నిర్వహించడం జరుగు తుంది. రాష్ట్రస్థాయిలో గెలుపొందిన వారికి జాతీ య స్థాయిలో పోటీలు నిర్వహించబడతాయి. జాతీయ స్థాయిలో ప్రథమ బహుమతి రూ.2 లక్షల , ద్వితీయ బహుమతి రూ.1.50 లక్షలు , తతీయ బహుమతి రూ.1 లక్ష, రూ. 50 వేల చొప్పున రెండు కన్సోలేషన్ బహుమతులు ఇవ్వబడును. జిల్లా, రాష్ట్రస్థాయి పోటీలు తెలుగు, హిందీ, ఇంగ్లీష్ భాషల్లో నిర్వహించబడతాయి. జాతీయ స్థాయి పోటీల్లో కేవలం హిందీ ఇంగ్లీష్ భాషల్లో మాత్రమే పోటీలు నిర్వహించ బడతాయి.

ఫారం లో మీరు ఎంచుకున్న అంశం పై గరిష్ఠంగా నాలుగు నిమిషములు మాట్లాడవలెను.భద్రాద్రి కొత్తగూడెం, వరంగల్, హన్మకొండ, జనగాం, మహబూబాబాద్, ములుగు, ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల మరియు ఆసిఫాబాద్ జిల్లా అభ్యర్థులకు కూడా ఖమ్మం జిల్లాలో ఉమ్మడిగా పోటీలు నిర్వహించ బడును. క్రితం 3నేషనల్ యూత్ పార్లమెంట్ ఫెస్టివల్స్ లో జాతీయ స్థాయిలో గెలుపొందిన వారు ఈ సంవత్సరం పోటీలకు అనర్హులు. అభ్య ర్థులు తమ అప్లికేషన్లను తమ కళాశాలలోని ఎన్ఎస్ఎస్ అధికారులకు కానీ, తమకు సమీపంలో ఉన్న ఎన్ వై కే ఖమ్మం, వరంగల్, ఆదిలాబాద్ కార్యాలయంలో ఈ నెల 27 సాయంత్రం 5గంటలలోపు సంబంధించిన ధవీకరణ పత్రాలతో సమర్పించవలెను. వివరాలకు ఖమ్మం 8790601617, వరంగల్ 7893048625, ఆదిలాబాద్ 9618174338 నెంబర్లను ఉదయం 10 గంట ల నుండి సాయంత్రం 5 గంటల లోపు సంప్రదించగలరు అని జిల్లా యువజన అధికారి అన్వేష్ తెలియజేశారు.

టీడీపీ గ్రామ కమిటీ ఎన్నిక

చెన్నారావుపేట : మండల పరిధిలోని అమీనాబాద్ గ్రామంలో టిడిపి గ్రామ కమిటీని మంగళ వారం ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా. రాష్ట్ర తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ ఉపా ధ్యక్షులు ఆడప నర్సింగరావు ఆదేశాల మేరకు కమిటీని ఎన్నుకున్నట్లు మండల టిడిపి అధ్యక్షుడు మల్లాడి వీరారెడ్డి తెలిపారు. అనంతరం వారితో ప్రమాణ స్వీకారం చేయించారు. అధ్యక్షులుగా గుండెబోయిన బిక్షపతి, ప్రధాన కార్యదర్శిగా కుక్కల సాంబయ్యలుఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు అల్లాడి వెంకటనారాయణ, జాన్మియా, చింతకింది ఆజేందర్, భాషమియా, రాజయ్య, నరసయ్య, శీలం సాంబయ్యలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పాలనలోనే ప్రజా సంక్షేమం



నవతెలంగాణ-హసన్‌పర్తి

బీఆర్ఎస్ పాలనలోనే ప్రజా సంక్షేమం సాధ్యమని 55వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రజితవెంకటేశ్వర్లు యాదవ్ అన్నారు. 55వ డివిజన్ భీమారం గ్రామంలోని (విద్యాన్ కాలేజ్) కాలనీలో మున్సిపల్ జనరల్ ఫండ్ ద్వారా మంజూరైన రూ.10 లక్షల నిధులతో రోడ్డు పనులకు ఆమె శంకుస్థాపన చేసి రోడ్డు పనులను ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రైతు బంధు సమితి జిల్లా సభ్యుడు సంగాల విక్టరీ బాబు, ఎర్రగట్టు దేవస్థానం ఛైర్మన్ చింతల లక్ష్మణ్, డివిజన్ అధ్యక్షుడు అటికం రవీందర్, ఉపాధ్యక్షుడు రాయికంటి సుధాకర్, గ్రామ శాఖ అధ్యక్షులు రాయికంటి సురేష్, ఉపాధ్యక్షుడు కొడారి రాజు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు గజాల గోవర్ధన్, బేతెళ్ళి యాకయ్య, బూర రామకష్ణ, చింతలరమేష్, యూత్ నాయకులు నమిండ్ల అరుణ్, జక్కుల శంతన్, కావటి అజయ్, కాలనీ వాసులు రాజు (మేస్త్రి), కోనేటి సమ్మయ్య, పిల్లలమర్రి రవీందర్, పూలమ్మ తదితరులు పాల్గొన్నారు.

కనిపించే దైవాలు తల్లిదండ్రులు : ఎస్ఐ



నవతెలంగాణ-రాయపర్తి

కనుపాపలో దాచుకొని కని పెంచి పెద్ద చేసి ప్రయోజకుని చేసి సంపాదించిన ఆస్తిని సైతం పంచి ఇచ్చే తల్లిదండ్రులు సాక్షాత్తు కనిపించే దైవాలు అని ఎస్సై బండారి రాజు అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని కొలనుపల్లికి చెందిన నరసింహుల నర్సయ్యకు ఇద్దరు కుమారులు ఇరువురికి సమాన భాగాలుగా భూమి పంచి ఇవ్వగా గత శనివారం ఇద్దరు అన్నదమ్ములు తగాధ పడడంతో ఆవేదన చెందిన నర్సయ్య గొడవ వద్దు అని హితబోధ చేయగా కోపోద్రిక్తుడైన పెద్దకొడుకు వెంకట రాజు తండ్రిని విచక్షణ రహితంగా కొట్టడంతో బాధిత తండ్రి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి వెంకటరాజుపై కేసు నమోదు చేసి రెండురోజులు జైలు శిక్ష విధించినట్లు వివరించారు. మానవత విలువలను మరచి అనాగరికంగా తల్లిదండ్రులను భౌతికంగా, మానసికంగా హింసించే వారిపై పోలీస్ శాఖ కఠిన చర్యలు తీసుకుంటుందని హెచ్చరించారు.

శ్రీనివాస చారి కుటుంబానికి భజన మండలి సభ్యుల చేయూత

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని గట్లకానిపర్తికి చెందిన బస్వోజు శ్రీనివాస్ చారి ఇంటిలో ఇటీవల ఇన్వర్టర్ బ్యాటరీ పేలి భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకోవడంతో ఆస్తి నష్టం జరిగి ఆర్థికంగా నష్టపోయాడు. అతని తోటి భజన మండలి సభ్యులు స్పందించి మంగళవారం అతనికి ఆర్థిక సహాయం అందించి చేయూతనిచ్చారు. సూరంపేట సర్పంచ్ బోల్లెద్ల రజిత రఘుపతిరెడ్డి, రాంరెడ్డి రూ.8వేలు, గట్లకానిపర్తి భజన మండలి తరపున శ్రీశైలం, బుచ్చిబాబు రూ.5వేలు, సీతారామ భజన బందం తరపున లావణ్య 2,000 అందించారు. హనుమకొండ జిల్లా శాఖ కార్యదర్శి అశోక్ కుమార్, భజన మండలి సంతోష్ కుమార్, బాబు, వాసుదేవ మూర్తి మరికొంత ఆర్థిక సహాయాన్ని అందిస్తామని ప్రకటించారు.

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
6
వరంగల్, హనుమకొండ
బుధవారం 25 జనవరి 2023

ఓటు హక్కు వజ్రాయుధం

భారతి కళాశాలల చైర్మెన్ జన్నపురెడ్డి అశోక్ రెడ్డి



నవతెలంగాణ-వర్ధన్నపేట

ఓటు హక్కు అనేది వజ్రాయుధమని, యువత ఓటు ప్రాధాన్యతను తెలుసుకొని , సరైన నాయకున్ని ఎన్నుకున్నడంలో ప్రధాన పాత్ర వహించాలని భారతి కళాశాలల చైర్మన్ అండ్ డిగ్రీ ప్రిన్సిపాల్ జన్నపురెడ్డి అశోక్‌రెడ్డి అన్నారు. మంగళవారం కాకతీయ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ప్రొ,, నారాయణ ఆదేశాల మేరకు వర్ధన్నపేట మండల కేంద్రంలోని భారతీయ జూనియర్ అండ్ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూని ట్స్ ఆధ్వ ర్యంలో నిర్వహించిన వ్యాసరచన,ఉపన్యాస పోటీలలో ఓటు హక్కు ప్రాధాన్యత-యువత పాత్ర అనే అంశం పై విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో జన్నపురెడ్డి అశోక్ రెడ్డి మాట్లాడుతూ ఓటును నోటుకు అమ్ముకోకుండా సరైన నాయకున్ని ఎన్నుకోవ డంలో యువత కీలకపాత్ర వహించాలని, ఓటు హక్కు ప్రాధాన్యతను ప్రజలకు తెలియజేసే బాధ్యత యువతపై ఉందని సూచించారు.భారత రాజ్యాంగం కల్పించిన, రాజకీయ హక్కులలో భాగంగా 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్క యువతి ,యువకులు ఈ ఓటు హక్కును కలిగి ఉంటారని, ఓటు హక్కును వినియోగించుకుని సరైన నాయకున్ని ఎన్నుకోవడం ద్వార మంచి పరిపాలన తో అభివద్ధి సాధ్యమవుతుందని అన్నారు.

ఈ కార్య క్రమంలో భారతి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ కనకాచారి, జూనియర్అండ్ డిగ్రీ కళాశాలలఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ ఎం డి. గుంశావాలి, కట్టా వెంకన్న అధ్యాపకులు ఎండి.గౌసియా బేగం, ధనలక్ష్మి నలిని హరిత, ఎం అనిల్ కుమార్, భాస్కర్, మధుకర్ రెడ్డి, శ్రీనివాస్, శ్యాంసుందర్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

గ్రీన్ వుడ్ స్కూల్‌ను సీజ్ చేయాలి

కేయూ విద్యార్థి సంఘాల ధర్నా

నవతెలంగాణ-హసన్‌పర్తి

హనుమకొండ గోపాలపూర్ పరిధిలో ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న గ్రీన్ వుడ్ ప్రైవేట్ స్కూల్‌ను సీజ్ చేయాలని ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్ బిఎస్ఎఫ్ కాకతీయ యూనివర్సిటీ అధ్యక్షుడు కల్లేపల్లి ప్రశాంత్ బిసి విద్యార్థి సంఘం కాకతీయ యూనివర్సిటీ ఇంచార్జి అరేగంటి నాగరాజు గౌడ్ జిల్లా విద్యా శాఖ అధికారులను డిమాండ్ చేశారు. మంగళవారంకేయూ ఎస్ఎఫ్ఐ, బీఎస్ఎఫ్ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో స్కూల్ ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల దగ్గర లక్షల రూపాయల్లో అక్రమంగా ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థులకు సరైన మౌలిక సదుపాలు కల్పించకుండా ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతులు లేకుండా విచ్చలవిడిగా స్కూల్‌ను నడుపుతున్నారన్నారు. విద్యార్థులు ఆడుకుందాం అంటే ఆటస్థలం కూడా లేదన్నారు. స్కూల్‌ను ఒక ఇంటిలో పెట్టి నడుపుతున్నారన్నారు. ఐదోతరగతి విద్యార్థికి అక్రమంగా రూ. 60 వేల ఫీజు వసూలు చేస్తున్నారన్నారు. ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా నడుపుతున్న గ్రీన్ వుడ్ ప్రైవేట్ స్కూల్‌ను తక్షణమే సీజ్ చేసి, పాఠశాల యజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఈ విషయంపై జిల్లా విద్యాశాఖ అధికారితో ఫోన్‌లో మాట్లాడి సమస్యను వివరించి నిబందనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న గ్రీన్ వుడ్ పాఠశాలను సీజ్ చేసి, యజమాన్యంపై చట్టపరమైన చర్యలను తీసుకోవాలని లేని పక్షంలో జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించినట్లు ఈ సందర్భంగా వారు తెలిపారు.



టీఆర్ఎస్ కార్పొరేటర్ కేసు మళ్లించడానికి కుట్ర



నవతెలంగాణ-కాజీపేట

గ్రేటర్ వరంగల్ 62వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రవీందర్ పై భూ అక్రమణ కేసు నమోదు చేయడం సరికాదని, రవీందర్ ఎదుగుదలను చూసి ఓర్వలేక చేస్తున్న కుట్రని, అధికార పార్టీ కార్పొరేటర్ భూకబ్జా కుట్రను ప్రజలు మర్చిపోవడానికి రవీందర్ భూ కబ్జా చేశారని కొంతమంది నాయకులు చేస్తున్న కుట్రని మాజీ డిసిసిబి చైర్మన్, జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జంగా రాఘవరెడ్డి అన్నారు. 62 వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్ పై ఇటీవల మడికొండ పోలీస్ స్టేషన్ నందు భూ అక్రమణ కేసు నమోదు కాగా, రవీందర్ యాదవ్ ఎలాంటి భూమిని కబ్జా చేయలేదని తెలుపుతూ కాజీపేట కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం కాజీపేట మీడియా పాయింటు నందు సమావేశం ఏర్పాటు చేయగా జంగా రాఘవరెడ్డి హాజరై మాట్లాడుతూ రవీందర్ యాదవ్ పై భూ అక్రమ కేసు నమోదయిందని పత్రికల్లో రావడం జరిగింది, రవీందర్ భూవాక్రమణ చేసే వ్యక్తి కాదని రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసే వ్యక్తి అన్నారు. గతంలో అతనిపై ఎటువంటి భూ వివాద కేసులు నమోదు కాలేదని తెలిపారు. కాజీపేట మండలం సోమిడి శివారులోని సర్వే నెంబర్ 729/బి/1/1 లో మొత్తం 47 గుంటల భూమి రిటైర్డ్ టీచర్ బుర్ర విద్యాసాగర్ గౌడ్ సతీమణి పేరు మీద 2012లో కొనుగోలు చేయడం జరిగింది, వారికి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ పాస్బుక్కులతో ధరణిలో ఈసీ లో పేర్లు నమోదయి ఉన్నాయి. అట్టి భూమిలో జక్కుల రవీందర్ యాదవ్ ఐదు గంటల భూమిని కొనుగోలు చేశారని అన్నారు. ఒక ఎకరం ఏడు గంటల భూమిలో నగేష్ 17 గుంటలు సురేందర్ 25 గుంటలు కొనుగోలు చేశారు. నగేష్ 17 గుంటల భూమిలో రోడ్డు సౌకర్యం కొరకు పోలీసులను తప్పుదోవ పట్టించి, అధికార పార్టీ అండతో నిత్యం ప్రజల్లో మమేకమై తమ అనుచరుడు అనే ఉద్దేశంతో రవీందర్ పై కుట్రపూరితంగా కేసు పెట్టడం జరిగిందన్నారు. రవీందర్ యాదవ్ కొనుగోలు చేసిన ఐదు గంటల భూమికి అన్ని పత్రాలు కలిగి ఉన్నాడని, భూకబ్జాకు పాల్పడినట్లు నిరూపిస్తే ఐదు గుంటల భూమికి మరొక ఐదు గుంటల భూమిని ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. రవీందర్ యాదవ్ పై పెట్టిన కేసు రాజకీయ కుట్రలో భాగంగా నమోదు చేయడం జరిగిందని ఇటీవల కాలంలో అధికార పార్టీ కార్పొరేటర్, నాయకులపై భూ అక్రమణ కేసు నమోదు జెళ్లకు వెళ్లారని రాబోయే ఎన్నికల రోజులను దష్టిలో ఉంచుకొని ప్రతిపక్ష పార్టీ కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్ పై కక్షపూరితంగా కేసు పెట్టడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ధరణి పేరుతో ప్రజల మధ్య భూ వివాదాలకు కారణం అవుతుందని, భూమి ఒకచోట ఉంటే సర్వే నెంబర్ మరొకచోట ఉన్నప్పటికీ రిజిస్ట్రేషన్ చేస్తున్నారన్నారు. జక్కుల రవీందర్ పై కేసు పెట్టడాన్ని తీవ్రంగా ఖండించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ టౌన్ పార్టీ అధ్యక్షులు కట్ల శ్రీనివాస్, కార్పొరేటర్ విజయశ్రీ, మాజీ కార్పొరేటర్ తొట్ల రాజు యాదవ్, జక్కుల రమ, కాంగ్రెస్ పార్టీ నాయకులు గంగుల శ్రీనివాస్ రెడ్డి, గుర్రపు కోటేశ్వర్, రజాలి, రేపల్లె రంగనాథ్, పశ్చిమ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కోడిపాక గణేష్, కాంటెస్ట్ కార్పోరేటర్ సందెల విజయ్, వాస్కుల శంకర్, సమ్మయ్య, రాజారపు స్వామి, బైరిలింగమూర్తి,నాయకులు కట్కూరి రమేష్, బస్కే ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

నగరంలో కబ్జాల కోసం పోలీసు, పొలిటికల్ సిండికేట్ ?

నవతెలంగాణ-హనుమకొండ

రాష్ట్ర రాజధాని తర్వాత శరవేగంగా అభివద్ధి చెందుతున్న నగరం వరంగల్ తెలంగాణ ఆవిర్భావం తరువాత భూముల రేట్లు అమాంతం పెరిగాయి దాంతోపాటు భూకబ్జాలు సైతం పేట్రేగిపోతున్నాయి. అయితే భూ కబ్జాల వెనుక పెద్ద తతంగం జరుగుతోంది దీని వెనకాల బడా బడా రాజకీయ నాయకులు పోలీసు భాసులు, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ అధికారులు, కుడా ఉద్యోగులు కూడా సిండికేట్ గా ఏర్పడి ఇదంతా నిర్వహిస్తున్నారు. నకిలీ డాక్యుమెంట్ సష్టించి యజమానికే తెలియకుండా ఆక్రమించుకొని ఆక్రమిత స్థలం చుట్టూ ప్రహరీలు కూడా కడుతున్నారు తరువాత భూ యజమానులు వచ్చి ప్రశ్నిస్తే ఎంతోకొంత చేతిలో పెట్టి బెదిరిస్తున్నారు.లేదంటే పక్కా స్కెచ్ తో ప్రాణాలు కూడా తీయడానికి వెనుకడం లేదు. భూ యజమానుల కన్నా ముందే కబ్జారాయుళ్ళ ముఠా నకిలీ డాక్యుమెంట్లతో హైకోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకొని అటు రెవెన్యూ ఇటు పోలీసుల అండతో రెచ్చిపోతున్నాడంతో బాధితులు ఏం చేయాలో అర్థం కాని పరిస్థితులలో కొత్త సిపి రంగనాథ్ రావడంతో కలుగులోంచి వచ్చి పా ముల్లా మొన్న ఒక అధికార పార్టీ కార్పొరేటర్ వేముల శ్రీనివాస్, నిన్న ప్రతిపక్ష పార్టీ కార్పోరేటర్ రవీందర్ యాదవ్, ఇలా ఒక్కొక్కరిగా కటకటాల వెనక్కి పోతున్నారు కానీ సిపి ప్రత్యేక బందంతో ప్రతి ఫిర్యాదు పై విచారణ జరిపిస్తే నల్ల త్రాచులు అనకొండలు బయటకు వస్తాయి.

'నవతెలంగాణ'కు కృతజ్ఞతలు : గుండు శ్రీనివాస్ గౌడ్



నవతెలంగాణ లో బుధవారం ప్రచురించిన శ్రీనివా సునీ లీలలు ఎన్నెన్ని కాదయ్యా అనే కథనంలో నా బాధ గురించి రాసినందుకు ధన్యవా దాలు. పది సంవత్సరాల నుం డి నా భూమి కోసం ఎక్కనీ మె ట్టు లేదు దిగని గుమ్మం లేదు నేను 10 ఏళ్ల క్రితం 2005లో కోమటిపల్లి గ్రామ శివారులో 4800 గజాల స్థలం తీసుకు న్నాను. ఆ స్థలంలో కొందరు భూకబ్జాలు చేసుకొని అక్రమ నిర్మాణాలు చేపట్టారు వెంటనే నేను 2005లో వరంగల్ కో ర్టులో పిటిషన్ వేశాను జిల్లా జడ్జిగారు అవి అక్రమ నిర్మా ణాలే అని నిర్ధారించి గ్రేటర్ అధికారులకు అవి కూల్చి వేయాలని ఉత్తర్వులు జారీ చేసింది కానీ వారు వెంటనే స్పందించకపోవడంతో కబ్జా చేసిన వారు హైకోర్టుకు వెళ్లారు అక్కడ కూడా కేసు నంబరు 11789/2020 లో ఆ నిర్మాణాలు ముమ్మాటికీ అక్రమ నిర్మాణాలే అని నిర్ధారించి వాటిని వెంటనే కూల్చాలని గ్రేటర్ వరంగల్ టౌన్ ప్లానింగ్ అధికారులకు నిర్దిష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఆదేశాలు వచ్చిన ఏడ తర్వాత గత సంవత్సరం 11వ నెలలో గ్రేటర్ మున్సిపల్ అధికారులు భూమి ఆక్రమించుకున్న వారికివారం రోజుల్లో ఖాళీ చేయాలని లేని పక్షంలో ఆక్రమణలను కూలుస్తామని నోటీసులు జారీచేశారు. మళ్లీ దాదాపు రెండునెలలుగా గ్రేటర్ మున్సిపల్ అధికారుల చుట్టూ తిరిగిన తర్వాత గత శనివారం రెండు జెసిబి లతో టౌన్ ప్లానింగ్ అధికారులు ఆక్రమ నిర్మాణాలు కూల్చడానికి వచ్చాయి కానీ అంతలోనే ప్రముఖ రాజకీయ నాయకులు తమ పలుకుబడితో అధికారులపై ఒత్తిడి తెచ్చి వాటిని ఆపించారు. 10 ఏళ్లుగా జిల్లా కోర్టు హైకోర్టు తనకు అనుకూలంగా తీర్పు ఇచ్చిన గ్రేటర్ అధికారులు మొద్దు నిద్ర పోతున్నారని నాకు న్యాయం చేయాలంటే సిపి గారే దిక్కని బుధవారం వినతిపత్రం సమర్పించారు.

మా భూమి మాకు ఇప్పించండి సాదోనిపల్లె రైతుల వేడుకోలు

కలెక్టరేట్, తహసిల్ కార్యాలయాల్లో సర్పంచ్ భర్త పై ఫిర్యాదు



నవతెలంగాణ-శాయంపేట

తమ పూర్వీకులు 70 ఏళ్ల కింద 180 ఎకరాల భూమి కొనుగోలు చేయగా 150 ఎకరాలు పంపకాలు చేసుకున్నామని, ఎస్సారెస్పీ కాల్వ ప్రక్కన సర్పంచి భర్త, మామ, మరొక అనామిక వ్యక్తి నాలుగు ఎకరాలు తమభూమి పట్టా చేసుకున్నారని, దీనిపై అధికారులు విచారణ చేపట్టి మా భూమి మాకు ఇప్పించాలని సాధోనిపల్లి గ్రామ రైతులు వేడుకుంటున్నారు. ఈ మేరకు సోమవారం జిల్లా కలెక్టర్ గ్రీవెన్స్ సెల్ లో, మంగళవారం తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ చలమల్ల రాజుకు సర్పంచి భర్త, మామ పై ఫిర్యాదు చేసినట్లు రైతులు తెలిపారు. మండలంలోని సాదోనిపల్లి గ్రామ రైతులు మిట్టపల్లి రమేష్, శ్రీనివాస్, చిన్న పోశాలు, కోటి, రాజు, పాక అయిలయ్య మాట్లాడుతూ కాట్రపల్లి గ్రామ రెవెన్యూ పరిధిలో సర్వేనెంబర్ 194 లో 30 ఏళ్ల నుండి 15ఎకరాల భూమి ఉన్నట్లు తెలిపారు. ఆ భూమిలో కుల బంధువులకు, మాకు పంపకాలు చేయవలసి ఉండేదని అన్నారు. సాధోనిపల్లి గ్రామ సర్పంచ్ భర్త పోడమేకల సంపత్ 194 బై నెంబర్‌లో రెండు ఎకరాల భూమిని ఖాతా నెంబర్ 60307 పట్టా చేయించుకున్నాడని తెలిపారు. అతని తండ్రి రాజయ్య సర్వేనెంబర్ 194 బై నెంబర్‌లో ఖాతా నెంబర్ 1036లో 29 గుంటల భూమిని పట్టా చేసుకున్నట్లు తెలిపారు.

మరోక అనామక వ్యక్తి గుండెకారి శివలింగం సర్వేనెంబర్ 194 బై నెంబర్ లో ఖాతా నెంబర్ 110 51లో ఎకరం 10గుంటల భూమిని ప్రజా ప్రతినిధుల, అధికారులఅండ దం డలతో తప్పుడు పత్రాలు సష్టించి మా భూమిని పట్టా చేసుకున్నారని ఆరోపిం చారు. ఈ భూమిపై సమగ్ర విచారణ చేపట్టి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని పట్టాకాలం నుండి సదరు వ్యక్తులను తొలగించి న్యాయం చేయాలని రైతులు కోరారు. ఇదే విషయమై సర్పంచి భర్త సంపత్ ను వివరణ కోరగా సర్వేనెంబర్‌లో మార్పు జరగవచ్చు తప్ప, తనకున్న మూడెకరాల భూమి మా త్రమే తనకు ఉందని, సర్వే చేస్తే ఎవరి భూమి ఎంత ఉందో తేలుతుందని తెలిపారు.



బాలికలు ఆత్మరక్షణకు మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవాలి









నవతెలంగాణ-సంగెం

జాతీయ బాలికల దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలలో రాణిలక్ష్మీభాయ్ రక్ష ప్రశిక్షన్ ప్రోగ్రాము క్రింద తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా విద్యార్థులకు చేపట్టిన కరాటే శిక్షణా తరగతులను ఎంపీపీ కందగట్ల కళావతి నరహరి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ విద్యార్థినిలకు తమని తాము రక్షించుకోవడానికి ఆత్మరక్షణ కోసం కరాటే శిక్షణ ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు నీలిమ, కరాటే శిక్షకుడు నిమ్మబోయిన శ్రీనివాస్, ఎంపీటీసీ మెట్టుపల్లి మల్లయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

శాయంపేట : విద్యార్థులు చదువుతోపాటు కరాటే నేర్చుకోవడం ద్వారా ఆత్మ రక్షణ పొందవచ్చని కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ మాధవి అన్నారు. మండలంలోని గోవిందాపూర్ శివారు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో అంతర్జాతీయ బాలిక దినోత్సవం పురస్కరించుకొని మంగళవారం విద్యార్థులకు పాఠశాల స్థాయిలో డ్రాయింగ్, ఉపన్యాస, వ్యాసరచన పోటీలను నిర్వహించారు. కరాటే శిక్షణ తరగతులను కరాటే మాస్టర్ రజినీకాంత్ నేర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు ఆత్మవిశ్వాసాన్ని కలిగి ఉండి ఉన్న చదువులు చదివి, జీవితంలో అత్యున్నత స్థాయికి ఎదగాలని, అందుకోసం నిరంతర శ్రమ, పట్టుదల అవసరమని అన్నారు. బాలిక సాధికారత క్లబ్ కోఆర్డినేటర్ చైతన్య మాట్లాడుతూ బాలురతో పాటు బాలికలు కూడా అన్ని రంగాల్లో ముందు ఉండాలని అన్నారు. విద్యావంతురాలైన తల్లి తన కుటుంబాన్ని సన్మార్గంలో నడిపించగలరని, బాలిక విద్య యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బందం శ్రావణి, ఇందిర, చైతన్య, రమాదేవి, విద్యార్థులు పాల్గొన్నారు.

కాశిబుగ్గ : కరాటే శిక్షణ పొందడం వలన బాలికలకు తగిన రక్షణ ఉంటుందని సుందరయ్య నగర్ జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. రాణీ లక్ష్మీబాయి ఆత్మరక్షణ శిక్షణ పథకంలో భాగంగా మంగళవారం 14వ డివిజన్ సుందరయ్య నగర్ జిల్లా పరిషత్ పాఠశాలలో బాలబాలికలకు కరాటే శిక్షణ తరగతులను ఎస్ఎంసి చైర్మన్ కొంగర సుదర్శన్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈసందర్భంగా హెచ్ఎం వెంకటేశ్వర్ రెడ్డి, ఆల్ ఇండియా లెజెండరీ గ్రాండ్ మాస్టర్ వీరాచారి లు మాట్లాడుతూ కరాటే నేర్చుకోవడం వలన ఆత్మ రక్షణతో పాటు మానసిక ప్రశాంతత, శారీరక దఢత్వం లభిస్తుందన్నారు. నెల రోజులపాటు జరిగే ఈకరాటే శిక్షణ తరగతులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కరాటే మాస్టర్ (కోచ్) గణిపాక బాబు, ఉపాధ్యాయులు సత్యనారాయణ, వేణుగోపాల్, అశోక్, వాణి విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, పాల్గొన్నారు.

నల్లబెల్లి : మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ గురుకుల విద్యాలయంలో రాణి లక్ష్మీబాయి ఆత్మరక్షణ కార్యక్రమంలో భాగంగా మంగళవారం గ్రామ సర్పంచ్ నానబోయిన రాజారాం కరాటే తరగతులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కరాటే కోచ్ విజయ్ కుమార్ విద్యార్థుల ఆత్మ రక్షణ కొరకు ఉపయోగకరంగా ఉండే విధంగా కరాటే సెల్ఫ్ డిఫెన్స్ ట్రిక్స్ నేర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల స్పెషల్ ఆఫీసర్ సునీత, ఉపాధ్యాయ బందం, విద్యార్థులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

గ్రామ గ్రామాన ఘనంగా మార్కండేయ జయంతి వేడుకలు









నవతెలంగాణ-కాశిబుగ్గ

భక్త మార్కండేయ జయంతి వేడుకలను మంగళవారం ఎల్బీనగర్ తారకరామా వీధి లోని పద్మశాలి సేవా సంఘం ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ట్రస్టు అధ్యక్షుడు సుంకనపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ పద్మశాలీలు ఐక్యమత్యంగా ఉంటూ అన్ని రంగాలలో రాణించాలని పిలుపునిచ్చారు. తూర్పు నియోజకవర్గంలో అత్యధిక సంఖ్యలో ఉన్న పద్మశాలీలను రాజకీయ పార్టీలు గుర్తించి తగిన ప్రాధాన్యత కల్పించాలన్నారు. కార్యక్రమంలో ట్రస్ట్ పాలకవర్గ సభ్యులు గోరంటాల రాజు, గోషికొండ సుధాకర్, అకేన వెంకటేశ్వర్లు, గాదె ప్రభాకర్, వీరస్వామి, సారంగపాణి, మురళీకష్ణ, బొందిలింగం, తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూర్ : భక్త మార్కండేయ జయంతిని పురస్కరించుకొని ఆత్మకూరు మండల కేంద్రంలోని పద్మశాలి మార్కండేయ సేవాసమితి ఆధ్వర్యంలో మార్కండేయ జయంతి వేడుకలను వైభవంగా జరుపుకున్నారు. మంగళవారం పద్మశా లి సేవా భవనంలో వేద బ్రాహ్మణులచే మంత్రోచ్చరణల మధ్య భక్త మార్కండేయుని ఆహ్వానించి ఘనంగా పూజల నిర్వహించారు. భక్తులు మార్కండేయ పూజా విధానాన్ని కన్నుల పండుగలా ఆద్యాంతం వీక్షించి తన్మయత్వం చేందారు. ఈ వేడుకలకు ముఖ్య అతిధులుగా జిల్లా అధ్యక్షులు డాక్టర్ చందా,లింగయ్య హాజరయ్యారు. అనంతరం మార్కండేయకు మహా నైవేద్యంగా సమర్పించిన మహా అన్న ప్రసాదాన్ని వచ్చిన భక్తులందరూ స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులను మండల అధ్యక్షులు కులసంఘాపెద్దలు సన్మానించారు. అనంతరం భక్త మార్కండేయ శోభయాత్ర ఘనంగా నిర్వహించారు .కార్యక్రమం లో సంఘసభ్యులు, కులసంఘ పెద్దలు మహిళలు, యూత్ సభ్యులు కోలాటలతో డిజియో పాటలతో, నతాలు చేశారు.ఈ కార్యక్రమం లో జిల్లా పద్మశాలిసంఘం అధ్యక్షులు డాక్టర్ చందా లింగయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి పాశికంటి యాదగిరి , మండల పద్మశాలి అధ్యక్షులు వెలిదె వెంకటేశ్వర్లు, యూత్ అధ్యక్షులు మార్తా రంజిత్, కుల సంఘ పెద్దలు చిందం నరేందర్, పాపని రవీందర్ వెంగలదాసు వెంకట్ నర్సు, ఒడ్డెపెల్లి రవి,వడ్డెపెల్లి, మార్తకేదారి, వడ్డేపల్లి వేణుగోపాల్, అల్వాల రవి, ప్రసాద్, కొంపెల్లి రవీందర్. తదితరులు పాల్గొన్నారు.

శాయంపేట : మండల కేంద్రంలోని శివ మార్కండేయ, వెంకటేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం భక్త మార్కండేయ జయంతి వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు మార్త రాజ్ కుమార్, పురోహితులు చిందం కరుణాకర్, మామిడి సాయి వేదమంత్రోచ్చారణల మధ్య మార్కండేయ స్వామికి పంచామత అభిషేకాలు, వైభవ వ్రతం, హెూమము నిర్వహించారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించిన వాహనంపై గ్రామంలోని పురవీధుల గుండా శోభాయాత్ర నిర్వహించగా, మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు.

ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కందగట్ల రవి, ఆలయ కమిటీ చైర్మన్ బాసాని సూర్య ప్రకాష్, మాజీ ఎంపీపీ బాసాని చంద్రప్రకాష్, సొసైటీ చైర్మన్ మామిడి శంకర లింగం, డైరెక్టర్లు దిడ్డి ప్రభాకర్, దాసరి సమ్మయ్య, గ్రామస్తులు లక్ష్మీనారాయణ, సుబ్రహ్మణ్యం, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు. పద్మశాలి యువ సేన అధ్యక్షులు వడ్డేపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలిలో భక్త మార్కండేయ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు..

మట్టెవాడ : భక్త మార్కండేయ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్న నిర్వాహకులు అభినందనీయులైన గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గుండు సుధారాణి నిర్వాహకులను మెచ్చుకున్నారు. మార్కండేయ జయంతినీ పురస్కరించుకొని మంగళవారం పోచం మైదాన్ కూడలిలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో భక్త మార్కండేయ జయంతి వేడుకలు వరంగల్ జిల్లా అధ్యక్షులు ఆడెపు రవీందర్, ప్రధాన కార్యదర్శి గోరంటాల రాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆమె భక్త మార్కండేయ చిత్రపటానికి పూల మాల వేసి పేదలకు, ముసలి వాళ్లకు పండ్ల పంపిణీ చేశారు . అనంతరం ఆమె మాట్లాడుతూ పద్మశాలీల ఇలవేల్పు భక్త మార్కండేయ జయంతిని ఘనంగా నిర్వహించడం అనేది తరతరాలుగా వస్తున్నదని దాన్ని పద్మశాలి సంఘం నిర్వాహకులు ప్రతి ఏడు ఎంతో ఘనంగా నిర్వహిస్తున్నారని అన్నారు. మార్కండేయ జయంతి వేడుకలతో పాటు ప్రజలకు పండ్లు పంపిణీ చేయడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం జిల్లా కోఆర్డినేటర్ వడ్నాల నరేందర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండు ప్రభాకర్, గౌరవ అధ్యక్షులు కుసుమ సతీష్, మోక్షారామం ఫౌండేషన్ చైర్మన్ రామ శ్రీనివాస్ రాష్ట్ర నాయకులు ఈగ మల్లేశం , గుండెటి నరేంద్ర కుమార్, బేతి అశోక్, ఎలగం శ్రీనివాస్, చిప్ప వెంకటేశ్వర్లు, భాసని శ్రీనివాస్, యేలుగం సత్యనారాయణ, గుండు శ్రీనివాస్, ఆడెపు నాగేష్, తదితరులు పాల్గొన్నారు.

నల్లబెల్లి : మండల కేంద్రంలో పద్మశాలి కులస్తులు ఎంతో ఘనంగా భక్త మార్కండేయ జయంతి వేడుకలను నిర్వహించారు. పద్మశాలి సంఘం మండల అధ్యక్షుడు భోగ వీరభద్రయ్య, గ్రామ అధ్యక్షుడు ఉడుత రమేష్ ఆధ్వర్యంలో భక్త మార్కండేయ జయంతి వేడుకలను మంగళవారం ఎంతో ఘనంగా నిర్వహించారు. భక్త మార్కండేయ చిత్రపటానికి పూలమాలవేసి భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అధ్యక్షుడు పద్మశాలి కుల సంఘం జెండాను ఎగురవేసి మాట్లాడారు పట్టువదలని విక్రమార్కుడిలా భక్త మార్కండేయ భక్తితో ప్రపంచంలోనే సాటిలేని వ్యక్తిగా ఆ మహా శివున్ని ప్రార్థించి దర్శనం చేసుకున్నాడని గుర్తు చేశారు. అనంతరం పండ్లు, మిఠాయిలు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం కుల పెద్దమనిషి ఉడుత రాజు, సంఘ సభ్యులు ఉడుత కేదారి, బొద్దుల నరసయ్య, వేముల రాజు, వేముల రామ్మూర్తి, గాజుల రమేష్, వేముల వైకుంఠం, నాగరాజు, గాజుల రాజేందర్, కోడూరి శ్రీనివాస్, బొద్దుల దశరథం, ఇతర పద్మశాలి కులస్తులు, తదితరులు పాల్గొన్నారు. మండలంలోని నారక్కపేట గ్రామంలో పద్మశాలి కులస్తులు భక్త మార్కండేయ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. భక్త మార్కండేయ చిత్రపటానికి పూలమాలవేసి ఆయన భక్తిని గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వక్కల మల్లక్క, ఉప సర్పంచ్, పద్మశాలి సంఘం అధ్యక్షుడు కోడూరు లక్ష్మయ్య, ఉపాధ్యక్షుడు గడిదాస్ రంజిత్, మేరుకు రాజకుమార్, పద్మశాలి యువజన సంఘం అధ్యక్షుడు చిందం కుమారస్వామి, సభ్యులు అడిచర్ల శ్రీను, గొట్టిముక్కుల శ్రీకాంత్, గడ్డం మోహన్, లక్ష్మీనారాయణ, ఇతర పద్మశాలి కులస్తులు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

హసన్‌పర్తి : గ్రేటర్ 66వ డివిజన్ కేంద్రంలోని భక్తమార్కండేయ దేవాలయాన్ని మంగళవారం నగర మేయర్ గుండు సుధారాణి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా పద్మశాలి సేవా సంఘం అధ్యక్షుడు దీకొండ భిక్షపతి, ఆలయ పూజారి గురుమూర్తి భద్రదేవ్ నగర మేయర్‌కు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. ఆయలంలో ప్రత్యేక పూజల అనంతరం నగర మేయర్ మహాఅన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు పావుశెట్టి శ్రీధర్, మార్కెట్ డైరెక్టర్లు చకిలం రాజేశ్వర్‌రావు, వీసం సురెందర్‌రెడ్డి, పద్మశాలి సేవా సంఘం నాయకులు అనుమాండ్ల విద్యాసాగర్, నల్ల సత్యం, వలుస రాజేందర్, ప్రదీప్, ఆరెల్లి వెంకటస్వామి, పుల్ల రవీందర్, సట్కూరి సంతోష్, వెంకన్న, కమల, యుగందర్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 25వ తేదీన జాతీయ ఓటర్ల దినోత్సవం

నవతెలంగాణ-మహబూబాబాద్

ఈనెల 25వ తేదీన జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని కలెక్టర్ కార్యాలయంలో సమావేశం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ శశాంక ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా 18 సంవత్సరాలు నిండిన కొత్త ఓటర్లకు ఎపిక్ కార్డులు ఇవ్వడం జరుగుతుందని, 80 సంవత్సరాలు దాటిన వృద్ధ ఓటర్లను సన్మానించడం జరుగుతుందన్నారు. అలాగే ఓటు హక్కు ను సద్వినియోగం చేసుకుంటామని ప్రతిజ్ఞ చేయించడం జరుగుతుందన్నారు.

బాలికా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : మంత్రి దయాకర్ రావు













నవతెలంగాణ-పాలకుర్తి

లక్ష్య సాధనలో విద్యార్థినిలు ముందుండాలని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. జాతీయ బాలిక దినోత్సవం పురస్కరించుకొని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మంగళవారం మండలంలోని చెన్నూరు ఉన్నత పాఠశాలలోని విద్యార్థినిలకు జాతీయ బాలిక దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం విద్యార్థినీలతో కలిసి కరాటే విన్యాసాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ బాలిక సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమన్నారు.బాలికల ఆత్మ రక్షణ, సంరక్షణ, సంక్షేమం, సమానత్వానికి తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు.బాలికల విద్య, వికాసం కోసం అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్న తెలంగాణ ప్రభుత్వం బాలికలకు సంక్షేమ గురుకులాలను ఏర్పాటు చేసి నాణ్యమైన విద్యను అందిస్తుందని తెలిపారు.బాలికల పట్ల దాడులు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వం ఎప్పటికప్పుడు చర్యలు చేపడుతుందని అన్నారు.ఆడపిల్లలకు సమాజంలో సమాన అవకాశాలు, సమానత్వం, సంరక్షణ కల్పించేందుకు తెలంగాణ ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తోందని తెలిపారు.బాలికల విద్యకు ముఖ్యమంత్రి కేసీఆర్ అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని చెప్పారు.దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రత్యేకంగా రెసిడెన్షియల్ విద్యాలయాలు ఏర్పాటు చేశారని అన్నారు.బాలికల రక్షణకు, బాలికల భ్రూణ హత్యల నివారణకు తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటుందన్నారు. ఆడపిల్ల కడుపులో పడ్డప్పటి నుంచి పెద్దయి పెళ్లి చేసుకుని తల్లి అయ్యేవరకు ప్రతి దశలో అమ్మగా, అన్నగా, మేనమామగాతోడు ఉంటూ చేయూత నందిస్తోందని వివరించారు. ఆడపిల్లలపై దాడులు చేసిన వారు, అమానుషంగా వ్యవహరించిన వారిపట్ల కఠిన చర్యలు తీసుకుంటుందని, వారి రక్షణకు షి-టీమ్స్, భరోసా కేంద్రాలు, సఖీ సెంటర్లు పెట్టీ అండగా నిలుస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయి, సర్పంచ్ పుష్కురి పార్వతి రాజేశ్వరరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పోతుగంటి నరసయ్య, జడ్పీ ఫ్లోర్ లీడర్ శ్రీనివాసరావు, జిల్లా కోఆప్షన్ సభ్యులు ఎండి మదర్, రైతు బంధు సమితి మండల కోఆర్డినేటర్ వీరమనేని యాకాంతరావు, ఐలమ్మ మార్కెట్ కమిటీ చైర్మన్ ముస్కు రాంబాబు, కరాటే మాస్టర్ బానోత్ బాలు కుమార్, తో పాటు సర్పంచులు, ఎంపీటీసీలు, స్థానికులు గణేష్, ఉపేందర్,ప్రభాకర్, మహేష్, సోమయ్య పాల్గొన్నారు.

ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించిన కలెక్టర్

బచ్చన్నపేట : జాతీయ బాలిక దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రాథమికోన్నత పాఠశాల దబ్బగుంటపల్లికి చెందిన విద్యార్థిని మాడిశెట్టి అక్షిత రాష్ట్రస్థాయిలో ఇన్స్పైర్ ప్రదర్శనలో ప్రతిభ చూపినందుకు, రత్న కుమారి, కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయం బచ్చన్నపేట విద్యార్థిని రోల్ ప్లే లో రాష్ట్రస్థాయిలో ప్రతిభ చూపినందుకుగాను జనగామ జిల్లా పాలనాధికారి సిహెచ్ శివలింగయ్య చేతుల మీదుగా సన్మానించి చిన్నారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి కె.రాము, గర్ల్‌చైల్డ్ డెవలప్మెంట్ ఆఫీసర్ గౌసియా, డిస్టిక్ వెల్ఫేర్ ఆఫీసర్ జయంతి, గైడ్ టీచర్లు గొట్టె కనకయ్య, కృష్ణవేణి పాల్గొన్నారు.

కస్తూర్బాలో బాలికల దినోత్సవం

కొడకండ్ల : మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో జాతీయ మహిళా బాలికల దినోత్సవాన్ని మంగళవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయుర్వేదిక్ అధికారి ప్రీతి పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ అనిత, వైస్ చైర్మన్ రామచంద్రుతో పాటు పాఠశాల ప్రిన్సిపాల్ రజిత ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు. ఎస్ఎంసి చైర్మన్ వైస్ చైర్మన్ విద్యార్థులకు భోజన సదుపాయం ఏర్పాటు చేశారు.

తొర్రూర్ రూరల్ : ఆడపిల్లలే అవనికి వెలుగు అని కొమ్మనపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాయిపెల్లి యాకయ్య అన్నారు. కొమ్మనపల్లి ప్రాథమిక పాఠశాలలో జాతీయ బాలికదినోత్సవం నిర్వహించారు.ఈ సందర్భంగా పిల్లలు చేత బాలికలను కాపాడుకుందాం దేశాన్ని రక్షించుకుందాం అని ప్రతిజ్ఞ చేశారు. ప్రతి కుటుంబంలో ఒక ఆడపిల్ల ఉండాలని సమాజంలోని ప్రతి ఒక్కరు ఆడపిల్లల రక్షణను బాధ్యతగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చాట్ల దామోదర్, చంద రవీంద్రకుమార్, సునీత, గమ్మి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

గూడూరు : జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా మండలంలోని ఎంపీపీ ఎస్ పార్టీమీదిగూడెం పాఠశాలలో ఘనంగా జాతీయ బాలికల దినోత్సవం ప్రధానోపాధ్యాయురాలు సుమలత అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో విద్యాభ్యాసం చేస్తున్న విద్యార్థినిలకు పాఠశాల ఉపాధ్యాయులు వాంకుడు గోపీనాథ్, గ్రామ సర్పంచ్ అరుణ, పూల దండలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ అంగన్వాడి మేడం పద్మ పాటు గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

బాలికలు ముందుండాలి : కలెక్టర్ శివలింగయ్య

దేవరుప్పుల : బాలికలు అన్ని రంగాల్లో ముందుండాలని కలెక్టర్ శివలింగయ్య అన్నారు. జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం ఇటీవల జరిగిన రాష్ట్ర స్థాయి సైన్స్ ఫెయిర్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన కే. ఝాన్సీ భాయిని సన్మానించి జ్ఞాపికను అందజేశారు.ఈ సందర్భంగా పాఠశాల బ్రదర్ జేసురాజును కొనియాడారు. విద్యార్థుల అభిరుచులను తెలుసుకొని వివిధ రంగాల్లో వారిని నిష్ణాతులుగా తయారు చేసే విధానం అమోఘమని అన్నారు. వివిధ శాఖల అధికారులు అన్నారు.ఈ కార్యక్రమంలో డీఈఓ రాము, పాఠశాల సైన్సు ఉపాధ్యాయుడు మదన్మోహన్ పాల్గొన్నారు.



డబల్ ఇండ్ల లబ్దిదారుల ఎంపిక

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

మండలంలోని సముద్రాల గ్రామపరిధిలో రెండు పడక గదుల ఇండ్ల లబ్దిదారుల ఎంపిక మంగళవారం జరిగింది. కాగా గ్రామ పంచాయితీ ఆవరణలో సర్పంచ్ గుండె విమల నర్సయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన గ్రామసభలో 72 మంది దరఖాస్తు చేసుకోగా, గత గ్రామ సభలో ఇచ్చిన అభ్యంతరాలపై విచారణ జరిపి, నేటి గ్రామసభలో 47మంది లబ్దిదారుల ఎంపిక ప్రక్రియలో భాగంగా లాటరీ పద్ధతిలో ఎస్సీలలో 24, జనరల్ 16 లతో కలిపి, మొత్తంగా 40మందిని పారదర్శకంగా ఎంపిక చేసినట్లు తహశీల్దార్ పూల్ సింగ్ తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంపిటిసి పడిశాల సుగుణ వెంకటేష్, ఆర్ఐలు అర్జున్, రవీందర్, పంచాయితీ కార్యదర్శి రొయ్యల నరేష్, ఉపసర్పంచ్ హరిప్రసాద్, వార్డు సభ్యులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీల పెండింగ్ బిల్లులు విడుదల చెయ్యాలి

తెవ్యకాస జిల్లా సహాయ కార్యదర్శి సాంబరాజు దుర్గాప్రసాద్

నవతెలంగాణ-జనగామ



ఉపాధి కూలీల పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చెయ్యాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సాంబరాజు, దుర్గాప్రసాద్ అన్నారు. మంగళవారం సంఘం కార్యాలయంలో జిల్లా మండల కమిటీ సమావేశం పోతకనూరి ఉపేందర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ బిల్లులు రాక కూలీలు ఇల్లు గడవడమే కష్టంగా ఉందని, నానా అవస్థలు పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాలలో ఇది వరకు స్థానికంగా ఉన్న వ్యవసాయ కార్మికులను వరి నాట్లకు పిలిచేవారని కానీ నేడు ఛాత్తీస్‌గఢ్, జార్ఖండ్ రాష్ట్రాల నుండి వలస కూలీలను తీసుకోచ్చి వేయించండం వల్ల స్థానిక కూలీలు ఉపాధి కోల్పోయారని, మన కూలీలకు పనులు లేక పస్తులు వుండే పరిస్థితి దాపురించిందని కావున ఉపాధి హామీ పనులు వెంటనే ప్రారంభించాలని దాంతో పాటు ప్రతి కూలీకి 200 రోజులు పని దినాలు కల్పించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యుడు బెజ్జరబోయిన మల్లేష్, నాయకులు గుండె ఎల్లయ్య, బోళ్ల శ్రీరాములు, దండు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగును ప్రతీ డ్రైవర్ వినియోగించుకోవాలి

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

కంటివెలుగును ప్రతీడ్రైవర్ వినియోగించుకోవాలని తెలంగాణ డ్రైవర్ల సేవా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు తాటికొండ రమేష్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ కంటి క్షేమమే అందరి క్షేమంగా భావించి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండో విడత కంటి వెలుగు ద్వారా ప్రతీ వాహన చోదకకుడు ఉచితంగా పరీక్ష చేసుకోవచ్చని తెలిపారు. ఉచితంగా అందించే ఈ సదుపాయంతో కంటి పరీక్షలు చేయించుకుని అక్కడే సంబందిత మందులు, కంటి అద్దాలు పొందే వీలుందని అన్నారు.

పార్టీ బలోపేతానికి పాటుపడాలి

నవతెలంగాణ-లింగాలగణపురం

కార్యకర్తలు కలిసికట్టుగా సమన్వయంతో పనిచేసే కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు పాటుపడాలని ఆ మండల ఇన్చార్జి కే.రవి మండల పార్టీ అధ్యక్షుడు నరసింహులు అన్నారు మంగళవారం మండల కేంద్రంలోని గౌడ సంఘం కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం అధ్యక్షుడు నరసింహులు అధ్యక్షతన జరిగింది. రాహుల్ గాంధీ చేపట్టిన హత్ సే హత్ జోడయాత్ర కార్యక్రమంపై జనవరి 26న జాతీయ జెండా ఆవిష్కరణతో పాటు పార్టీ జెండా ఎగరవేయాలని నిర్ణయించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి గ్రామాలలో కార్యకర్తలు ఉన్నారని నాయకత్వం నాయకుల సమన్వయం లోపంతో పార్టీకి నష్టం జరుగుతుందని ఇప్పటికైనా నాయకులు కార్యకర్తలు సమన్వయత్వంలో ఐకమత్యంగా పనిచేసే కాంగ్రెస్ పార్టీని పూర్వ వైభవ తెచ్చేందుకు ప్రతి కార్యకర్త సైనికుల పనిచేయాలని పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో స్థానిక సర్పంచి విజయ మనోహర్, ఎంపిటిసి బిక్షపతి, నరసయ్య కుమార్ మాధవి, ఉపేందర్, నాయకులు జగదీశ్ చంద్ర రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు తదితరుల పాల్గొన్నారు.

కల్లుగీత కార్మిక సంఘం క్యాలెండర్ అవిష్కరణ

నవతెలంగాణ-పాలకుర్తి

కల్లుగీత కార్మిక సంఘం 2023 క్యాలెండర్‌ను సర్దార్ సర్వాయి పాపన్న మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ తాళ్లపల్లి రామస్వామి, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా జిల్లా ప్రధాన కార్యదర్శి బాల్నే వెంకటమల్లయ్య పాటు మెమోరియల్ ట్రస్టు బాధ్యులు కేజీ కేఎస్ నాయకులు మంగళవారం మండల కేంద్రంలో గల గౌడ సంఘం కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కలుగీత కార్మికుల హక్కుల సాధన కోసం కేజీకేఎస్ నిరంతరం పోరాటం చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కేజీ కేఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు కమ్మగాని రమేష్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కమ్మగాని నాగన్న, కేజీ కేఎస్ జిల్లా కమిటీ సభ్యులు బండి కొండయ్య, మండల అధ్యక్షుడు మూల మహేష్, ప్రధాన కార్యదర్శి బాలగాని నాగరాజు, సర్పంచులు బొమ్మగాని కొమురయ్య, గిరగాని హేమలత కుమార్, కత్తి సైదులు, కేజీకేఎస్ నాయకులు గిరగాని నరసయ్య, బండి మదర్, కమ్మగాని చుక్కయ్య, కేజీ కేఎస్ సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ కమ్మగాని వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

కూతురు అదృశ్యం పై తండ్రి ఫిర్యాదు

నవతెలంగాణ-గార్ల

మండలంలోని రాంపురం గ్రామానికి చెందిన నకిరకంటి అజీత తన భర్త శ్రీకాంత్‌తో గొడవ పడి తల్లిదండ్రుల వద్ద ఉంటూ మతిస్థిమితం లేకుండా ఇంట్లో నుండి అదృశ్యం కాగా తండ్రి మునగాల రాములు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై బానోత్ వెంకన్న మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.అజీతకు 2017 సంవత్సరంలో నల్గొండ జిల్లా నకిరేకల్ మండలం బాపు సాయి నగర్ కు చెందిన శ్రీకాంత్‌తో వివాహం జరిగింది. వీరికి కుమారుడు, కుమార్తె ఇద్దరు సంతానం ఉన్నారు. భర్తతో గొడవ పడి మూడు సంవత్సరాల నుండి రాంపురం లో తల్లిదండ్రుల వద్ద ఉంటుంది. పెద్ద మనుషుల సమక్షంలో పంచాయతీలు చేసిన భర్త అత్తవారింటికి తీసుక వెళ్లక పోవడంతో మానసికంగా ఇబ్బందులు పడుతూ ఇంట్లో ఎవరు లేని సమయంలో కుమారుడితో సహ వెళ్లిపోయిందని, తల్లిదండ్రులు గ్రామంలో బంధువుల ఇండ్లలో వెతికిన కనిపించకపోవడంతో పోలీసు స్టేషనులో ఫిర్యాదు చేసినట్లు వెల్లడించారు. తండ్రి రాములు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం : సీఐ సత్యనారాయణ

నవతెలంగాణ-పెద్దవంగర

క్రీడలతోనే మానసిక ఉల్లాసం లభిస్తోందని సీఐ సత్యనారాయణ అన్నారు. విజేతలు తిరుమలగిరి, చిట్యాల జట్టులకు ట్రోఫీని ఎస్సై ఎస్కే రియాజ్ పాషాతో కలిసి అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ జాతీయ స్థాయిలో క్రికెట్‌లో రాణిస్తున్న వారంతా పల్లెటూరి స్థాయి నుంచి ఎదిగిన వారే అన్నారు. యువకులు ఆటల్లో రాణించి దేశానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఎండీ రహీం, బీఆర్ఎస్ యూత్ నాయకులు దేశెట్టి వెంకటేష్, దాతలు దేశెట్టి వెంకటనారాయణ, సాయి మాన్, ఈదురు గోపాల్, నారబోయిన రాము చరణ్, గుంటుక హరీష్, పాలవెల్లి సోమేశ్వర్, ఎండీ దిలీప్, పాలవెల్లి నరేష్, ఎండీ రియాజ్, ఎండీ పిట్టల తరుణ్ పాల్గొన్నారు.





కల్లుగీత కార్మిక సంఘం క్యాలెండర్ అవిష్కరణ

నవతెలంగాణ-నెల్లికుదురు

కల్లుగీత కార్మిక సంఘం క్యాలెండర్ ఆవిష్కరించినట్లు ఆ సంఘం మండల అధ్యక్షుడు రాగిపెల్లి వెంకన్న మండల ప్రధాన కార్యదర్శి శీలం సత్యనారాయణ గౌరవ అధ్యక్షుడు గొల్లపల్లి యాదగిరి గౌడ్ తెలిపారు. మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్సై పత్తిపాక జితేందర్ గౌడ కులస్తులతో కలిసి మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నూతన సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని గీత కార్మికులందరికీ ఉపాధి కలిగే చర్యలు చేపట్టాలని, వృత్తిలో ప్రమాదాలు జరగకుండా, మరణాలు సంభవించకుండా చూడాలని కోరారు. అందుకు ఆధునిక పరికరాలు ఇవ్వాలని, మారుతున్న పరిస్థితుల కనుగుణంగా వృత్తిలో మార్పులు తీసుకురావాలని అన్నారు. 2021-22 బడ్జెట్లో కేటాయించిన డబ్బులు టాడి కార్పొరేషన్‌కు ఇవ్వాలని, సేఫ్టీ మోకు, ద్విచక్ర వాహనాలు తదితర సంక్షేమ పథకాలు అమలు చేయాలన్నారు. జనగామ జిల్లాలో గీత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని, 560 జిఓ ప్రకారం చెట్లు పెంపకానికి ప్రభుత్వ భూమి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షుడు బత్తిని అనిల్ గౌడ్, సిపిఎం మండల కార్యదర్శి పెరుమాండ్ల తిలక్ బాబు,సిఐటియు మాజీ మండల కార్యదర్శి పెరుమాండ్ల బాబుగౌడ్,మాజీ జిల్లా సహాయ కార్యదర్శి పెరుమాండ్ల చంద్రమౌళి గౌడ్, నెల్లికుదురు గ్రామ సొసైటీ అధ్యక్షుడు బంధారపు సుధాకర్, పెరుమాండ్ల శ్రీను, అండ కృష్ణ, మద్యల యాకన్న, వివిధ గ్రామాల కల్లుగీత కార్మిక సంఘం నాయకులు పాల్గొన్నారు.

జోడోయాత్ర పై సమావేశం


గంగారం-నవతెలంగాణ



మహబూబాబద్ జిల్లా గంగారాం మండలం కేంద్రంలో జోడోయాత్ర సమావేశం కాంగ్రెస్ పార్టీ ములుగు ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క ఆదేశాల మేరకు మంగళవారం నాడు గంగారాం జోడోయాత్ర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ చల్లా నారాయణరెడ్డి టీపీసీసీ ఆర్గనైజింగ్ కార్యదర్శి ఆధ్వర్యంలో ఫిబ్రవరి 6న జరిగే జోడోయాత్ర సందర్భంగా ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో సువర్ణపాక సరోజన ఎంపీపీ, ఈసం రమ జడ్పీటీసీ, జాడి వెంకటేశ్వర్లు గంగారాం సీనియర్ నాయకులు, ముడిగే వీరభద్ర పోతయ్య వైస్ ఎంపీపీ, పెనుక పురుషోత్తం వర్కింగ్ ప్రెసిడెంట్, రాదరపు కొమురయ్య ప్రధాన కార్యదర్శి, సర్పంచ్‌లు చుంచ వెంకటలక్ష్మీ మహేందర్ మడగూడ, గంగారం సర్పంచ్ చింత సారక్క బక్కయ్య, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఈసం నర్సక్క, సోలె బాబు ప్రచార కార్యదర్శి, బావురుగొండ సర్పంచ్ ఈసం సమ్మయ్య, మర్రిగూడెం సర్పంచ్ మద్దెల సమ్మయ్య ,చేరుకుల సారాలక్ష్మీ కాంతారావు పూనుగొండ్ల సర్పంచ్, ఈసం సమ్మయ్య బావురుగొండ సర్పంచ్, దనుసరి సారయ్య ఉప సర్పంచ్ జంగాల పల్లి, తదితరులు పాల్గొన్నారు.

రామచంద్రయ్య శర్మకు సన్మానం

నవతెలంగాణ-పెద్దవంగర



పాలకుర్తి దేవస్థానం చైర్మన్‌గా మండల కేంద్రానికి చెందిన వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ ఇటీవల మూడవసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం ఆయన నివాసంలో బీఆర్ఎస్ మండల నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శర్మ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతో, మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ప్రత్యేక చొరవతో పాలకుర్తిని ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతున్నారని తెలిపారు. గత పాలకుల పాలనలో ఆలయాలు అభివృద్ధికి నోచుకోలేదన్నారు. కోట్లాది రూపాయలు వెచ్చించి పాలకుర్తిని అన్ని రంగాల్లో మంత్రి ఎర్రబెల్లి అభివృద్ధి చేస్తున్నాడని కొనియాడారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ శ్రీరామ్ రాము, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు చిలక బిక్షపతి, వార్డు సభ్యులు కోణం రమేష్, ఎడెల్లి సతీష్ రెడ్డి, ముత్యాల నరేష్, చెరుకు యాకయ్య, బోనం యాకయ్య, నిమ్మల బద్రి, చంద్రమౌళి పాల్గొన్నారు.

త్రాగునీరు రాక తీవ్ర ఇబ్బందులు

నవతెలంగాణ-చిన్నగూడూరు



తాగునీరు రాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని మండలంలోని మంగోళీగూడెం గ్రామస్తులు మంగళవారం విలేకరులతో తమ గోడును చెప్పుకున్నారు. మిషన్ భగీరథ పైప్ లైన్ నిర్మాణంలో ధ్వంసమైందన్నారు. ఐదు రోజులు అవుతున్న మరమ్మతులు చేపట్టకపోవడంతో త్రాగునీళ్ల రాక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. అధికారులకు పలుమార్లు చెప్పిన పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి త్వరితగతిన త్రాగునీరు అందించాలని కోరుతున్నారు.

మహిళలు సమాజానికి ఆదర్శంగా ఉండాలి

పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు కృషి - రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి దయాకర్ రావు

నవతెలంగాణ-పాలకుర్తి

మహిళ సాధికారతే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుఅన్నారు.మంగళవారం మండలంలోని చెన్నూరు ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఉచిత కుట్టుమిషన్ శిక్షణ కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ ఆయన సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ సమాజానికి మహిళలు ఆదర్శంగా ఉండాలని లక్ష్యంతో సీఎం కేసీఆర్ ఉచిత కుటుంబ శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేశారని తెలిపారు. ప్రతి మహిళను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఉచిత కుట్టు మిషన్ శిక్షణ పొందిన ప్రతి మహిళకు సంక్షేమ పథకాల్లో ప్రాధాన్యత ఉంటుందన్నారు. ఉచిత కుట్టు మిషన్ శిక్షణ క్రింద కేంద్రాన్ని ప్రతి మహిళ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చెన్నూరు సర్పంచ్ పుస్కూరి పార్వతి రాజేశ్వరరావు, ఎంపీటీసీ పుస్కూరి కళింగరావు, డిఆర్డిఏ పిడి రాంరెడ్డి, ఏపీడినూరొద్దీన్, జడ్పీ ఫ్లోర్ లీడర్ శ్రీనివాస రావు, జిల్లా కోఆప్షన్ సభ్యులు ఎండి మదర్, రైతు బంధు సమితి మండల కోఆర్డినేటర్ వీరమనేని యాకాంతారావు, తహసిల్దార్ భూక్య పాల్ సింగ్ నాయక్, ఎంపీడీవో వనపర్తి అశోక్ కుమార్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, ఐలమ్మ మార్కెట్ కమిటీ చైర్మన్ ముస్కు రాంబాబు, మండల కో ఆప్షన్ సభ్యులు ఎండి సర్వర్ ఖాన్, పాలకుర్తి సొసైటీ బొబ్బల అశోక్ రెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు మాటూరి యాకయ్య వైస్ చైర్మన్ కారుపోతుల వేణు, టిఆర్ఎస్ మండల సంయుక్త కార్యదర్శి దొంతమల్ల గణేష్, ఉప సర్పంచ్ ఆకారపు ఉపేందర్, ఉప సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షుడు మారుజోడు సంతోష్, ఏపీఎం రాచకొండ రమణ చారి, సర్పంచులు, ఎంపీటీసీలు, మహిళలు నాయకులు పాల్గొన్నారు.



పోచమ్మ ఆలయ నిర్మాణానికి రూ.5 లక్షల విరాళం

నవతెలంగాణ-పాలకుర్తి

మండల కేంద్రంలో గల పోచమ్మ ఆలయ నిర్మాణానికి పాలకుర్తికి చెందిన అనుముల ఎల్లారెడ్డి ఐదు లక్షలు విరాళాన్ని ప్రకటించారు. మంగళవారం రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావును పాలకుర్తి సర్పంచు వీరమనేని ఏకాంతరావు, మండల కో ఆప్షన్ సభ్యులు ఎండి మదర్‌తో కలిసి ఎల్లారెడ్డి మంత్రి సమక్షంలో ఆలయ నిర్మాణానికి విరాళాన్ని ప్రకటించడం పట్ల అభినందనలు తెలిపారు. ఎల్లారెడ్డి సతీమణి ప్రమీల జ్ఞాపకార్థం ఆలయ నిర్మాణం కోసం విరాళాన్ని ప్రకటించామని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ గ్రామదేవతల ఆలయ నిర్మాణం కోసం దాతలు ముందుకు రావడం అభినందనీయమన్నారు. మండల కో ఆప్షన్ సభ్యులు ఎండి సర్వర్ ఖాన్ మంత్రి ఎర్రబెల్లికి స్వీట్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఎడవెల్లి పురుషోత్తం, బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు కడుదుల కర్ణాకర్ రెడ్డి పాల్గొన్నారు.

ప్రాణ భయం ఉందని సర్పంచ్, ఎంపీపీల ఫిర్యాదు

నవతెలంగాణ-లింగాలఘనపురం



మండలంలోని నెల్లుట్ల గ్రామ సర్పంచ్ చిట్ల స్వరూపరాణి, ఆమె భర్త చిట్ల భూపాల్ రెడ్డిలపై జిల్లా కలెక్టర్ శివలింగయ్యకు జిల్లా ఎంపిపిల ఫోరం అధ్యక్షురాలు స్థానిక ఎంపిపి చిట్ల జయశ్రీ ఉపేందర్ రెడ్డి ప్రాణభయం ఉందని ఫిర్యాదు చేసినట్లు ఎంపిపి జయశ్రీ ఉపేందర్ రెడ్డి తెలిపారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ నెల్లుట్ల గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ సర్వసభ్య సమా వేశం సర్పంచ్ స్వరూపరాణి అధ్యక్షత వహించగా స్థానిక ఎంపిటిసి, ఎంపిపి జయశ్రీ పాల్గొన్నారు. గ్రామంలో నెలకొన్న సమస్యలపై వార్డు సభ్యులు చర్చించారు. గ్రామాభివృద్ధి కోసం ఉపాధిహామీ పథకం కింద మూడు లక్షల రూపాయల మంజూరు అయ్యాయని నేడు ఎమ్మెల్యే రాజయ్యచే సిసి రోడ్డు నిర్మాణానికి శంకు స్థాపన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరు కానున్నట్లు ఎంపిపి తెలిపారు. సర్పంచి స్వరూపరాణి భర్త భూపాల్ రెడ్డిలు మా ఊరికి మేమే బాస్ ఎవరు ఎమ్మె ల్యే..? ఎంపీ ఎవరు..? రావద్దు అంటూ గట్టిగా గర్జిస్తూ ఎంపీపీ అసభ్య కరమైన పదజాలంతో దూషిస్తూ చేయించుకుని దాడి చేయడం జరిగిందని పేర్కొన్నారు.నాపై దుష్ప్రచారం చేస్తూ పరుష పదజాలంతో బూతులు తిడుతూ చంపుతానని బెదిరించారని తెలిపారు. స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో పాటు ఎఫ్ఆర్ఐ కాపీని జత చేస్తూ కలెక్టర్కు ఫిర్యాదు చేశామని సర్పంచ్ భర్తతోతమకు ప్రాణభయం ఉందని వీరిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ ఈ విషయంపై ఎస్సైని వివరణ కోరగా ఎంపీపీ ఫిర్యాదు చేయగా కేసు రిజిస్టర్ చేయబడిందని సర్పంచ్ కూడా ఫిర్యాదు చేసినట్లు విచారణ చేపట్టి కేసు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు.

ఎంపీపీ పై అడిషనల్ కలెక్టర్ సర్పంచ్ ఫిర్యాదు



ఎంపీపీ చిట్ల జయశ్రీ ఉపేందర్ రెడ్డి పై జిల్లా అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయి పటేల్‌కు సర్పంచ్ చిట్ల స్వరూపరాణి భూపాల్ రెడ్డి మంగళవారం ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. మండలంలోని నెల్లుట్ల గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేస్తామని ఎంపిపి తన అనుచరులతో కలిసి వచ్చి గ్రామ సభలో అనుచిత వ్యాఖ్యలు చేస్తూ నాపై దాడికి పాల్పడ్డారని తెలిపారు. గ్రామ సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాల పై వార్డు సభ్యులతో చర్చలు జరుగుతుండగా ఎంపిపి జయశ్రీ తన పై రాజకీయ కక్షసాధింపుతో అనుచిత వ్యాఖ్యలు చేస్తూ దాడికి దిగారని పోలీసు స్టేషన్‌లో పిర్యాదు చేసి జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసామని తెలిపారు. వీరి వెంట వార్డు సభ్యులు భాస్కర్, నర్సింహులు, తదితరులు ఉన్నారు.



క్రీడాకారునికి ఆర్థిక సాయం అందజేసిన సర్పంచ్

నవతెలంగాణ-గూడూరు

గూడూరు గ్రామపంచాయతీ పరిధిలోని ఎస్సీ కాలనీకి చెందిన గొడిశాల అంకితకి ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని గ్రామ సర్పంచ్ నునావత్ రమేష్ అందజేశారు.మహబూబాబాద్ జిల్లా నుండి జూనియర్స్ బాలికల విభాగంలో తైక్వాండో పోటీలలో జిల్లా స్థాయిలో గోల్డ్ మెడల్ సాధించి జాతీయ స్థాయికి ఎంపికయ్యారు. ఈనెల 26న ఉత్తరప్రదేశ్‌లోని బరేలి జిల్లా యందు తైక్వాండో పోటీలలో పాల్గొనాల్సి ఉండగా తమ వంతు ఆర్థిక సాయం అందజేశారు.

సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా విజయ్ నియామకం

నవతెలంగాణ-గూడూరు



గూడూరు మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ గా నునావత్ విజయ్‌ని నియమిస్తూ రాష్ట్ర సోషల్ మీడియా కోఆర్డినేటర్ పెట్టేం నవీన్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. నాపై ఎంతో నమ్మకం ఉంచి మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా నియమించినందుకు పార్టీ అభివృద్ధి కోసం సోషల్ మీడియాలో నిరంతరం కృషి చేస్తానని విజయ్ అన్నారు. నా నియమకానికి సహకరించిన రాష్ట్ర సోషల్ మీడియా కార్యదర్శి అంబాల శివకుమార్, మహబుబాబాద్ జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ సామ మధుసూదన్ రెడ్డి, టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షులు రేవంత్ రెడ్డి, మాజీ కేంద్రమంత్రి పోరిక బలరాం నాయక్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షులు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్నం శ్రీకాంత్, ఆదివాసీ గిరిజన జాతీయ ఉపాధ్యక్షులు డా తేజావత్ బెల్లయ్య నాయక్,గూడూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నూనావత్ రమేష్ నాయక్, గూడూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కత్తి స్వామి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మాధవపెద్ది అమరేందర్ రెడ్డి, సింగిల్ విండో వైస్ చైర్మన్ వేం శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర మైనారిటీ సెల్ నాయకుడు యాకూబ్ పాషా, ఉమ్మడి జిల్లా ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు వేం వాసుదేవరెడ్డి,గూడూరు మండల యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చంటి స్వామి, మండల సీనియర్ నాయకులు, కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-పెద్దవంగర

మండలంలోని వడ్డెకొత్తపల్లి గ్రామానికి చెందిన తాటిపాముల బిక్షం, పోచారం గ్రామానికి చెందిన మద్దెల వెంకటయ్య పలు కారణాలతో ఇటీవల మృతి చెందారు. మంగళవారం బాధిత కుటుంబ సభ్యులను బీఆర్ఎస్ నాయకులు ముత్తినేని శ్రీనివాస్, తంగళ్ళపల్లి మల్లికార్జున చారి పరామర్శించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కార్యకర్తల కుటుంబానికి పార్టీ అన్ని విధాల అండగా ఉంటుందన్నారు. వారి వెంట నాయకులు ఉపసర్పంచ్ మొర్రి గాడుదుల శ్రీనివాస్, పార్టీ అధ్యక్షులు కేశబోయిన కుమారస్వామి, కుకట్ల వీరన్న, వార్డు సభ్యులు కేశబోయిన రామరాజు, కేశబోయిన యాకన్న, దంతలపల్లి జనార్ధన్, పల్లె మల్లేష్ ఉన్నారు.

26న హత్ సే హత్ జోడో యాత్ర ప్రారంభం

నవతెలంగాణ-గార్ల

ఈ నెల 26న ఉదయం 11 గంటలకు మండలంలోని రాంపురం పంచాయతీ పులిగుట్ట తండాలో హత్ సే హత్ జోడో యాత్ర కార్యక్రమాన్ని మాజీ కేంద్ర మంత్రి బలరాం నాయక్, పిసిసి జనరల్ సెక్రటరీ రాం రెడ్డి గోపాల్ రెడ్డి, డిసిసి అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్ చంద్రా రెడ్డిల చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ధనియాకుల రామారావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ముందుగా స్థానిక పాకాల చెక్ డ్యాం ను సందర్శించను న్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు.

పురపాలక అభివృద్ధి... ఆదాయం పైనే దృష్టి...





నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూరు పురపాలక సంఘం పరిధిలో అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయడంతో పాటు ఆదాయ వనరులను పెంచుకునేందుకు కృషి చేస్తున్నామని పురపాలక సంఘం కమిషనర్ సింగారపు కుమార్ తెలిపారు. ఆదాయ వనరులు ఉన్న వాటిని పెంచుకోవడంలో సిబ్బంది విఫలమవుతున్నారని, అక్రమ వెంచర్లు, ఇళ్ల నిర్మాణాలు, పట్టణ ప్రగతి పనులు, ఆదాయ వనరుల పెంపు, అక్రమాల నియంత్రణకు తీసుకున్న చర్యలను వివరించారు. రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, జిల్లా కలెక్టర్ శశాంక ఆదేశాలు, సూచనలతో అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఈ విషయాలపై **నవతెలంగాణ రిపోర్టర్**తో ప్రత్యేకంగా మాట్లాడారు.

రిపోర్టర్ : పురపాలక సంఘం ఆదాయం పెంచేందుకు ఏం చర్యలు చేపట్టారు..?

కమిషనర్ : పట్టణంలోని ప్రతి ఇంటికి వెళ్లి భువన్ యాప్ ద్వారా ఇంటి కొలతలు సేకరించారు. దీంతో తక్కువగా ఉన్న పనులు కొంతమేర పెరిగాయి. వ్యాపార, వాణిజ్య సంస్థల నుంచి పన్నుల బకాయిలను వసూలు చేస్తున్నాము. అపార్ట్మెంట్లు, హోటల్లు, మండపాలు, వ్యాపారాలు నిర్వహించే సంస్థల నుంచి రుసుము వసూలు క్రమబద్ధీకరించాము. ఇప్పటివరకు 150 ఓపెన్ ప్లాట్లను గుర్తించాము. అక్రమ లే అవుట్లను రెగ్యులరైజ్ చేయడం, రెసిడెన్షియల్‌లో వ్యాపారాలు నిర్వహిస్తున్న వారికి కమర్షియల్ లైసెన్స్ ఇస్తున్నాము. వీటి ద్వారా కోటి యాభై లక్షల రూపాయల అదనపు ఆదాయం వచ్చే అవకాశం ఉంది. ఏటా పన్నుల ద్వారా రెండు కోట్ల 16 లక్షల రూపాయలు వస్తున్నాయి. వీటిలో ఇప్పటివరకు కోటి 30 లక్షల రూపాయల వసూలు జరిగింది.

రిపోర్టర్ : పట్టణంలో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి మీరేమంటారు..?

కమిషనర్: పట్టణంలో అక్రమ నిర్మాణాలు జరిగినట్లు మా దృష్టికి వచ్చిన వెంటనే అట్టి పనులను నిలిపి వేస్తున్నాం. అన్ని ధృవపత్రాలతో దరఖాస్తు చేసుకున్న వెంటనే పరిశీలించి అనుమతులు ఇస్తున్నాం. అక్రమ నిర్మాణాలపై సర్వే నిర్వహిస్తున్నాం. ఇప్పటివరకు 63 అక్రమ నిర్మాణాలను గుర్తించామన్నారు. స్పెషల్ డ్రైవ్ చేపట్టి సర్వే చేస్తున్నాము. అక్రమాలు అని తేలితే 2019 మున్సిపల్ చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటాము.

రిపోర్టర్ :పట్టణ అభివృద్ధికి చేస్తున్న కృషి ఏమిటి..?

కమిషనర్ : వివిధ పథకాల ద్వారా మంజూరి అయిన నిధులతో సిసి రోడ్లు, డ్రైనేజీలు, అత్యవసర పనులు చేపడుతున్నాము ట్రాఫిక్ నియంత్రణకు రహదారుల విస్తరణ చేపట్టాము. శాశ్వత ప్రాతిపదికన అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు రూపొందిస్తున్నాం. అంగడి అభివృద్ధి పనులు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, సమీకృత మోడల్ మార్కెట్ పనులు పురోగతిలో ఉన్నాయి.

రిపోర్టర్ : మిషన్ భగీరథ పథకం ద్వారా ఇంటింటి నల్లాలు ఎన్ని ఇచ్చారు..?

కమిషనర్ :పట్టణంలో ఇప్పటివరకు మిషన్ భగీరథ పథకం ద్వారా 6 వేల నల్ల కనెక్షన్లు ఇచ్చాము. మరో 2 వేల నల్లా కనెక్షన్లు ఇవ్వాల్సి ఉంది. వీటికోసం అవసరమైన ప్రణాళికలు రూపొందించి ప్రతిపాదనలు పంపించాము. అవసరమైన ప్రాంతాల్లో బోరు బావులు, ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నాము.

రిపోర్టర్ : కొత్తగా ఇంటి నెంబర్లు ఎన్ని ఇచ్చారు..?

కమిషనర్ : పట్టణంలో 373 ఇండ్లకు నెంబర్లు ఇచ్చాము. అక్రమ నిర్మాణాలపై సర్వే నిర్వహిస్తున్నాము. అనుమతులు సరిగా లేని ఇండ్లకు ఇంటి నెంబర్లు నిలిపివేస్తున్నాము.

రిపోర్టర్ : పట్టణంలో అనుమతి లేని వెంచర్లు వెలుస్తున్నాయి ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు..?

కమిషనర్:కొందరు వ్యవసాయ సాగు భూములను వ్యవసాయేతర భూములుగా మార్చి ప్లాట్లు చేసి విక్రయిస్తున్నట్లు మా దృష్టికి వచ్చింది. కొన్నిచోట్ల హద్దు రాళ్లను తొలగించాము. పలుచోట్ల బోర్డులు కూడా ఏర్పాటు చేశాము. గజాల చొప్పున ప్లాట్లు విక్రయించిన స్థలాల్లో ఇంటి నిర్మాణాలకు అనుమతులు ఇచ్చేది లేదు. అట్టి సర్వే నెంబర్లలో ఆరు వెంచర్లను అక్రమ వెంచర్లుగా గుర్తించాము. ఈ సర్వే నంబర్ల స్థలాలను రిజిస్ట్రేషన్లు చేయవద్దని సబ్ రిజిస్టర్ కార్యాలయానికి జాబితా పంపించాము. పేరు మార్పిడి కూడా చేసేది లేదని స్పష్టం చేశారు.

పురపాలక సంఘం నుండి ఎలాంటి అనుమతులు కావాలన్నా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని, పురపాలక సంఘ అభివృద్ధికి సహకరించాలని కమిషనర్ సింగారపు కుమార్ కోరారు.

రాజ్యసభ సభ్యుడు రవిచంద్ర జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-నెల్లికుదురు

రాజ్యసభ సభ్యుడి ముదిరాజు రవిచంద్ర జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు చిన్న నాగారం యూత్ నాయకులు గుండ్ల శరత్ చంద్ర సునీల్ రమేష్ తెలిపారు. మండలంలోని నాగారం గ్రామంలో మంగళవారం జన్మదిన వేడుకలను పురస్కరించుకొని కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకొని సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వద్దిరాజు జన్మదిన వేడుకలు నిర్వహించడం చాలా సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో వినయ్, అనిల్, సందీప్, సురేష్, రమేష్, రాజేష్, ప్రవీణ్, యాకన్న, తుదితరులు పాల్గొన్నారు.





వృద్దులకు చీరల పంపిణీ...

కేసముద్రం రూరల్ : రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర పుట్టినరోజు సందర్భంగా ఇనుగుర్తి మండల కేంద్రంలోని వద్దులకు వద్దిరాజు నారాయణ-వెంకట నరసమ్మ మహిళా కళా విభాగం ఆధ్వర్యంలో వృద్దులకు చీరల పంపిణీ చేశారు. ఇనుగుర్తి గ్రామంలోని వివిధ వీధుల్లో ఎటువంటి ఆసరాలేని పేద వృద్దులు చదల కాంతమ్మ, చిలుకూరి రామక్క, చెదల కాంతమ్మ, నూనె ముత్తమ్మ, సింగిరెడ్డి రాధమ్మ, ఎరకలి వెంకటమ్మ, బండారు లచ్చమ్మలతో పాటు కొంతమందికి వారి వారి ఇంటికెళ్లి చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం ఉద్దేశించి మహిళా విభాగం కన్వీనర్ పొన్నం కవిత మాట్లాడుతూ ఇనుగుర్తి ముద్దుబిడ్డ వద్దిరాజు రవిచంద్ర గ్రానైట్ సంస్థను స్థాపించినప్పటి నుండి నేటి వరకు ఎంతో మంది కార్మికులకుఉపాధి కల్పిస్తూ,ఆపదలో నేనున్నానంటూ స్పందించే సహృదయులు అని, సామాజిక సేవా కార్యక్రమాలు చేయడంలో ముందుంటారన్నారు. ఇలాంటి వ్యక్తి గ్రామ స్థాయి నుండి రాజ్యసభ ఎంపీ స్థాయి వరకు ఎదగడం చాలా సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా విభాగం సభ్యులు బండారు మణెమ్మ, బండారు జయశ్రీ, బండారు దివ్యలు పాల్గొన్నారు.

పంచాయతీ అభివృద్ధికి ప్రణాళికలు

నవతెలంగాణ-దంతాలపల్లి

పంచాయతీల అభివృద్ధికి సరైనప్రణాళిక రూపొందించాలని ఎంపీడీవో జి.విజయలక్ష్మి మంగళవారం సూచించారు. వివిధగ్రామస్థాయి అధికారులతో పంచాయతీ అభివృద్ధి ప్రణాళికలో భాగంగా ఆమె మాట్లాడారు. సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు గ్రామ ప్రణాళికలు తయారు చేయాలన్నారు. పేదరిక నిర్మూలన, వృద్ధుల బాలికల ప్రణాళిక,అభివృద్ధి ప్రణాళికలను గ్రామసభల ద్వారా రూపొందించి ఆమోదం పొందాలన్నారు. గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టాలంటే ముందుగా ప్రణాళికలు వేసుకోవాలని సూచించారు. అన్ని సంస్థలు సమన్వయంతో పనిచేస్తే పంచాయతీలు అభివృద్ధి చెందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి అప్సర్ పాష, కమ్యూనిటీ కోఆర్డినేటర్లు డి.వెంకన్న, గుర్రాల రమణమ్మ, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

సమాన పనికి సమాన హోదా ఇవ్వాలి

నవతెలంగాణ-దేవరుప్పుల

భాష ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులను అప్‌గ్రేడ్ చేయాలని సమాన పనికి సమానమైన హోదా ఇవ్వడం న్యాయమైనదే అని కడవెండి పాఠశాలలో మంగళవారం అ సంఘం ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఇదే పదోన్నతుల షెడ్యూల్లో భాషా పండితులకు కూడా పదోన్నతులు ఇచ్చే విధంగా ప్రభుత్వ ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు వెంకన్న, హిందీ పండిట్ సిహెచ్ శ్రీనివాస్, తెలుగు పండిట్ సునిత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభించిన జెడ్పీటీసీ రావుల శ్రీనాథ్ రెడ్డి

నవతెలంగాణ-కేసముద్రంరూరల్

కేసముద్రం స్టేషన్‌లో కంటి వెలుగు కార్యక్రమంను రావుల శ్రీనాథ్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా కేసంద్రం స్టేషన్ సర్పంచ్ భట్టు శ్రీనివాస్, జడ్పిటిసి రావుల శ్రీనాథ్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని కేసముద్రం పట్టణప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని, భవిష్యత్తులో బంగారు బాటలు వేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో కేసముద్రం స్టేషన్ ఉపసర్పంచ్ ముత్యాల నాగమణి శివకుమార్, ఎంపీటీసీ ఆగే మంజుల వెంకన్న, వార్డ్ మెంబర్స్ గుంజపొడుపు రాజశేఖర్, బిర్రు వెంకన్న, సభ్యులు నజ్జు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని కొత్తపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు జనగామ ఉపేందర్ తండ్రి జనగాం మల్లయ్య మంగళవారం మృతి చెందాగా మృత దేహానికి పూలమాలవేసి కాంగ్రెస్ పార్టీ నేతలు నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. పరామర్శించిన వారిలో కాంగ్రెస్ ఎంపీటీసీ బర్ల మాధవి కుమార్, జిల్లా నాయకులు బోయిని శ్రీనివాస్, వనపర్తి గ్రామ శాఖ అధ్యక్షుడు మన్నె యాదవ రెడ్డి, నేలపోగుల ఎంపిటిసి గుగ్గిల్ల నర్సయ్య, నాగారం గ్రామ శాఖ అధ్యక్షులు నాగయ్య, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

ప్రతిభను వెలికితీసేందుకే క్రీడా పోటీలు

నవతెలంగాణ-తొర్రూర్‌రూరల్

క్రీడాకారుల్లో ప్రతిభను వెలికి తీసేందుకు క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతుందని అమ్మాపురం ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు జెల్ల లక్ష్మీనారాయణ అన్నారు. ఈనెల 26న గణతంత్ర దినోత్సవం సందర్భంగా మండలంలోని అమ్మాపురం ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం విద్యార్థిని విద్యార్థులకు పలు రకాల క్రీడా పోటీలను నిర్వహించారు. అనంతరం క్రీడాకారులను లక్ష్మీనారాయణతో పాటు ఉపాధ్యాయ బృందం పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు కేవలం చదివే కాకుండా క్రీడలు, సంస్కృతిక అంశాలపై శిక్షణ ఇస్తున్నామని, క్రీడలు విద్యార్థి వ్యక్తిత్వ, వికాసానికి దోహదం చేస్తాయని అన్నారు. క్రీడల్లో గెలుపొందిన విజేతలకు ఈనెల 26న బహుమతులు అందజేయనున్నట్లు పేర్కొన్నారు. ముందస్తుగా విద్యార్థిని, విద్యార్థులకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వీరన్న, సంపత్, శంకర్, రామస్వామి, లక్ష్మయ్య, మంజుల, రాజాబేగం, కళ్యాణి, సంగీత, వ్యాయామ ఉపాధ్యాయుడు నాగరాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

శ్రీ భక్త మార్కండేయ మహర్షి జయంతి వేడుకలు

నవతెలంగాణ-దంతాలపల్లి

శ్రీ భక్త మార్కండేయ మహర్షి జయంతిని పురస్కరించుకొని చైతన్య పద్మశాలి యువజన సంఘం మండల అధ్యక్షులు అంకం సతీష్ ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలో మార్కండేయ చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పద్మశాలి సంఘం నాయకులు వి.నాగార్జున, శ్రీనివాస్, నాగుల ఉమేష్, శ్రీను, వెంకటేశ్వర్లు, శ్రీకాంత్, నరేందర్ పాల్గొన్నారు.

థైక్వాండోలో ఏకలవ్య విద్యార్థులకు పతకాలు

నవతెలంగాణ-బయ్యారం



హైదరాబాద్ నగరంలో నిర్వహించిన థైక్వాండో పోటీలలో ఏకలవ్య విద్యార్థులు తమ ప్రతిభ కనబరిచి పతకాలు సాధించినట్లు ప్రిన్సిపాల్ రవి బాబు తెలిపారు. తెలంగాణ రాష్ట్రస్థాయి థైక్వాండో ఛాంపియన్ 2022-23 పోటీలు ఈ నెల 20 తారీకు నుండి 22వ తారీకు వరకు యూసఫ్ గూడా హైదరాబాదులో నిర్వహించిన పోటీలలోఏకలవ్య విద్యార్థులు మూడు బ్రాంజ్ మెడల్స్ సాధించినట్లు తెలిపారు. పతకాలు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపాల్ రవిబాబు వైస్ ప్రిన్సిపాల్ గీత, ఉపాధ్యాయులు అభినందించారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని కొత్తపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు జనగామ ఉపేందర్ తండ్రి జనగాం మల్లయ్య మంగళవారం మృతి చెందాడు. నియోజకవర్గ ఇన్చార్జ్ సింగపురం ఇందిరా వారి కుటుంబానికి ఫోన్లో పరామర్శించి వారి కుటుంబానికి ఐదు వేల రూపాయల ఆర్థిక సాయం చేయడం జరిగింది. మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొల్లూరు శివకుమార్, సీనియర్ నాయకులు కీసర వెంకట రెడ్డి, రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కీసర దిలీప్ రెడ్డి, మండల అధికార ప్రతినిధి భీమరాజు, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు చీటకోరు సంపత్, నవపేట గ్రామ శాఖ అధ్యక్షులు బూడిద సదానందం గౌడ్, వడిచర్ల గ్రామశాఖ అధ్యక్షుడు జోగు పరుశురాములు, యువజన నాయకులు పసునూరి ఉపేందర్, మాజీ ఎంపీటీసీ జోగు సోమ నరసయ్య, గ్రామ పార్టీ కంచర్ల రవి, కామెడీ అంజయ్య, తుంగ నరసింహారావు, దాసరి జానీ కార్యకర్తలు మృత దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

మన ఊరు మనబడి పనుల పరిశీలన

నవతెలంగాణ-దంతాలపల్లి



మన ఊరు మన బడి పథకం కింద చేపట్టిన పనులను జాప్యం లేకుండా పనులు పూర్తి చేయాలని ఆర్ అండ్‌బి డిఈ శ్యాంసింగ్ సూచించారు. మంగళవారం ఆయన మండలంలోని కుమ్మరి కుంట్ల ప్రాథమిక పాఠశాలను పరిశీలించారు. పనుల నిర్వహణపై అశ్రద్ధ లేకుండా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అల్లం కృష్ణ, పంచాయతీ కార్యదర్శి సుజన, కాంట్రాక్టర్ కొత్త కొమురెల్లి, కారోబార్ వెంకన్న, గ్రామస్తులు ఉన్నారు.

చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి : ఎంపీడీవో శ్యాంసుందర్

నవతెలంగాణ-చిన్నగూడూరు

విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని ఎంపీడీవో శ్యాంసుందర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జనవరి 26 సందర్భంగా నిర్వహిస్తున్న క్రీడలను వీక్షించారు. క్రీడల్లో రానుంచి జాతీయస్థాయిలో గుర్తింపు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రెహమాన్, ఎంపీఓ కిన్నెర యాకయ్య, పీఈటీ పుష్పలీల, ఉపాధ్యాయులు విజయరాజ్, నాగేశ్వరరావు, సత్యం, సతీష్ రెడ్డి, సురేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

వాసవి క్లబ్ లెజెండ్స్ నూతన కార్యవర్గ ఎన్నిక

నవతెలంగాణ-తొర్రూరు

2023-24 సంవత్సరానికి గాను తొర్రూరు వాసవి క్లబ్ లెజెండ్స్ నూతన కార్యవర్గ ఎన్నిక స్థానిక శ్రీ వాసవి మాత దేవాలయంలో మంగళవారం వైశ్య ప్రముఖులు, వాసవి క్లబ్ జిల్లా ప్రతినిధులు, ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్లు వంగపల్లి భరత్ కుమార్, బోనగిరి సురేష్, దారం నాగేశ్వరరావు, రీజియన్ చైర్మన్ ఉల్లి శ్రీనివాసల ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా వనమాల నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులుగా రేణిగుంట్ల ప్రసాద్, దొడ్డ రఘు, వెంపటి రమేష్, గుండా శ్రవణ్, చిదర ఉపేందర్, ప్రధాన కార్యదర్శిగా నూనె మోహన్ రావు, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా కజం. వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శులుగా బుద్ధా శేఖర్, పల్లెర్ల రమేష్, బి అజయ్, ఇమ్మడి రమేష్, కోశాధికారిగా దొడ్డ వినయ్, సహాయ కోశాధికారిగా ఉప్పల వెంకటేశ్వర్లు, గౌరవ సలహాదారులుగా దారం ప్రసాద్, తాటికొండ సదాశివరావు, బిజ్జాల శ్రీనివాస్, మాడుగుల రామ్మూర్తి, గుమ్మడవెల్లి రమేష్ ఎన్నికైనట్లు వారు తెలిపారు.









ఐటీడీఏ పీఓను కలిసిన
పస్రా గుడిసె వాసులు

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండల పరిధి పస్రా గ్రామంలోని 109 సర్వే నెంబర్‌లో గుడిసె వాసులు పది రోజులుగా గుడిసెలు వేసుకుని నివాసం ఉంటున్న విషయం విధితమే. గుడిసె వాసులకు పట్టాలు ఇవ్వాలని కోరుతూ మంగళవారం ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఐటీడీఏ ఎదుట ఆందోళన చేసి ఏటూర్ నాగారం ఐటీడీఏ పీఓ అంకిత్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకుడు పొదిల చిట్టిబాబు మాట్లాడుతూ 109 సర్వే నెంబర్లు పులయాల కృష్టారెడ్డి దొంగ కాగితాలు తీసుకొచ్చి పవర్ ఆఫ్ అటార్నీ పేరుతో ఏజెన్సీ ఏరియాలో పట్టాలు పొందడం దుర్మార్గమైన చర్య అన్నారు. 5వ షెడ్యూల్ లో ఇలాంటివి చెల్లుబాటు కావని, ఈ భూమి 50 సంవత్స రాలుగా 30 ఎకరాలు పేద రైతుల చేతుల్లో ఉన్నదని అన్నారు. పది ఎకరాలు గ్రామపంచాయతీ ఆధీనంలో ఉన్నదని పేర్కొన్నారు. దీనిపై పేదలు ఇప్పుడు గుడిసెలు వేసుకుని ఉంటున్నారని 2022 జూన్ నెలలో కలెక్టర్ ఇచ్చిన తీర్పుని అమలు చేయాలని అన్నారు. గుడిసె వాసులపై అక్రమ కేసులు పెట్టేందుకు యత్నిస్తున్నారని అన్నారు. గుడిసెలు వేసుకున్న వారికి పట్టాలు ఇవ్వాల, కాస్తు కబ్జాలో ఉన్న 30 మంది రైతులకు అ కూడా పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పుల్యాల కష్టారెడ్డినీ దత్తత తీసుకున్న రాఘవాచారికి 30 ఎకరాల పొలం ఉంటే కృష్టారెడ్డికి 40 ఎకరాల పట్టా ఎట్లా అవుతుందని అన్నారు. దీనిపై సమగ్ర విచారణ చేయాలని అన్నారు. ప్రభుత్వ భూమిగా ప్రకటించి 1995లో పస్రా గ్రామంలోని గిరిజనులకు 60 మందికి పట్టాలు ఇవ్వడం జరిగిందని అన్నారు. ఈ భూమి ప్రభుత్వ భూమిగా ప్రకటించి పేద రైతులకు గుడిసె వాసులకు న్యాయం చేయాలని కోరారు. పాయం శారద, లౌడియా అచ్చమ్మ, కుర్ర కవిత, పద్మ ,జజ్జర కష్ణవేణి ,జిమ్మ జ్యోతి, తాటి చంద్రయ్య, తాటి ప్రసాద్, చేల సరిత ,పల్లపురాజు, పొదిళ్ల చిట్టిబాబు, ఎండి సర్వర్ తదితరులు పాల్గొన్నారు.



పోపా ఆధ్వర్యంలో మార్కండేయ జయంతి

నవతెలంగాణ-వరంగల్

వరంగల్ శివనగర్ లోని పోపా (పద్మశాలి అఫిసియల్స్ అండ్ ప్రొఫెషినల్స్ అసోసియేషన్) రాష్ట్ర కార్యాలయంలో మంగళవారం పద్మశాలి కుల ఆరాధ్య దైవం భక్త మార్కండేయ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోపా రాష్ట్ర అధ్యక్షులు శామంతుల శ్రీనివాస్ హాజరై భక్త మార్కండేయ చిత్ర పటానికి పూలమాలేసి నివాళు లర్పించారు. మార్కండేయుని జీవిత చరిత్రను తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాము శ్రీనివాస్, రాష్ట్ర గౌరవ సలహాదారులు ధర్మపురి రాజగోవింద్, గోషికొండ సుధాకర్, మాటేటి అశోక్ కుమార్, కోశాధికారి బైరీ శ్యామ్, జిల్లా కార్యవర్గ సభ్యులు మెరుగు సుభాష్, మాటేటి సంతోష్ కుమార్, గుండేటి సతీష్, చెన్నూరి రమేష్, తుమ్మ రమేష్, శామంతుల శ్రీధర్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

సరైన మార్గంలో పయాణించేందుకు చదువు...

నవతెలంగాణ-కన్నాయిగూడెం

ములుగు నియోజకవర్గంలో పదవ తరగతి విద్యార్థులకు ఉచిత ఆల్ ఇన్ వన్ స్టడీ మెటీరియల్స్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా మంగళవారం కన్నాయి గూడెం కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం, గూర్రేవుల ఉన్నత పాఠశాల జరిగిన సమావేశంలో స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. మున్సిపల్ కమిషనర్ భూక్య దేవ్ సింగ్ పాల్గొని మాట్లాడారు. కొయ్యాడ మల్లయ్య గత సంవత్సరం కూడా పాఠశాలలో ఆల్ ఇన్ వన్ ఇవ్వడం వలన 100 శాతం రిజల్ట్ వచ్చిందని, ఈ స్టడీ మెటీరియల్ ఉపయోగపడ్డాయని ఈ సంవత్సరం కూడా 10/10 జీపీఏ వచ్చేలా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. తాను పుట్టిన ప్రాంతం ములుగు నియోజకవర్గం లో విద్యార్థులకు సేవ చేయాలనే ధృక్పదంతో సహాయం చేస్తున్నానని అన్నారు. అనంతరం 2023 నూతన సంవత్సర క్యాలెండర్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు స్వరూప ,మల్లయ్య,రవి కిరణ్, జయ అశ్విని, సామాజిక వేత్త దొంతి విజేందర్ రెడ్డి,పోరిక రాహుల్, అన్నపూర్ణ, ప్రియాంక, అంబిక, శ్రీలత, రమేష్,రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

సమాచార హక్కు చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్న కార్యదర్శి.?

నవతెలంగాణ-మల్హర్‌రావు

సామాన్యులు ఎలాంటి సమాచారమైన 30 రోజుల్లో తెలుసుకోవడానికి 2005లో అప్పటి కేంద్ర ప్రభుత్వం సమాచార హక్కు చట్టాన్ని తీసుకొచ్చిన విషయం విదితమే.మండల కేంద్రమైన తాడిచెర్ల పంచాయతీ కార్యదర్శి అట్టి చట్టాన్ని చుట్టంలా మార్చుకొని నిర్వీర్యం చేస్తున్నట్లుగా ఆరోపణలు వినిపిస్తున్నాయి.తాడిచెర్లలో 2019 నుంచి 2022 వరకు డేంజర్ జోన్లో నూతనంగా నిర్మాణం చేపట్టిన ఇండ్లు, ఆన్లైన్ నమోదైన ఇండ్ల సంఖ్య డిమాండ్ రిజిస్టర్ లో నమోదు చేసిన ఇండ్ల రసీదులను సమాచార హక్కు చట్టం 2005 సెక్షన్ ప్రకారం పూర్తి సమాచారం ఇవ్వాలని ఇదే గ్రామానికి చెందిన ఓ యువకుడు 26-09-2022న పంచాయతీ కార్యదర్శికి దరఖాస్తు చేసుకున్నట్టుగా తెలిసింది.అయితే గడువులోగా బాధితునికి ఎలాంటి సమాచారం ఇవ్వకపోగా రేపుమాపు అంటూ కార్యదర్శి దాటవేయస్తూ తిప్పుకోవడంతో బాధితుడు ఈనెల 2న భూపాలపల్లి జిల్లా కలెక్టర్ కు పిర్యాదు చేసినట్లుగా తెలిసింది. దీంతో కలెక్టర్ కార్యాలయం నుంచి బాధితునితోపాటు డిపిఓ కార్యాలయానికి సిపార్సు వెళ్లినట్లుగా సమాచారం.ఈ సంఘటనే కాకుండా కార్యదర్శిపై ఇలాంటి ఆరోపణలతోపాటు రికార్డుల్లో ఇండ్లు నమోదు చేస్తానంటూ అమాయక ప్రజల నుంచి అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నట్లుగా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

వితంతువులకు దుస్తులు పంపిణీ

నవతెలంగాణ-మంగపేట

గ్రేస్ సర్వీస్ సొసైటీ సంస్థ మండలంలోని సుమారు వంద మందికి నిత్యావసరాలు, బియ్యం, దుస్తులు అందజేసినట్లు సంస్థ ఆర్గనైజర్ ఊకె లాజర్ తెలిపారు. మండలంలోని నర్సాపురం బోరు గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక మంలో నర్సింహసాగర్, కోమటిపల్లి, బాలన్నగూడెం, నర్సాయిగూడెం, దామెర వాయి, గంపోనిగూడెం, మల్లూరు గ్రామాలకు చెందిన సుమారు వంద మంది వితంతువులకు దుస్తులు, నిత్యావసరాలు, బియ్యం అందజేసినట్లు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ తమ గ్రేస్ సర్వీస్ సొసైటీ సంస్థ గత కొన్ని సంవత్స రాలుగా సామాజిక కార్యక్రమాలు చేపడుతూ పేద ప్రజలను ఆదుకుం టుందన్నారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు మురళీ కష్టారెడ్డి, సైదులు, సతీశ్, బోడ దాసు, సత్యానందం, ఏసోబు, దేవదాసు, సోలోమెన్ పాల్గొన్నారు.

ధైర్యాన్ని ప్రదర్శిస్తేనే బాలికలు అన్ని రంగాల్లో రాణిస్తారు

జిల్లా కలెక్టర్ క్రిష్ణ ఆదిత్య

నవతెలంగాణ - ములుగు

బాలికలు సమ్మక్క సారలమ్మ ప్రతిరూపాలని వారు ధైర్యాన్ని ప్రదర్శిస్తే నే అన్నీ రంగాలలో రాణిస్తారని జిల్లా కలెక్టర్ కష్ణ ఆదిత్య అన్నారు. జిల్లా కేంద్రం లోని కలెక్టరేట్ ఆడిటోరియంలో జిల్లా సంక్షేమ అధికారి ఈపి ప్రేమలత అధ్యక్షతన మంగళవారం జాతీయ బాలికా దినోత్సవ వేడుకలు జరిగాయి. జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి కలెక్టర్ హాజరై మాట్లాడారు. పిల్లలపై జరుగుతున్న లైంగిక దాడులను నివారించేందుకు, ప్రతి బాలిక స్వీయ రక్షణ కళలు నేర్చుకోవాలని సూచించారు. బాలికా చదువుతోనే సాధికారత సాధించొచ్చన్నారు. పాఠశాలల్లో బాలికలపై జరిగే వేధింపులను గమనించాలని సంబంధిత అధికారులకు సూచించారు. అంతకు ముందు పిల్లలతో ముఖాముఖి నిర్వహించారు. అనంతరం ధైర్యంగా తమ అభిప్రాయాలను వెల్లడించిన చిన్నారులను కలెక్టర్ అభినందించారు. అనంతరం జెడ్పీ సీఈఓ ప్రసూనారాణి, డిఎస్సిడిఓ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ఆడపిల్లలు చదువుకొని వారికి ఇచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం ఇస్తున్న అవకాశాలను అందిపుచ్చుకుని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. బాల్యవివాహాలు చేసుకోకుండా చక్కగా చదువుకోవాలని అన్నారు. అనంతరం జిల్లా



సంక్షేమ అధికారి ఈపి ప్రేమలత మాట్లాడుతూ బాలికలపై జరుగుతున్న వేధింపులను అరికట్టడానికి ములుగు జిల్లా బాలల పరిరక్షణ కోసం జిల్లా బాలల పరిరక్షణ విభాగం, చైల్డ్ లైన్ లు అవగాహన కార్యక్రమాలు కొనసాగిస్తున్నాయన్నారు. బాల కార్మికులను నిషేధించడం, పోక్సో చట్టాలు కట్టుదిట్టంగా అమలు చేయబడుతున్నాయన్నారు. పిల్లలతో పని చేయించుకుంటున్న రైతులు, ఇతర రంగాల యజమాన్యం మీద కేసులు పెట్టామన్నారు. అనంతరం జాతీయ, రాష్ట్ర స్థాయిలో వివిధ అంశాల్లో ప్రతిభ కనబర్చిన బాలికలు సుమారు 33 మందిని కలెక్టర్, వివిధ శాఖల జిల్లా మహిళా అధికారులు శాలువలతో ఘనంగా సత్కరించి వారికి బహుమతులను అందించారు. జిల్లా బాలల పరిరక్షణాధికారి ఓంకార్, బాండెడ్ లేబర్ కమిటీ జిల్లా సభ్యులు ప్రణయ్ కుమార్, జిల్లా బాలల పరిరక్షణ విభాగము, చైల్డ్ లైన్, బాల సదనం సిబ్బంది, జిల్లాలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.



ఆడపిల్లలను చదివించాలి

సీనియర్ సివిల్ జడ్జి టి మాధవి

ఆడపిల్లలను కాపాడాలని, ఆడపిల్లలు చదివించాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జ్ టి మాధవి తెలిపారు. జాతీయ బాలికల దినోత్సవంలో భాగంగా జిల్లా న్యాయ సేవాధికార సంస ఆధ్వర్యంలో మంగళవారం తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్, కళాశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. టి మాధవి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఆడ పిల్లలు చదువుకుంటే కుటుంబం మొత్తం బాగుపడుతుందన్నారు. చదువులో క్రీడలలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థినులను సత్కరించారు. ములుగు న్యాయ వాదుల సంఘం అధ్యక్షులు బి చంద్రయ్య, కళాశాల ప్రిన్సిపాల్ శారద, ములుగు జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ అధికారి ఈ.పి.ప్రేమలత, డిసిపిఓ జె.ఓంకార్, విద్యార్థినులు పాల్గొన్నారు.

నిషేధిత మావోయిస్టు సహకరిస్తున్న వ్యక్తి అరెస్ట్

పేలుడు పదార్థాలు, సామాగ్రి స్వాధీనం

నవతెలంగాణ- కాటారం

మావోయిస్టులకు పేలుడు పదార్థాలు తరలిస్తుండగా మావోయిస్టు సానుభూతిపరున్ని కాటారం పోలీసులు మంగళవారం పట్టుకున్నారు. వివరాలను కాటారం డిఎస్పి రామ్మోహన్ రెడ్డి వెల్లడించారు. కాటారం ఎస్సై సుధాకర్ పోలీస్ సిబ్బంది ప్రత్యేక పార్టీ సిఆర్పిఎఫ్ జి 8 బెటాలియన్ బలగాలు సంయుక్తంగా మంగళవారం కాటారం మండలంలోని బొప్పారం క్రాస్ వద్ద వాహనాలను తనిఖీలు చేపట్టాయి. ఒక వ్యక్తి ద్విచక్ర వాహనంపై అనుమానాస్పదంగా పారిపోతుండగా అదుపులోకి తీసుకుని పోలీసులు విచారించారు. మావోయిస్టు సానుభూతి పరులని తేలింది. పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం నందిమేడారానికి చెందిన పొలం రాజయ్యగా గుర్తించారు. మిషన్ భగీరథ వాటర్ స్కీంపై హెల్పర్‌గా పనిచేస్తున్నాడు. చిన్నప్పటి నుంచి మావోయిస్టు విప్లవబావాలకు ఆకర్షితుడై చిన్న వయసులోనే కమాండర్ గా పెద్దపల్లి దళం నందు పనిచేసి పెళ్లి చేసుకున్న తర్వాత దుమ్మాటి అర్జున్ అలియాస్ నాగన్న అతని భార్య నిర్మల కమాండర్‌గా ఉన్న పెద్దపెల్లి దళంలో చేరాడు. పెద్దపెల్లి దళంలోని కంకణాల రాజిరెడ్డి అలియాస్ వెంకటేష్ కూడా పనిచేసేవాడు. దీంతో అతనితో పరిచయం ఏర్పడింది. నవంబర్ 2002లో లొంగిపోయి ధర్మారంలో ప్రభుత్వం ఇచ్చిన భూమిలో ఇల్లు కట్టుకొని వ్యవసాయం చేస్తూ నివసిస్తున్నాడు. అట్టి భూమిలో ఎలాంటి పంటలు పండక ఆర్థికపరమైన సమ



స్యలు, కుటుంబ పోషణకు ఇబ్బంది కావడంతో ఎలాగైనా నిషేధిత మావోయిస్టు పార్టీలో కలవాలని నిర్ణయించుకున్నాడు. సుమారు నాలుగు నెలలుగా నిషేధిత మావోయిస్టు పార్టీలో ప్రస్తుతం పనిచేస్తున్న కంకణాల రాజిరెడ్డి పార్టీ కోసం అడగగా వారితో పని చేయటకు ఒప్పుకున్నాడు. దీంతో అతని వద్ద ఉన్న సామాగ్రి కరపత్రాలు తీసుకొని అతనిని కలవడానికి తెలంగాణ, చత్తీస్గడ్ సరిహద్దుకు వెళుతూ కాటారంలో పోలీసులకు చిక్కాడు. అతనిని తనిఖీ చేయగా నిషేధిత మావోయిస్టు పార్టీ విప్లవ సాహిత్యం, ఆరు కరపత్రాలు మందు సామాగ్రి గుండ్లు నాలుగు, జిలెటిన్స్ స్టిక్స్ , నాలుగు డిటోనేటర్స్, మొబైల్ ఫోన్,బాక్సర్ బైక్ స్వాధీనపరుచుకున్నట్టు డిఎస్పీ రామ్మోహన్ రెడ్డి తెలిపారు. మావోయిస్టు పార్టీకి సహకరిస్తున్న వ్యక్తిని పట్టు కున్న ఎస్సై సుధాకర్2, సీఆర్పిఎఫ్ సిబ్బందిని, సహకరించిన కాటారం సిఐ రంజిత్ రావు ఎస్సై సిహెచ్ శ్రీనివాస్, కొయ్యూరు ఎస్ఐ నరేష్ పోలీస్ సిబ్బందిని డీఎస్పీ అభినందించారు ఈ సమావేశంలో సిఆర్పిఎఫ్ సిఐ రమణారెడ్డి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆయిల్ ఫాం సాగుకు అనుమతివ్వాలి : ఎంపీపీ

నవతెలంగాణ- తాడ్వాయి



మండలంలోని ఆర్ఓఎఫ్ఆర్ పట్టా ఉన్న భూములలో ఆయిల్ ఫామ్ సాగుకు అనుమతి ఇవ్వాలని మండల సభ ఏకగ్రీవంగా తీర్మానిం చిందని, సమస్యల పరిష్కారానికి ప్రతి ఒక్కరూ పాటుపడాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి అర్హులందరికీ అందే విధంగా చూడాలని ఎంపీపీ గొంది వాణిశ్రీ అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశాన్ని మంగళవారం ఎంపీడీవో సత్య ఆంజనేయ ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అన్ని శాఖల అధికారులు వారి నివేదికను చదివి వినిపించారు. మొదట వ్యవసాయ శాఖ అధికారి పోరిక జై సింగ్ మాట్లాడుతూ మండలంలోని యాసంగి వరి పంట వేసుకునే రైతులు ఎకరానికి 20 కిలోల జింక్ సల్ఫేట్ వేసుకోవాలని, నాటు వేసే ముందు రైతులు నారు మొక్కలు కొసలను తుంచి నాటు పెట్టుకోవాలన్నారు. పట్టా పాస్ బుక్కు కలిగి, రైతుబంధు రాని రైతులు సంబంధిత వ్యవసాయ శాఖ అధికారిని సంప్రదించాలని తెలిపారు. ఉద్యానవన విస్తరణాధికారి రమేష్ మాట్లాడుతూ రైతులను ఆర్థికంగా బలోపేతం చేయడానికి ప్రభుత్వం ఉద్యానవన శాఖ ద్వారా ఆయిల్ ఫామ్ పంట సాగును ప్రోత్సహిస్తుందన్నారు. ఆయిల్ ఫామ్ మొక్క ధర రూ. 197కు సబ్సిడీ కింద రూ.20కే ఇస్తామని తెలిపారు. ఎకరానికి సుమారు 57 మొక్కలు పడతాయని, దీంతో అంతర్ పంట సాగు కోసం ఒక రైతుకు రూ.2100 చొప్పున మూడు సంవత్సరాలు ప్రోత్సహం కింద ఇస్తామని అన్నారు. పంట నిర్వహణ కోసం ఎకరానికి రూ.2100 ప్రభుత్వం ఇస్తుందని అన్నారు. బిందు సేద్యం పరికరాల కోసం ఎస్సీ ఎస్టీ రైతులకు 100శాతం సబ్సిడీతో అందిస్తామని తెలిపారు. జీఎస్టీ కింద డబ్బులు కడితే సరిపోతుందని తెలిపారు. వేరే రైతులకు 90 శాతం సబ్సిడీ కింద అందిస్తా మన్నారు. భూమి పట్టాదారు పాసు బుక్కు జిరాక్స్, ఆధార్ జిరాక్స్, బ్యాంక్ అకౌంట్ బుక్ జిరాక్స్, రైతు ఒక పాస్ ఫోటో ఉద్యానవన శాఖ అధికారికి సమర్పించాలని అన్నారు. అనంతరం ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ ఏజెన్సీలో ఆర్ ఓ ఎఫ్ ఆర్ పట్టా ఉన్న రైతులకు ఆయిల్ ఫామ్ సాగుకు అనుమతివ్వాలని పేర్కొన్నారు. అధికారులు ప్రజాప్రతితులు సర్వసభ్య సమావేశంలో తీర్మానించారు. తాసిల్దార్ ముల్కనూరు శ్రీనివాస్ మాట్లాడుతూ దరఖాస్తు చేసుకున్న తరువాత పెండ్లి రోజు కళ్యాణ లక్ష్మి కింద వెంటనే డబ్బులు మంజూరు చేస్తామన్నారు. మండలంలోని గిరిజనులకు ప్రకృతి వైపరీత్యాల వల్ల ప్రమాదాలు జరిగితే ఐటీడీఏ ద్వారా తక్షణమే 25 వేల రూపాయలు ట్రైబల్ రిలీఫ్ ఫండ్ కింద మంజూరు చేస్తున్నట్టు తెలిపారు. మండలంలోని ఆదివాసీలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మండలంలో రెవెన్యూ సదస్సు నిర్వహిస్తున్నామని ఎలాంటి సమస్యలు ఉన్న వెంటనే పరిష్కరిస్తామని తెలిపారు. సిడిపిఓ మల్లీశ్వరి మాట్లాడుతూ నీతి అయోగ్ పథకంలో భాగంగా 21 అంగన్వాడి కేంద్రాలను మరమ్మతులు పనులు చేపట్టామన్నారు. స్థానిక సర్పంచుల ఆధ్వర్యంలో పర్యవేక్షించునట్లు తెలిపారు. మండలంలోని ఖాళీగా ఉన్న ఆరు అంగన్వాడి టీచర్ల పోస్టులు 11 ఆయా ఖాళీ పోస్టులకు భర్తీ చేయడానికి జిల్లా కార్యాలయానికి ఖాళీల వివరాలు సమర్పించినట్లు తెలిపారు. ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం సీఈవో స్వాతి మాట్లాడుతూ మండలంలో 2013 సంవత్సరం నుండి దీర్ఘకాలిక రుణాలు తీసుకున్న సుమారు 19 లక్షల రూపాయలు బకాయి ఉన్నాయని రైతులు చెల్లించాలన్నారు. రైతులకు త్వరలో లీగల్ నోటీసులు అందించినట్లు తెలిపారు. వివిధ గ్రామాల సర్పంచులు స్థానిక ప్రజాప్రతినిధులు వారి వారి గ్రామాల్లోని సమస్యలను సభ దృష్టికి తీసుకెళ్లారు. పంచాయతీరాజ్ శాఖ ఏఈ లు, పాశుసంవర్ధక, అటవీశాఖ, ఇందిరా క్రాంతి, వివిధ శాఖల అధికారులు మాట్లాడారు. ఆర్టిసి కంట్రోల్ శంకర్ మాట్లాడుతుండగా స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులు పస్రా నుండి వయా నార్లాపూర్, మేడారం, తాడ్వాయి మీదుగా ఏటూర్ నాగారానికి ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం మూడు ట్రిప్పులు ఆర్టీసీ బస్సు సర్వీస్‌లను నడపాలని తీర్మానించారు. ఎక్సైజ్ (అప్కారి శాఖ), ఆర్ అండ్ బి, ట్రైబల్ వెల్ఫేర్ సహకార శాఖ ఇంకా కొన్ని శాఖల అధికారులు గైరాజా కావడంతో సభ మొత్తం వారిపై చర్యలు తీసుకోవాలని తీర్మానించారు. ఎంపీడీవో సత్య ఆంజనేయ ప్రసాద్ మాట్లాడుతూ మండలంలో అధికారులు అభివద్ధికి నిరంతరం కషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ మెంబర్ దిలావర్ ఖాన్, ఎంపీటీసీలు కుక్కల శ్రీను, మేడిశెట్టి జయమ్మ, నాలి సుమలత, ఇర్సవడ్ల భవాని, మొగిలిపెళ్లి రవీందర్, ఎంపీ ఓ శ్రీకాంత్, వివిధ గ్రామ పంచాయతీల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఉరి వేసుకుని యువతి మృతియ !

నవతెలంగాణ-మంగపేట

మండల కేంద్రంలోని సినిమాహాల్ వీదికి చెందిన యువతి అజ్మీరా వెన్నెల (33) ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... మండలంలోని కమలాపురానికిచెందిన అజ్మీరా చందు వెన్నెల దంపతులు మండల కేంద్రంలోని కోమటిపల్లి క్రాస్‌లో రెండు సంవత్సరాలుగా సిమెంట్, ఐరన్ షాపు నడుపుతూ జీవిస్తున్నారు. సోమవారం మధ్యాహ్నం భోజనానికి వచ్చిన చందు ఇంటి తలుపులు వేసిఉండగా గట్టిగా నెట్టడంతో భార్య వెన్నెల ఇంట్లోనే చున్నీతో ఉరి వేసుకుని మృతిచెంది కనిపించింది. కాగా యువతి మృతికి కారణాలు పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. మతురాలుకు ఇద్దరు కుమారులున్నారు.

యువకుడు ఆత్మహత్య

నవతెలంగాణ-మంగపేట :

మండలంలోని నర్సింహసాగర్ శివారు మల్లూరువాగు ప్రాజెక్టు పెద్ద కాలువ అటవీ ప్రాంతంలో గుర్తు తెలియని యువకుడు(30) ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సోమవారం పశువులను మేతకు తీసుకెళ్లే కాపర్లు శవాన్ని గుర్తించి గ్రామస్తులకు సమాచారం ఇవ్వడంతో గ్రామస్తులు ఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించి గ్రామానికి సంబంధంలేని వ్యక్తిగా గుర్తించి పోలీసులకు సమాచారం అందించినట్లు తెలిపారు. యువకునిది హత్యా ఆత్మహత్యా అనేది గుర్తించాల్సి ఉంది. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

దళిత మోర్చా ఉపాధ్యక్షుడిగా దుర్గం నరసింహారావు

నవతెలంగాణ-మంగపేట :

మండలంలోని తిమ్మంపేటకు చెందిన దుర్గం నర్సింహారావును బిజెపి పార్టీ దళిత మోర్చా జిల్లా ఉపాధ్యక్షులుగా నియమిస్తూ సోమవారం ఉత్తర్వులు ఇచ్చినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. తన నియామకానికి సహకరించిన గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి తాటి కష్ణ, దళిత మోర్చా ములుగు జిల్లా అధ్యక్షులు కావేరి అర్జున్, జాడి రాంబాబు, మండలం అధ్యక్షులు లోడే శ్రీనివాస్ కు కతజ్ఞతలు తెలిపారు.

ప్రభుత్వం నిర్వహించాలి.

నవతెలంగాణ- మల్హర్‌రావు

అంతర్జాతీయ బాలికల దినోత్సవాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహిం చాలని సమాచార హక్కు చట్టం రక్షణ వేదిక జిల్లా అధ్యక్షుడు చర్లపల్లి వెంకటేశ్వర్లు గౌడ్ విజ్ఞప్తి చేశారు. మండల కేంద్రములో ఆయన మాట్లాడారు ఆడపిల్లని మా ఇంటి మహాలక్ష్మిని, దేవతతో పోల్చుతారని చెప్పారు.వాస్తవ పరిస్థితులు చూస్తే ఇందుకు భిన్నంగా ఉన్నాయన్నారు.నిత్యం వారిపై ఎదో ఒక రూపంలో దాడులు జరుగుతూనే ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఇంటా,బయట అనేక ఆంక్షలు ఉంటాయని,ఆడపిల్లల జీవించే హక్కు మగపిల్లల జీవించే హక్కు లాగ గౌరవింపబడడంలేదన్నారు.చాలా దేశాల్లో అమ్మాయి పుట్టాలన్న కోరిక కంటే అబ్బాయి పుట్టాలన్న కోరిక ఎక్కువైయిందన్నారు. అమ్మాయి పుడుతుందని తెలిసినప్పుడు బ్రూణ హత్యలకు పాల్పడుతున్నారన్నారు.అమ్మాయిలకి సురక్షితంగా ఉండే వాతవరణం ఉండి, చక్కని చదువు ఉండి, ఆరోగ్యకరమైన జీవితం గడపగలిగే అవకాశం ఉంటే వారు తల్లులుగా, వ్యాపార వేత్తలుగా, గహిణులుగా, రాజకీయ నేతలుగా ఎదిగి దిశానిర్దేశం చేయగలుగుతారని ఆశాభావం వ్యక్తం చేశారు.ప్రతి ఏటా అక్టోబర్ 11న అంతర్జాతీయ బాలిక దినోత్సవం జరుపుతారని, మనదేశంలో జనవరి24న జాతీయ బాలికల దినోత్సవం జరుపుతున్నారు. అంతర్జాతీయ, మహిళా దినోత్సవానికి ఇచ్చిన, ప్రాధాన్యత బాలికల,దినోత్సవానికి కూడా ఇవ్వాలని, ఆడపిల్లలు చదువుకోవడానికి .ప్రభుత్వాలు అన్ని వసతులు కల్పించాలని కోరారు.

బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడికి పరామర్శ

నవతెలంగాణ-మహాదేవపూర్

బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు,మాజీ సర్పంచ్, కాళేశ్వరం దేవస్థాన మాజీ ఛైర్మెన్ కోట రాజ బాపు, చెంద్రయ్యలను మంగళవారం ప్రెస్ క్లబ్ సభ్యులు పరామర్శించారు. ఆయన తల్లి అనారోగ్యంతో మృతి చెందగా మండలకేంద్రంలో కోట రాజబాపు ఇంటివద్ద ఆయనను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సుధాకర్,ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు .కాట్రేవుల లచ్చయ్య యాదవ్ ఉపాధ్యక్షులు నజీర్ అహ్మద్,సురేష్, ప్రధాన కార్యదర్శి జమీల్, కోశాధికారి మిర్జా ముబీన్, సంయుక్త కార్యదర్శి షఫీ, తో పాటు ప్రెస్ క్లబ్ సభ్యులు మాజీద్,సాగర్ల రాజు, రాజు పాల్గొన్నారు.



కాల్వలు పూడ్చి అక్రమ నిర్మాణాలు !

నవతెలంగాణ-మంగపేట

మండల కేంద్రంలోని కోమటిపల్లి క్రాస్ రోడ్డులో పురాతన కాలం నాటి పంట కాల్వ పూడ్చి అక్రమ నిర్మాణాలు చేపట్టడం వల్ల డ్రైనేజీ కల్వర్టులు లేక ఆవాస ప్రాంతాల్లోని నివాస గహాల్లో నుండి పారే వ్యర్థనీరుతో దుర్గంధం వెదజల్లుతుందని ప్రజలు సోషల్ మీడియా వేదికగా యువజన సంఘాలు, అధికార, ప్రతిపక్ష రాజకీయ నాయకులు స్పందించాలంటూ వైరల్ చేశారు. కోమటిపల్లి క్రాస్ ప్రాంతానికి చెందిన దాసరోజు రమేష్, శ్రవంతి, సారయ్య, అంబటి కిషన్, శివాజీ రాజుతో పాటు కొందరు యువకులు మాట్లాడుతూ ఈ విషయమై సంవత్సరాల తరబడి గ్రామపంచాయతీ అధికారులకు, మండల అధికారులకు వినతి పత్రాలు ఇచ్చినా పట్టించుకోకపోవడంతో సోషల్ మీడియాలో వైరల్ చేసినట్లు పేర్కొన్నారు. ఇప్పటికైనా మండల జిల్లా అధికారులు స్పందించి ఆక్రమణకు గురైన పంట కాల్వను తీయించి వ్యర్థనీరు పోయేలా చర్యలు తీసుకోని ఆవాస ప్రాంతాల ప్రజలకు దుర్గంధం నుండి విముక్తి కలిగించాలని కోరారు.

బాధితులకు బీజేపీ నేత పరామర్శ

నవతెలంగాణ - కాటారం

కాటారం మండలం ఒడిపిలవంచ గ్రామంలో బీజేపీ నాయకురాలు వార్డు మెంబర్ మేడ రజిత కుటుంబాన్ని మంగళవారం బీజేపీ రాష్ట్ర నాయకులు, మంథని నియోజకవర్గం ఇంచార్జీ చందుపట్ల సునీల్ రెడ్డి పరామర్శించారు. మేడ రజిత భర్త మేడ వెంకటరాజయ్య మరణించగా పార్థీవ దేహానికి పూలమాలేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మండల అధ్యక్షులు బొమ్మన భాస్కర్ రెడ్డి, మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి, ఎంపిటిసి ఉడుముల విజయ రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూసాల రాజేంద్రప్రసాద్, ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి సకినారపు శ్రీహరి, నాయకులు వేముల రమేష్, లింగయ్య, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

ధాన్యం సొమ్ము కోసం రైతులు నిరీక్షణ.?

నవతెలంగాణ-మల్హర్‌రావు

ధాన్యం విక్రయించిన 72 గంటల్లోనే రైతులకు ఖాతాల్లో ధాన్యం సొమ్ము జమవుతోందని ప్రభుత్వం ప్రకటించినప్పటికీ రెండు మూడు వారాలు దాటినా డబ్బులు జమకావడంతో బ్యాంకుల వద్ద నిరీక్షిస్తున్నట్లుగా మండల రైతులు వాపోతున్నారు.మండలంలోని 15 గ్రామాల్లో ఈ ఖరీఫ్ సీజన్లో మొత్తం 60,29 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని తాడిచెర్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘము ఆధ్వర్యంలో 11 కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించారు.ఇందుకు 898 మంది రైతులు ధాన్యాన్ని విక్రయించారు.ఇందుకు రూ. 10,73,26,032 కోట్ల సొమ్మును రైతులకు చెల్లించాల్సి ఉండగా ఇప్పటికి రూ.8,96,94,720 కోట్లను 652 మంది రైతులకు చెల్లించగా, ఇంకా 246 మంది రైతులకు రూ.1.76,31,312 కోట్లు చెల్లించాల్సి ఉంది.



కేటీపీపీ జట్టుకు ప్రథమ బహుమతి

నవతెలంగాణ గణపురం

వాలీబాల్ టోర్నమెంట్ లో టీఎస్ జెన్కో కేటీపీపీ ప్రథమ బహుమతి సాధించింది. జెన్ కో ట్రాన్స్ కో చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ దేవులపల్లి ప్రభాకర్ రావు జెన్ కో పరిధిలో హైదరాబాద్ లోని ఈఆర్‌పి బిల్డింగ్, జిటిఎస్ కాలనీ ఎర్రగడ్డలో జరిగిన ఇంటర్ ప్రాజెక్ట్ వాలీబాల్ టోర్నమెంట్ లో కెటిపిఎస్ 5,6 దశల ప్లాంట్ కి చెందిన జట్టుతో ఫైనల్ మ్యాచ్ కేటీపీపీ జట్టు 25.16 , 25.19 పాయింట్స్ తో వరుసగా రెండు సార్లు పోరాడి మొదటి బహుమతి సాధించారు. ప్రతిభ కనబరిచిన జట్టుకు టీఎస్ జెన్ కో , ట్రాన్స్ కో చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ అభినందించి ప్రథమ బహుమతి అందించారు. గత 20 సంవత్సరాల నుండి వాలీబాల్ టోర్నమెంట్ లో ప్రథమ బహుమతి పొదడం పట్ల వాలీబాల్ టోర్నమెంట్ కప్ చీఫ్ ఇంజనీర్ ముస్త్యాల సిద్ధయ్య, కెటిపిపి స్పోర్ట్స్ కౌన్సిల్ కు కృతజ్ఞతలు తెలిపారు.



వైెస్ షర్మిల ఆధ్వర్యంలో చేరికలు

నవతెలంగాణ-గణపురం

గణపురం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ఇతర పార్టీలకు చెందిన నాయకులు మంగళవారం వైయస్సార్ తెలంగాణ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైయస్ షర్మిల. భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు అప్పం కిషన్ .ఆధ్వర్యంలో మంగళవారం చేరారు. ఈ సందర్భంగా షర్మిల మాట్లాడుతూ భూపాలపల్లి జిల్లాలో పార్టీని బలోపేతం కోసం పని చేయాలన్నారు. ప్రతి గ్రామంలో మండలంలో,డివిజన్లో పార్టీ కమిటీలు పూర్తిచేయాలని కోరారు. భూపాలపల్లి జిల్లాలో జరిగిన పాదయాత్రలో అపూర్వ స్పందన లభించిందన్నారు. జిల్లాలో ప్రజా సమస్యలపై కార్యకర్తలు ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండాలని ప్రజల్లోకి రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో అందించిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. కెసిఆర్ అవినీతిని ఎండగట్టాలని తెలంగాణలో తిరిగి రాజన్న రాజ్యం సాధించాలని తెలిపారు. అనంతరం సొక్కం సదయ్య. ఆధ్వర్యంలో పలువురు పార్టీ పండుగ కప్పుకున్నారు. ఈ కార్యక్రమంలో కస్తూరి రమేష్, దొండపాటి మధుకర్ రెడ్డి, నరేష్, సంతోష్, రంజిత్ రెడ్డి,శ్రీనివాస్, ప్రవీణ్.నవీన్, రమేష్ నాయక్ సతీష్ పాల్గొన్నారు.



తహసీల్దార్‌కు రేషన్ డీలర్ల సన్మానం

నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల మండల కేంద్రానికి నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన తాసిల్దార్ సమ్మయ్యను ఆయన ఆఫీసులో సన్మానించిన మండల రేషన్ డీలర్ల సంఘం నాయకులు మంగళవారం మండల కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయంలో తాసిల్దార్ ను సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల రేషన్ డీలర్ సంఘము అధ్యక్షులు మొకిరాల విజయ శ్రీనివాస రావు, సంఘము ఉపాధ్యక్షులు రావుల భాగ్యలక్ష్మి ప్రధాన కార్యదర్శి వెలకంటి ఉమాదేవి బొల్లెపెల్లి దేవేంద్ర, బుర్ర సదయ్య, కుందూరు వసంత, మాదాసు భద్రమ్మ, చేరిపెల్లి రాజమణి, దూడపాక సాంబయ్య, అసంపెల్లి సదానందం పాల్గొన్నారు.